


ప్రజా చైతన్యమే...

# లక్ష్యం

తెలుగు దినపత్రిక




ఎడిటర్ ఇన్ చీఫ్-మధుసూదనరావు చల్లా
Cell : 6302222748, 9492569010

Simultaneously circulated in Amaravathi, Hyderabad, Vijayawada, Nellore, Ongole, Guntur, Krishna, Chittoor, Kadapa & all Districts of Andhra Pradesh & Telangana.

సంపుటి:1 సంచిక:282 శుక్రవారం ,5-12-2025 పేజీలు : 8 వెల: 3/-

LEGAL AFFAIRS
All legal Affairs About Lakshyam Telugu Daily, Should be filled in Guntur Courts Only

# కూటమి నాయకుల ఐక్యతే రాష్ట్రాభివృద్ధికి మూలం

## - డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

- 15 ఏళ్లు ఇదే స్ఫూర్తి కొనసాగితే అభివృద్ధి సుస్థిరమవుతుంది
- వైసీపీ పాలనలో దిగజారిన వ్యవస్థలను తిరిగి నిలబెడుతున్నాం
- క్షేత్రస్థాయిలో ప్రజల గొంతుకగా మారుదాం
చిన్న చిన్న కమ్యూనికేషన్ గ్యాప్స్ ఉంటే కలిసి మాట్లాడుకుందాం
- చిత్తూరులో కూటమి పార్టీల నాయకులతో ప్రత్యేకంగా సమావేశమైన ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్



**చిత్తూరు జిల్లా నుండి లక్ష్యం ప్రతినిధి :**
"వర్షించని మేఘం... శ్రమించని మేధావి" ఉన్నా, లేకపోయినా ఒక్కటే. అలాగే కూటమి ప్రభుత్వానికి ఇంత బలం ఉండి, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా వ్యవస్థల్లో మార్పులు తీసుకురాకపోతే మనకు ఎన్ని పదవులు ఉన్నా నిష్ప్రయోజనమే అని ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల్లో సమూల మార్పులు తీసుకురావాలనే రాష్ట్రవ్యాప్తంగా 77 డివిజనల్ డెవలప్మెంట్ ఆఫీసులు ప్రారంభించామని, ఏళ్ల తరబడి ప్రమోషన్లకు నోచుకోని 10 వేల మంది పంచాయతీ రాజ్ శాఖ ఉద్యోగులకు పదోన్నతులు కల్పించగలిగామని అన్నారు. ఒక ప్రభుత్వ ఉద్యోగి కొడుకుగా పదోన్నతి ఎంత కీలకమో తెలుసు కాబట్టే... ఎటువంటి పైరవీలకు తావు లేకుండా అర్హతే ఆధారంగా ఉద్యోగులకు పదోన్నతలు కల్పించామన్నారు. గురువారం చిత్తూరు రెడ్డిగుంట వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన డివిజనల్ డెవలప్మెంట్ ఆఫీసును ప్రారంభించిన అనంతరం జనసేన, టీడీపీ, బీజేపీ నేతలు, కార్యకర్తలతో సమావేశమయ్యారు.
ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "ఈ రోజు కూటమి ప్రభుత్వం వ్యవస్థల ప్రక్షాళనపై ఇంత బలంగా ముందుకు వెళ్తుందంటే దానికి కారణం మీ అందరి మద్దతు. మీరు ప్రభుత్వానికి అండగా నిలబడడంతోనే ఇదంతా సాధ్యమైంది.

**మన ఐక్యతే రాష్ట్రానికి బలం**



కూటమిలో ఉన్న మూడు పార్టీల నాయకులకు విభిన్న భావజాలాలు ఉన్నా... మనందరం "రాష్ట్రం బాగుండాలి- అరాచకాలు ఉండకూడదు " అనే సదుద్దేశంతో ఒక గొడుగు కిందకు వచ్చి కూటమిగా ఏర్పడ్డాం. మనలో మనకు చిన్న చిన్న కమ్యూనికేషన్ గ్యాప్స్, మనస్పర్థలు ఉండటం సహజం. ఒక చోట కూర్చొని మాట్లాడుకుంటే అన్ని సమస్యలు తీరతాయి. ఆ రోజు చిన్నగా మొదలుపెట్టిన కూటమి ఈ రోజు కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వానికి ఎంతో బలమైన శక్తిగా మారింది. ఈ రోజు ఇంతమందికి నామినేటెడ్ పోస్టులు ఇవ్వగలిగామంటే కారణం మనందరి ఐక్యతే. ఇదే ఐక్యతతో మరో 15 ఏళ్లు కష్టపడితే రాష్ట్రానికి సుస్థిర అభివృద్ధి సాధ్యం అవుతుంది.

**కష్టపడితేనే... ప్రతిఫలం**
నేను 2008 నుంచి రాజకీయాల్లో ఉన్నాను. ఏనాడు కూడా గుర్తింపు కోరుకోలేదు. సమాజంలో నిస్సహాయులైన వ్యక్తులకు అండగా నిలబడడమే నాయకుడి లక్షణం. నిస్వార్థంగా మన పని మనం చేసుకుపోతే గుర్తింపు, పదవి వాటికవే వస్తాయి. అంతే తప్ప పదవే పరామావధిగా భావించి పని చేస్తే అందలం ఎక్కడం కష్టం. ఏ వ్యక్తికి అయినా పదవి అనేది బాధ్యత తప్ప అలంకారంగా మారకూడదు. మన జిల్లాకే తలమానికం అయిన శేషాచలం అడవులను అడ్డగోలుగా దోచేశారు. ఇప్పటి వరకు దొరికిన సంపద కేవలం 10 శాతం మాత్రమే... దొరికిన పది శాతం విలువే వేలకోట్లలో ఉంటే... ఇప్పటి వరకు దొరకని సంపద విలువ ఎన్ని వేల కోట్లు ఉంటుందో మనం అర్థం చేసుకోవచ్చు. అలాంటి వాళ్లను మనం నిలువరించాలి. అవినీతిని అరికట్టి బలహీనుల గొంతుగా మారాలి. నాలుగుసార్లు ముఖ్యమంత్రిగా చేసిన చంద్రబాబునే రాష్ట్రంలో ఒక నియోజకవర్గంలో అడుగుపెట్టనివ్వం అని గత పాలకులు మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో పంచాయతీ ఎన్నికలను ఏకగ్రీవం చేయడానికి భయపెట్టాలని చూడటం మనం చూశాం. అయినా జనసేన ఎక్కడా తగ్గలేదు. పంచాయతీ ఎన్నికల్లో ప్రాణాలకు తెగించి నిలబడ్డారు. జనసేన పార్టీ ముఖ్య లక్ష్యం సమాజంలో కోల్పోయిన ధైర్యాన్ని నింపడం. ఆ దిశగా పార్టీ అడుగులు వేస్తుంది.

# న్యాయమూర్తులకు, న్యాయాధికారులకు డి.ఏ పెంపు

## మంత్రి ఎన్ఎండి ఫరూక్

**అమరావతి డిసెంబరు 4 (లక్ష్యం ప్రతినిధి) :** కేంద్ర న్యాయశాఖ లేఖలను అనుసరించి హైకోర్టు న్యాయమూర్తులకు, న్యాయాధికారులకు, పదవీ విరమణ చేసిన న్యాయమూర్తులు, న్యాయాధికారులకు, కుటుంబ పింఛనర్లకు డి.ఏ ను 55% నుండి 58% కు పెంచుతూ రాష్ట్ర న్యాయశాఖ ఉత్తర్వులు జారీ చేసినట్లు రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి ఫరూక్ గురువారం తెలిపారు. ఈ పెంపు 01-07-2025 నుండి అమల్లోకి వస్తుందని మంత్రి ఫరూక్ తెలిపారు.

# ఈనెల 18 నుండి రాష్ట్ర యువజనోత్సవాలు యువ-2025

- యువతలో నైపుణ్యాలు వెలికితీయడమేం ప్రధాన లక్ష్యం
- యువజన సేవల శాఖ కమిషనర్ భరణి

**విజయవాడ, డిసెంబర్ 4 (లక్ష్యం ప్రతినిధి) :** యువతలో నిక్షిప్తమైన నైపుణ్యాలను వెలికితీయడమే యువజన మహోత్సవం యువ -2025 లక్ష్యమని యువజన సేవల శాఖ కమిషనర్ శ్రీమతి ఎస్. భరణి తెలిపారు.రాష్ట్ర యువజన సేవల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న రాష్ట్ర యువజన మహోత్సవం యువ- 2025 నిర్వహణపై గురువారం స్థానిక ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలోని శాప్ ప్రధాన కార్యాలయంలో యువజన సేవల శాఖ కమిషనర్ శ్రీమతి ఎస్. భరణి పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ శ్రీమతి ఎస్. భరణి మాట్లాడుతూ ఈ నెల 18, 19 %డ% 20 తేదీలలో వడ్డేశ్వరం కేఎల్ యూనివర్శిటీ లో రాష్ట్ర స్థాయి యువజన మహోత్సవాలను "యూత్ ఫర్ స్వర్ణాంధ్ర" థీమ్ తో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నా మన్నారు. ఈ థీమ్ ముఖ్యంగా యువత ఆలోచనలు, ప్రతిభ, సృజనాత్మకత రాష్ట్ర అభివృద్ధికి ఎంత ముఖ్యమో తెలియజేస్తుందన్నారు. ప్రతి సంవత్సరం జిల్లా, రాష్ట్ర యువజన ఉత్సవాలను నిర్వహించి తద్వారా రాష్ట్ర స్థాయిలో మొదటి బహుమతికి వారిని ఎంపిక చేసి విజేతలను ఢిల్లీలో నిర్వహించే జాతీయ యువజన ఉత్సవాల్లో పాల్గొనడానికి పంపడం జరుపుతుందన్నారు. 15 నుండి 29 సంవత్సరాల మధ్య వయస్సు గల యువతకు రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహించనున్నారు. రాష్ట్రంలోని 26 జిల్లాలకు చెందిన మొదటి బహుమతి విజేతలు రాష్ట్ర స్థాయి ఈవెంట్లలో పాల్గొంటారన్నారు. రాష్ట్ర స్థాయిలో మొదటి బహుమతి విజేతలను జాతీయ యువజనోత్సవం-2026లో పాల్గొనడానికి పంపిస్తామ న్నారు. అన్ని జిల్లాల నుండి దాదాపు 700 మంది యువత పోటీల్లో పాల్గొంటారని భావిస్తున్నామ న్నారు.భారత ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం జానపద నృత్య బృందం, జానపద పాటల బృందం, పెయింటింగ్, ప్రకటన, కవితా రచన, కథా రచన, ఆవిష్కరణ (సైన్స్ మేళా ప్రదర్శన) ఏడు ఈవెంట్లలో పోటీలు నిర్వహించనున్నారు.



# రాజధాని రెండో విడత ల్యాండ్ పూలింగ్ కు రైతులను సన్నద్ధం చేస్తున్న ప్రభుత్వం

(అమరావతి - లక్ష్యం ప్రతినిధి)

- అమరావతి మండలం ఎండ్రాయి గ్రామంలోని శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి రైతులతో సమావేశం నిర్వహించిన మంత్రి నారాయణ, ఎమ్మెల్యే ప్రవీణ్ మంత్రి నారాయణ కు ఘన స్వాగతం పలికిన 4 గ్రామాల రైతులు
- ఎండ్రాయి గ్రామంలో రైతు ధర్మారావు తో కలిసి ఆయన నివాసంలో బ్రేక్ ఫాస్ట్ చేసిన మంత్రి నారాయణ, పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్
- అమరావతి మండలం లో ల్యాండ్ పూలింగ్ లో ఉన్న 4 రెవెన్యూ గ్రామాల రైతులతో సమావేశం నిర్వహించిన మంత్రి, ఎమ్మెల్యే
- ల్యాండ్ పూలింగ్ నోటిఫికేషన్ కు ముందే మంత్రి నారాయణ, ఎమ్మెల్యే ప్రవీణ్ సమక్షంలో ఆర్డీవో కు 4 ఎకరాల భూమికి సంబంధించిన ఒరిజినల్ డాక్యుమెంట్స్ ను
- అందించిన రైతు నంబూరి బలరాం
- ల్యాండ్ పూలింగ్ లో ఏ సమస్య ఉన్నా తన వద్దకు రావాలని భరోసా ఇచ్చిన మంత్రి
- ప్రపంచ స్థాయి రాజధాని నిర్మాణం కోసం రైతులు ల్యాండ్ పూలింగ్ కు సహకరించాలని కోరిన మంత్రి నారాయణ, ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్

......నారాయణ,మంత్రి కామెంట్స్....

- రాజధానిలో రైతుల భూముల ధరలు పెరగాలంటే స్మార్ట్ ఇండస్ట్రీలు,ఎయిర్ పోర్ట్ రావాలి
- దీని ద్వారా ఉద్యోగాలు వచ్చి ఎకనమిక్ గ్రోత్ పెరుగుతుంది
- స్పోర్ట్స్ సిటీ నిర్మాణ పనులు ఏడాదిలోగా ప్రారంభించాలని సీఎం చెప్పారు
- రైతులకు ఇచ్చే ప్లాట్ లలో ముందుగా రోడ్లు వేస్తాం ఒలింపిక్ క్రీడలు నిర్వహించే స్థాయిలో 2500 ఎకరాల్లో స్పోర్ట్స్ సిటీ నిర్మిస్తాం
- ల్యాండ్ అక్విజిషన్ అయితే రైతులు నష్టపోతారని ఎమ్మెల్యే లు చెప్పారు
- అందుకే గతంలో మాదిరిగా ల్యాండ్ పూలింగ్ ద్వారా భూములు తీసుకుంటున్నాం
- ఇప్పటికే ఆయా గ్రామాల్లో గ్రామ సభల ద్వారా ప్రజాభిప్రాయలు తీసుకున్నారు
- రైతులకు క్యాపిటల్ గెయిన్స్ నుంచి మినహాయింపు ఇచ్చే ప్రతిపాదన పై కేంద్రం సీరియస్ గా పరిశీలిస్తుంది
- గత ప్రభుత్వ నిర్వాకంతో పాటు వర్షాల వల్ల రాజధాని నిర్మాణ పనులు కొంచెం ఆలస్యం అయ్యాయి

ల్యాండ్ పూలింగ్ కు సహకరిస్తున్న రైతులందరికీ ధన్యవాదాలు

# డీడీవోల ఏర్పాటు చారిత్రాత్మక నిర్ణయం

- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత
- పంచాయతీరాజ్ లో నూతన సంస్కరణలు హర్షణీయం
- ఒకే గొడుగు కిందకు అన్ని కార్యాలయాలు
- డీడీవో కార్యాలయాలతో ప్రజా సమస్యలకు తక్షణ పరిష్కారాలు
- డిప్యూటీ సీఎం పవన్ సేవలు ప్రశంసనీయం
- అభివృద్ధికి, ఉద్యోగుల సంక్షేమానికి పవన్ సమ ప్రాధాన్యం
- డీడీవో కార్యాలయాన్ని ప్రారంభించి మంత్రి సవిత
- డిప్యూటీ సీఎం పవన్ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న మంత్రి

**పెనుకొండ/శ్రీసత్యసాయి జిల్లా, డిసెంబర్ 4 (లక్ష్యం ప్రతినిధి) :** పంచాయతీ రాజ్ వ్యవస్థలో నూతన సంస్కరణలతో కూటమి ప్రభుత్వం పాలనను ప్రజల చెంతకు చేర్చిందని, ప్రజా సమస్యల పరిష్కారానికి డీడీవో కార్యాలయాలు మంచి వేదికలవుతాయని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. డివిజనల్ స్థాయిలో అన్ని కార్యాలయాలనూ ఒకే గొడుగు కిందకు తీసుకురావడం వల్ల అటు ప్రజలకు, ఇటు పాలనకు ఎంతో మేలు కలుగుతుందన్నారు. తమ ప్రభుత్వం ప్రజల అభ్యున్నతి కోసం కార్యాలయాలు నిర్మిస్తుంటే, ప్రజాధనంతో నిర్మించిన ప్రజా వేదికను కూల్చిన ఘనత జగన్ ది అని విమర్శించారు. పెనుకొండలో గురువారం నిర్వహించిన నూతన డీడీవో కార్యాలయ ప్రారంభోత్సవంలో మంత్రి సవిత పాల్గొన్నారు. ముందుగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాన్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో మంత్రి సవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పంచాయతీ రాజ్ వ్యవస్థలో సంస్కరణ నాంది పలికిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అభినందనలు తెలుపుతూ, ఈ నిర్ణయం ఎంతో చారిత్రాత్మకమని కొనియాడారు. డివిజన్ స్థాయిలో అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించే శాఖలన్నింటినీ ఒకే గొడుగు కిందకు తీసుకురావడం వల్ల అటు ప్రజలకు, ఇటు పాలనకు ఎంతో మేలు కలుగుతుందన్నారు. డీడీవో కార్యాలయాలు మినీ కలెక్టరేట్లగా ప్రజా సమస్యల పరిష్కారానికి మంచి వేదికలవుతాయన్నారు. డీడీవో కార్యాలయాలకు శాశ్వత భవనం ఉండేలా చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం పవన్ కు మంత్రి సవిత సూచించారు. ఇందుకు ఆయన సానుకూలంగా స్పందించారు.



# శంకుస్థాపన బాటలో సగానికి పైగా ఎంఓయూలు

- ప్రాసెస్ లోకి వచ్చిన రూ.7.69 కోట్ల పెట్టుబడులు
- 45 రోజుల్లోగా మెజార్టీ ఎంఓయూలు గ్రౌండింగ్ కావాలి
- డ్వాక్రా మహిళల ద్వారా పశువుల దాణా తయారీ పరిశ్రమలు
- క్వాంటం వ్యాలీకి సలహా మండలి నియమించండి
- స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ వల్లే ఏపీకి పరిశ్రమలు వస్తున్నాయి
- 13వ ఎస్ఐపీబీ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు రూ. 20,444 కోట్ల పెట్టుబడులకు... 56,278 - ఉద్యోగాలకు ఎస్ఐపీబీ ఆమోదం

**అమరావతి, డిశెంబర్ 4: (లక్ష్యం ప్రతినిధి)**
రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల సీఐఐ భాగస్వామ్య సదస్సులో కుదుర్చుకున్న ఒప్పందాల్లో 50 శాతానికి పైగా ఆమోద ప్రక్రియలోకి వచ్చాయని, 45 రోజుల్లోగా వీటికి శంకుస్థాపన జరిగేలా చూడాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి అధ్యక్షతన గురువారం సచివాలయంలో 13వ రాష్ట్రస్థాయి పెట్టుబడుల బోర్డు సమావేశం జరిగింది. ఇందులో రూ.20,444 కోట్ల విలువైన పెట్టుబడులకు 13వ ఎస్ఐపీబీ ఆమోదం తెలిపింది. దీంతో 56,278 మందికి ఉద్యోగావకాశాలు వస్తాయి. ఇటీవల విశాఖలో జరిగిన పెట్టుబడుల సదస్సులో ఒప్పందాలు కుదుర్చుకున్న 6 కంపెనీలకు కూడా ఎస్ఐపీబీ ఆమోదం తెలిపింది. అలాగే విశాఖ భాగస్వామ్య సదస్సులో కుదుర్చుకున్న ఒప్పందాలపై సీఎం సమీక్షించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ... 'ఏపీ ప్రభుత్వం అమలు చేస్తున్న స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాన్ని చూసే ప్రముఖ సంస్థలు పెద్దఎత్తున ఏపీకి వస్తున్నాయి. కంపెనీలు స్థాపించడానికి ఎలాంటి ఇబ్బంది లేకుండా చూస్తున్నాం. ఆయా కంపెనీలకు అవసరమైన నీరు, విద్యుత్, భూమి వంటి సౌకర్యాలను కల్పిస్తున్నాం. వాటి విషయంలో పారదర్శకత పాటిస్తుండడం వల్లనే

3

# "క్వాంటం సిటీ"గా హైదరాబాద్



- దేశంలోనే తొలిసారిగా "లాంగ్ టర్మ్ క్వాంటం స్ట్రాటజీ"
- స్టార్టప్స్, ఇన్నోవేషన్స్ కోసం ప్రత్యేకంగా "ఫండ్స్ ఆఫ్ ఫండ్స్"
- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

**హైదరాబాద్, డిసెంబర్ 4 (లక్ష్యం ప్రతినిధి) :** "క్వాంటం సిటీ"గా హైదరాబాద్ ను తీర్చిదిద్దేలా తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. "క్వాంటం టెక్నాలజీ"లో తెలంగాణను గ్లోబల్ లీడర్ గా మార్చేలా నిపుణులు, పరిశ్రమల భాగస్వామ్యంతో దేశంలోనే తొలిసారిగా "లాంగ్ టర్మ్ క్వాంటం స్ట్రాటజీ"ని రూపొందించామన్నారు. గచ్చిబౌలిలోని "ఐఐఐటీ హైదరాబాద్"లో "నీతి ఆయోగ్ రోడ్ మ్యాప్ ఫర్ క్వాంటం %డ% తెలంగాణ క్వాంటం స్ట్రాటజీ"ని గురువారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... అప్పట్లో విద్యుత్, ఇంటర్నెట్ లాంటి ఆవిష్కరణలు ప్రపంచం రూపురేఖలు మార్చాయన్నారు. అదే తరహాలో రాబోయే రోజుల్లో క్వాంటం టెక్నాలజీ కూడా అనేక మార్పులకు శ్రీకారం చుట్టబోతుందన్నారు. ఏఐ, క్వాంటం టెక్నాలజీ తదితర కటింగ్ ఎడ్జ్ టెక్నాలజీస్ లో తెలంగాణను గ్లోబల్ లీడర్ గా మార్చేలా పకడ్బందీ ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నామన్నారు.

# 18 నెలల్లో రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులు

- ఎస్ఐపీబీ సమావేశంలో రూ.20,444 కోట్ల పెట్టుబడులకు ఆమోదం..
- 26 సంస్థలకు రాష్ట్రంలో యూనిట్లు ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్.. తద్వారా 56,278 మందికి ఉద్యోగాలు
- ఎర్లీబర్డ్ ప్రోత్సాహకాల కింద మరో 6 కంపెనీలకు ఆమోదం.. 45 రోజుల్లో క్షేత్రస్థాయిలో అమలయ్యేలా కార్యాచరణ రూపకల్పన
-13 ఎస్ఐపీబీ సమావేశాల్లో రూ.8.29 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం ..తద్వారా ప్రత్యక్షంగా 7,62,148 మందికి ఉద్యోగాలు
- సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయింది .. గత ప్రభుత్వాధినేత అబద్దాలను ప్రజలు నమ్మే పరిస్థితి లేరు
- మంత్రులు కందుల దుర్గేష్, భరత్

**అమరావతి, డిసెంబర్ 4 (లక్ష్యం ప్రతినిధి) :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సీబీఎన్ బ్రాండ్ తో పెద్ద ఎత్తున ఇన్వెస్టర్లు ముందుకు రాగా 18 నెలల్లోనే 20 లక్షల కోట్ల వరకూ పెట్టుబడులు సాధించగలిగామని మంత్రులు కందుల దుర్గేష్, భరత్ వెల్లడించారు. గురువారం వెలగపూడి సచివాలయంలోని పబ్లిసిటీ సెల్ విభాగంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎస్ఐపీబీలో ఆమోదం పొందిన పెట్టుబడులను వివరించారు.



# ఈనెల 18 నుండి రాష్ట్ర యువజనోత్సవాలు యువ-2025



(మొదటిపేజీ తరువాయి )

2025 డిసెంబర్ 18 నుండి 20 వరకు గుంటూరు జిల్లా వడ్డేశ్వరంలోని కె.ఎల్. విశ్వవిద్యాలయంలో జరగనున్న రాష్ట్ర యువజనోత్సవాల సందర్భంగా జిల్లా స్థాయిలో మొదటి బహుమతి పొందిన వారికి పోటీలు నిర్వహించాలని సన్నాహాలు చేస్తున్నామన్నారు. ఈ ఉత్సవాల్లో విజేతలకు మొదటి, రెండవ బహుమతి విజేతలకు సర్టిఫికెట్, జ్ఞాపిక తోపాటు పాల్గొన్న వారందరికీ పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు అందజేయబడతాయన్నారు. యువతను ఈ మహోత్సవంలో యువత ఉత్సాహంగా పాల్గొని, నేర్చుకుని, కలిసి పనిచేసి అభివృద్ధి చెందాలన్నారు. రాష్ట్ర యువజన మహోత్సవం యువ-2025 లో యువత కోసం ప్యానెల్ డిస్కషన్, యూత్ కాన్, యూత్ ఇంఫాక్ట్ ల్యాబ్స్ లను ఏర్పాటు చేస్తారన్నారు. 26 జిల్లాల బృందాలతో జరిగే గ్రాండ్ కార్నివల్ పరేడ్ తో మహోత్సవం ప్రారంభమవుతుందని, వివిధ విభాగాల్లో 2,000కు పైగా ఎంపికచేయబడిన యువత పాల్గొననున్నారన్నారు. ప్రముఖ పారిశ్రామికవేత్తలు, ఢిల్లీలోని పాలసీ నిపుణులు, ప్రముఖ వైద్యులు, సివిల్ సర్వెంట్స్, సోషనల్ ఎంటర్ ప్రెన్యూర్స్ పాల్గొననున్నారు. యువతకు గ్లోబల్ ఎక్స్పోజర్ ఇవ్వడానికి %జ××,×-ఔ×చీ%, ఏపీ చాంబర్ ఆఫ్ కామర్స్, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు అసోసియేషన్లు, ఎన్ఎస్ఎస్, స్వచ్ఛంధ సంస్థలు, కమ్యూనిటీ ఆర్గనైజేషన్స్ భాగస్వామ్యం అయ్యారన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు దయాస్పోరాలోని ప్రముఖులు ఈ కార్యక్రమాల్లో పాల్గొంటారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన డిజిటల్ మారథాన్ చఆంధ్ర యువ సంకల్ప 2కే -25 ఫైనల్స్, బహుమతుల కార్యక్రమం ఉంటుందన్నారు.యువత "స్వర్ణాంధ్ర లక్ష్య పాదనలో, వికసిత్ భారత్ నిర్మాణంలో ఇంటెలెక్చువల్ వారియర్స్ గా తయారై స్వర్ణాంధ్ర ప్రదేశ్ లక్ష్య సాధనకు కృషిచేయాలని విద్యా శాఖ మంత్రి నారా లోకేష్, క్రీడలు, యువజన సర్వీసుల శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి లు ఆకాంక్షించారని కమిషనర్ శ్రీమతి భరణి తెలియజేశారు..అనంతరం యువజన మహోత్సవం యువ -2025 ఈవెంట్ కర్టెన్ రైజర్ ను ఆవిష్కరించారు.. సమావేశంలో ఏపీ యూత్ సర్వీసెస్ అసిస్టెంట్ డైరెక్టర్ లక్ష్మణ్, ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల సీఈవో యూ. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# "క్వాంటం సిటీ"గా హైదరాబాద్





(మొదటిపేజీ తరువాయి )

"లాంగ్ టర్మ్ క్వాంటం స్ట్రాటజీ"లో భాగంగా రీసెర్చ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, సైబర్ సెక్యూరిటీ, లైఫ్ సైన్సెస్ యాక్సిలరేషన్, టాలెంట్ పైప్‌లైన్ తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. క్వాంటం సెన్సింగ్, సెక్యూరిటీ, కమ్యూనికేషన్, క్వాంటం కంప్యూటింగ్ లో ఆర్అండ్ డీ, ఇన్నోవేషన్స్ ను ప్రోత్సహించేలా రూపొందించిన ఈ పాలసీ దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఒక రోల్ మోడల్ గా నిలుస్తుందన్నారు. ఇది కేవలం తమ ప్రభుత్వం రూపొందించిన ఒక పాలసీ మాత్రమే కాదని, క్వాంటం టెక్నాలజీలో దేశానికి దిశా నిర్దేశం చేసే "డైరెక్షన్" అని అన్నారు. ఈ టెక్నాలజీ లో దేశానికి ఒక బెంచ్ మార్క్ సెట్ చేసేలా ప్రత్యేకంగా "సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్"కు కూడా శ్రీకారం చుట్టామన్నారు. వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి స్టార్టప్స్, కొత్త ఆలోచనలకు భరోసానిచ్చేలా "ఫండ్స్ ఆఫ్ ఫండ్స్"ను ప్రారంభించబోతున్నట్లు చెప్పారు. "ఇండస్ట్రీ డే" పేరిట ప్రతి వారంలో ఒకరోజు అధికారులు, ప్రతి నెలలో ఒక రోజు సంబంధిత మంత్రి పారిశ్రామికవేత్తలతో ప్రత్యేకంగా సమావేశమవుతారన్నారు. పరిశ్రమలు ఎదుర్కొంటున్న సవాళ్లు, పరిష్కార మార్గాలు, రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి ప్రభుత్వం అనుసరించాల్సిన వ్యూహాలపై సలహాలు, సూచనలు స్వీకరిస్తారన్నారు. కార్యక్రమంలో నీతి ఆయోగ్ సీఈవో బీవీఆర్ సుబ్రహ్మణ్యం, మెంబర్ డా. వీకే సారస్వత్, దేబ్ జానీ ఘోష్, స్పెషల్ సీఎస్ సంజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సత్యనారాయణ స్వామి ఆలయంలో ఘనంగా మార్గశిర పౌర్ణమి





మధురవాడ లక్ష్యం న్యూస్ డిసెంబర్ 4

పూర్ణ మార్కెట్ ఇసుక కొండ పై వేంచేసియున్న దేవాదాయ ధర్మాదాయ శాఖ శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి వారి దేవస్థానంలో గురువారం నాడు మార్గశిర పౌర్ణమి వైభవంగా జరిగింది. శ్రీ పాంచరాత్ర ఆగమ సంప్రదాయంలో ఆలయ ప్రధాన అర్చకులు పి నరసింహచార్యులు స్వామివారికి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు ఘనంగా నిర్వహించారు. ఉదయం 4:00 గంటల నుండి భక్తులందరూ ముందుగా ధ్వజస్తంభాన్ని మ్రొక్కి ఐదు ప్రదక్షణలు చేసినంతరం స్వామివారిని దర్శించుకున్నారు. మూడు బ్యాచ్ లలో మొత్తం 167 సత్యనారాయణ స్వామి వ్రతములు జరిగాయి. వ్రతంలో పాల్గొన్న దంపతులకు శేష వస్త్రం, స్వామి వారి ఫోటో, నూక ప్రసాదం అందజేసి వేద ఆశీర్వచనం చేశారు. మధ్యాహ్నం 1000 మంది భక్తులకు అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహించామని ఆలయ ఈఓ టి రాజగోపాల్ రెడ్డి తెలిపారు.

# కూటమి నాయకుల ఐక్యతే రాష్ట్రాభివృద్ధికి మూలం

(మొదటిపేజీ తరువాయి )

కష్టపడి పని చేసిన ప్రతి కార్యకర్తను గుర్తుపెట్టుకొని మరి గుర్తింపు ఇస్తాం. గ్రామ స్థాయి నుంచి లోక్ సభ నియోజక వర్గం వరకు ఐదుగురు సభ్యులతో కమిటీలు ఏర్పాటు చేస్తాం" అన్నారు.

ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు గురజాల జగన్మోహన్, అరణి శ్రీనివాసులు, కె. మురళీమోహన్, అరవ శ్రీధర్, ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ డా. పసుపులేటి హరిప్రసాద్, శ్రీకాళహస్తి ఆలయ ఛైర్మన్ కొట్టే సాయి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

**స్వచ్ఛరథాలు పరిశీలన**

స్వచ్ఛాంధ్ర స్ఫూర్తిని పల్లె ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడానికి పంచాయతీరాజ్ శాఖ ఇటీవల ప్రయోగాత్మకంగా చేపట్టిన స్వచ్ఛరథాలను పవన్ కళ్యాణ్ పరిశీలించారు. తిరుచానూరు, కరకంబాడి పంచాయతీల నుంచి తీసుకొచ్చిన స్వచ్ఛ రథాల దగ్గరకు వెళ్లి ప్రజలకు అందుతున్న సేవలను తెలుసుకున్నారు. పొడి చెత్త, పనికిరాని వస్తువులు తీసుకొస్తే ప్రజలకు అందిస్తున్న నిత్యావసరాలను పరిశీలించారు. ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని అధికారులను అభినందించారు.



# డీడీవోల ఏర్పాటు చారిత్రాత్మక నిర్ణయం

(మొదటిపేజీ తరువాయి )

**డిప్యూటీ సీఎం పవన్ స్ఫూర్తి**

పంచాయతీ రాజ్ శాఖ మంత్రిగా, డిప్యూటీ సీఎంగా పవన్ కల్యాణ్ పనితీరే తమ స్ఫూర్తి అని మంత్రి సవిత తెలిపారు. కూటమి ప్రభుత్వం నేతృత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాల్లో జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా సీసీ రోడ్లు, బీటీ రోడ్లు, కాలువలు, గోకులం షెడ్లు నిర్మిస్తున్నామన్నారు. ప్రజా సంక్షేమానికి,అభివృద్ధికి పెద్దపీట వేస్తూనే పంచాయతీ రాజ్ శాఖా మంత్రిగా ఆ శాఖ ఉద్యోగుల ఉన్నతి కోసం పదోన్నతలు కల్పిస్తూ కీలక నిర్ణయాలు తీసుకున్నారన్నారు. తాము చిరకాలంగా కోరుతున్న ప్రమోషన్లు రావడంతో పంచాయతీరాజ్ ఉద్యోగులు ఎంతో ఆనందంగా ఉన్నారని, కూటమి ప్రభుత్వం పట్ల, డిప్యూటీ సీఎం పట్ల వారు ఎంతో కృతజత చూపుతున్నారని వివరించారు. మరింత నిబద్ధతతో పనిచేసి డిప్యూటీ సీఎంకు, ప్రభుత్వానికి మంచి పేరు తీసుకొచ్చేలా పనిచేస్తామని చెబుతున్నారన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్ఫూర్తితో మరింత ఉత్సాహంతో పనిచేస్తున్నామని మంత్రి సవిత తెలిపారు. అంతకుముందు కార్యాలయానికి వచ్చిన మంత్రి సవితకు ఉద్యోగులు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమం అనంతరం కార్యాలయ ఆవరణలో మంత్రి సవిత మొక్క నాటారు.

**జగన్ కూలిస్తే...మేం నిర్మిస్తున్నాం...**

అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి సవిత మాట్లాడుతూ, ప్రజా సమస్యలకు తక్షణ పరిష్కారాలు చూపాలన్న లక్ష్యంతో రాష్ట్ర వ్యాప్తంగా 77 డీడీవో కార్యాలయాలను కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేస్తోందని వెల్లడించారు. డివిజన్ స్థాయిలో ఉన్న అన్ని శాఖలను ఒకే గొడుగు కిందకు తీసుకొస్తూ... డీడీవో కార్యాలయాను మినీ క కలెక్టర్లగా రూపొందిస్తోందని తెలిపారు. ఇలా అన్ని కార్యాలయాలు ఒకే చోట ఉండడం వల్ల పాలనా సౌలభ్యం







కలుగడమే కాకుండా ప్రజా సమస్యలకు కూడా తక్షణ పరిష్కారాలు లభిస్తాయన్నారు. 2014-19 మధ్య రాష్ట్రంలో గ్రామాలు అభివృద్ధి చెందాయన్నారు. జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా ఆనాడు గ్రామాల్లో బీటీ రోడ్లు, సీసీ రోడ్లు, కాలువలు నిర్మించామన్నారు. గ్రామాల్లో ఎల్ఈడీ బల్బులతో వీధి దీపాలు ఏర్పాటు చేశామన్నారు. మరోసారి కూటమి ప్రభుత్వం రావడంతో, గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యమిస్తున్నామన్నారు. సీఎం చంద్రబాబు సూచనల మేరకు కేంద్ర నుంచి నిధులు తీసుకురావడంతో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఎంతో కృషి చేస్తున్నారన్నారు. ప్రజాధనంతో నిర్మించిన ప్రజావేదికను జగన్ కూలిస్తే... పాలన సౌలభ్యం, ప్రజా సమస్యల పరిష్కారాల కోసం నూతన కార్యాలయాలు ఏర్పాటు చేస్తున్నామని మంత్రి సవిత తెలిపారు. ఈ కార్యక్రమంలో సగర కార్పొరేషన్ ఛైర్మన్ వెంకటరమణ, వివిధ కార్పొరేషన్ డైరెక్టర్లు, డీడీవో రామకృష్ణయ్య, వివిధ శాఖల అధికారులు, పలువురు ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పెదవడ్లపూడి రైతు సేవ కేంద్రంలో ధాన్యం కొనుగోలు ప్రారంభం

**మంగళగిరి డిసెంబర్ 04 ( లక్ష్యం న్యూస్)**

మంగళగిరి మండలం పెదవడ్లపూడి గ్రామంలో రైతు సేవ కేంద్రం ద్వారా ధాన్యం కొనుగోలు కార్యక్రమం గురువారం ప్రారంభమైంది. మంగళగిరి మార్కెట్ యార్డ్ ఛైర్మన్ జవ్వాది కిరణ్ చంద్ కార్యక్రమాన్ని ప్రారంభించి, రైతుల నుంచి స్వీకరించిన తొలి ధాన్య లోడ్‌ను ఆత్మకూరు శంకర్ మిల్ కు పంపించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని ఆయన అన్నారు.. ఎలాంటి అవరోధాలూ లేకుండా చేర్చేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో తూకములు, బస్తాలు, తేమశాతం పరీక్ష పరికరాలు వంటి సదుపాయాలను పూర్తి స్థాయిలో అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు.కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జె. శైలజ రాణి మాట్లాడుతూ, రైతులు శుద్ధమైన, తక్కువ తేమశాతం ఉన్న ధాన్యం తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు యేళ్ళ శివరామయ్య, మాదల రమేష్ బాబు, కనపాల ఆనంద్ సాగర్, మొద్దుకూరి రమేష్,జాలాది సందీప్, పత్రా శ్రీనివాసరావు, అందుగుల అబ్రహం, రైతు భరోసా సిబ్బంది , రైతులు పాల్గొన్నారు.





# రోడ్డు ప్రమాదంలో 'పబ్లిక్ స్పీచ్' ఎడిటర్ సుంకర రాజా మృతికి ఘన నివాళులర్పించిన జర్నలిస్టులు

**- అంత్యక్రియల నిమిత్తం ఆర్థిక సాయం అందించిన గంట్ల శ్రీనుబాబు**

**విశాఖపట్నం లక్ష్యం న్యూస్ డిసెంబర్ 4**

'పబ్లిక్ స్పీచ్' పత్రిక ఎడిటర్ సుంకర రాజా (నిన్న)బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం స్థానిక పాత్రికేయ వర్గాల్లో తీవ్ర విషాదాన్ని నింపింది.నిన్న జరిగిన నేవీ డే ప్రెస్ మీట్ కవరేజ్ ముగించుకుని తిరిగి ఇంటికి వెళ్తుండగా, రామటాకీస్ ప్రాంతంలోని ఆయన నివాసం సమీపంలో ఈ దురదృష్టకర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది.విషయం తెలుసుకున్న వెంటనే జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు విశాఖ కేజీహెచ్ వద్దకు చేరుకున్నారు. సుంకర రాజా పార్థివ దేహానికి నివాళులర్పించి, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా రాజా అంత్యక్రియల నిమిత్తం తక్షణ సాయంగా రూ. 10,000 ఆర్థిక సహాయాన్ని గంట్ల శ్రీనుబాబు



అందజేశారు.అనంతరం జర్నలిస్టు మిత్రులంతా కలిసి సుంకర రాజా పార్థివ దేహానికి కేజీహెచ్ వద్ద ఘనంగా నివాళులర్పించారు. అక్కడి నుండి ర్యాలీగా భౌతిక కాయాన్ని వారి ఇంటికి తీసుకువెళ్లారు.ఈ కార్యక్రమంలో గంట్ల శ్రీనుబాబుతో పాటు సీనియర్ జర్నలిస్టులు ఆర్. నాగరాజు పట్నాయక్, కె. మదన్, ఓలేసు ప్రసాద్ రావు, పిల్ల సతీష్ బాబు, యు. రమణమూర్తి, రామకృష్ణ, రమేష్, శ్రీనివాస్, వేణు గోపాల్, బంగారు అప్పారావు, పవన్, ప్రసాద్, శివ, వేపగుంట సతీష్ మరియు ఇతర జర్నలిస్టు మిత్రులు పాల్గొని రాజాకు తుది వీడ్కోలు పలికారు.

# 18 నెలల్లో రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులు

(మొదటిపేజీ తరువాయి )



ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ సచివాలయంలో సీఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఇవాళ జరిగిన 13వ రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశంలో రూ.20,444 కోట్ల పెట్టుబడులకు ఆమోదం లభించిందన్నారు. మొత్తం 26 సంస్థలకు రాష్ట్రంలో యూనిట్లు ఏర్పాటు చేసేందుకు ఆమోదం తెలిపామన్నారు. తద్వారా 56,278 మందికి ఉద్యోగాలు దక్కుతాయని స్పష్టం చేశారు. ఇవే కాకుండా ఎర్లీబర్డ్ ప్రోత్సాహకాల కింద మరో ఆరు కంపెనీలకు కూడా ఆమోదం తెలిపామని వెల్లడించారు. ఇటీవల విశాఖ సీఐఐ సదస్సులో ఒప్పందాలు కుదుర్చుకున్న 6 కంపెనీలకు కూడా ఇవాళ ఆమోదం తెలిపామన్నారు. అదే విధంగా విశాఖ పెట్టుబడుల సదస్సు లో కుదుర్చుకున్న ఎంఓయూల పై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రివ్యూ చేశారని దీని కోసం ఓ పోర్టల్ ను కూడా ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. ఎంఓయూలు సాకారమై ప్రాజెక్టులు గ్రౌండింగ్ చేసేందుకు నేరుగా ముఖ్యమంత్రి, సీఎస్, మంత్రివర్గ ఉపసంఘం, ఆయా శాఖలకు చెందిన మంత్రులు కూడా నిరంతరం పర్యవేక్షిస్తారని పేర్కొన్నారు. దావోస్ లో జరిగే వరల్డ్ ఎకనామిక్ ఫోరం లో పాల్గొనేందుకు వెళ్ళేలోగా వీలైనన్ని ఎంఓయూలు గ్రౌండింగ్ అయ్యేలా చూడాలని సీఎం నిర్దేశించినట్లు మంత్రి దుర్గేష్ తెలిపారు. మొత్తం కుదుర్చుకున్న ఎంఓయూల్లో 50 శాతం మేర పెట్టుబడులకు ప్రాసెస్ ప్రారంభమైపోయిందని అన్నారు. ఇప్పటి వరకూ పెట్టుబడుల సదస్సులో కుదుర్చుకున్న ఒప్పందాల్లో రూ.7.69 లక్షల కోట్ల మేర పెట్టుబడులు, ఆయా కంపెనీలకు సంబంధించిన ప్రాసెస్ కూడా ప్రారంభమైందని తెలిపారు. విశాఖ ఎకనామిక్ రీజియన్ పరిధిలో రూ.1.69 లక్షల కోట్లు, అమరావతి ఎకనామిక్ రీజియన్ పరిధిలో సుమారు రూ.87 వేల కోట్లు, తిరుపతి ఎకనామిక్ రీజియన్ పరిధిలో సుమారు.73 వేల కోట్ల పెట్టుబడులు వస్తున్నాయన్నారు. ఇప్పటి వరకూ 13 ఎస్ఐపీబీ సమావేశాల్లో రూ.8.29 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపామన్నారు. తద్వారా 7,62,148 మందికి ఉద్యోగాలు ప్రత్యక్షంగా లభించనున్నాయన్నారు. 20 లక్షల ఉద్యోగాల కల్పిస్తామనే హామీని సాకారం చేసే దిశగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఘంటాపథంగా తెలిపారు. ఇప్పటి వరకూ వచ్చిన కంపెనీల్లో ప్రపంచ ఐటీ దిగ్గజం గూగుల్, టీసీఎస్, కాగ్నిజెంట్, ఆర్సెలార్ మిట్టల్, రేమాండ్స్, రిలయన్స్ లాంటి సంస్థలు ఏపీలో పెట్టుబడులు పెడుతున్నాయని స్పష్టం చేశారు. గ్రీన్ ఎనర్జీ ఉత్పాదనకు సంబంధించి విద్యుత్ ఉత్పత్తి, టూరిజం, మౌలిక సదుపాయాలు, లాజిస్టిక్స్, ఐటీ, ఫుడ్ ప్రాసెసింగ్, హెల్త్, ఆటోమొబైల్, ఏరో స్పేస్, డిఫెన్స్ తదితర రంగాల్లో పెట్టుబడులు తాము ఆకర్షిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై పెట్టుబడిదారులకు ఉన్న నమ్మకానికి ఇదే నిదర్శనమని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ తెలిపారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్సే కాదు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తరచూ నిర్దేశించే స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అంటే ఏమిటో క్షేత్రస్థాయిలో కనిపిస్తోందన్నారు. కూటమి ప్రభుత్వం టూరిజం సెక్టార్ కు పారిశ్రామిక హోదా కల్పించిందని, భారీ ఎత్తున హోటళ్లు, రిసార్ట్స్ లు రాష్ట్రానికి వస్తున్నాయన్నారు. ప్రతి రంగంలో ప్రభుత్వ ప్రోత్సాహకాల కల్పన వల్ల అనతి కాలంలో భారీగా పెట్టుబడులు సాధించామన్నారు. 18 నెలల కాలంలో ఇన్వెస్టర్లలో నమ్మకం కల్గించామని, విశ్వాసం, విశ్వసనీయతతో తాము పని చేస్తూ సరైన రీతిలో సహకారం అందిస్తున్నామన్నారు.గత ప్రభుత్వాధినేత తన ఉనికి కోసం నెలకో రెండు నెలలకో ఒక సారి తాడేపల్లి ప్యాలెస్ కు వచ్చి రెండు మూడు గంటలు మీడియా సమావేశం పెట్టి తన అక్కసు అంతా ప్రభుత్వం పై వెళ్లగక్కుతున్నారని ఆగ్రహించారు. మీడియా సమావేశాల్లో ప్రజా సమస్యలపై చిత్తశుద్ధి కాదు..తన పార్టీ, తన యొక్క ఉనికి చాటుకోవాలి అనే తాపత్రయం కనిపిస్తోందన్నారు. ఒక అబద్ధాన్ని 100 సార్లు చెప్పి నిజం అనిపించాలనే మాజీ సీఎం జగన్ సిద్ధాంతానికి కాలం చెల్లిందని, ప్రజలకు వాస్తవాలు అన్నీ తెలుసు తాము ప్రజలకు జవాబుదారీగా ఉన్నామని మంత్రి దుర్గేష్ అన్నారు. సంక్షేమ పథకాలు ఇవ్వలేదని, సూపర్ సిక్స్ అమలు కాలేదని గత ప్రభుత్వాధినేత ఎలా చెపుతారని ప్రశ్నించారు. ఆయన దగ్గర సమాచారం లేదని స్పష్టమవుతోందన్నారు. 18 నెలల్లో ఒక్కో మెట్టూ ఎక్కుతూ సూపర్ సిక్స్ హామీలను నెరవేర్చి సూపర్ హిట్ కొట్టామన్నారు. తల్లికి వందనం కింద 67 లక్షల మంది విద్యార్థులకు రూ.15 వేలు చొప్పున రూ.10 వేల కోట్లు ఇచ్చామని, దీపం-2 కింద ఏటా 3 సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నామన్నారు. ఇప్పటి వరకు 2.85 కోట్ల సిలిండర్లు ఉచితంగా అందించామని, దీనికి రూ. 2,104 కోట్లు ఇప్పటికి ఖర్చు చేశామని గణాంకాలు వివరించారు. స్త్రీ శక్తి పథకంతో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించామని, ఉచిత బస్సులో నేటి వరకు మహిళలు 25 కోట్ల ప్రయాణాలు చేశారని, ఉచిత ప్రయాణం ద్వారా రూ.885 కోట్లు లబ్ధి చేకూర్చామని పేర్కొన్నారు. మెగా డీఎస్సీతో 16,347 టీచర్ పోస్టులు భర్తీ చేశాన్నారు. అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ యోజన క్రింద రెండు విడతల్లో కలిపి రూ.6310 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశామన్నారు. ఒక్క పించన్ల ద్వారానే ఇప్పటి రూ.50 వేల కోట్లు పంపిణీ చేశామని అన్నారు. మత్స్యకారుల సేవలో రూ. 259 కోట్లు, 90 వేల చేనేత కుటుంబాలకు రూ. 190 కోట్లతో ఉచిత విద్యుత్ అమలు చేస్తున్నామన్నారు. ధాన్యం కొనుగోలు చేస్తే 24 గంటల్లో డబ్బులు వేస్తున్నామని స్పష్టం చేశారు. ఇవన్నీ చర్చకు కనిపించకుండా కొందరు తప్పుడు ప్రచారాలతో రోజూ బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు. పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ ఇప్పుడు ప్రపంచం మొత్తం ఏపీవైపు చూస్తోందన్నారు.గత ప్రభుత్వ తీరుతో ఏపీ బ్రాండ్ బాగా దెబ్బతిందని, ఇప్పుడు సీఎం సీబీఎన్ బ్రాండ్తో రాష్ట్రాన్ని గాడిలోపెడుతున్నామన్నారు. వరల్డ్ ఎకనామిక్ ఫోరం మాదిరిగా సీఐఐని నిర్వహించామని పెట్టుబడిదారుల నుండి అద్భుత స్పందన వస్తోందన్నారు. విశాఖ సీఐఐ సదస్సులో వచ్చిన పెట్టుబడులు గ్రౌండ్ అయ్యేలా పనిచేస్తున్నామని పేర్కొన్నారు. ఎనర్జీ, టూరిజం, ఐటీ, ఇండస్ట్రీస్, ఫుడ్ ప్రాసెసింగ్, ఏపీసీఆర్డీయే, ఎంఏయూడి, ఐ అండ్ ఐ శాఖల్లో భారీగా పెట్టుబడులు వచ్చాయని, వచ్చిన ప్రతి పెట్టుబడి గ్రౌండ్ అయ్యేలా పనిచేయాలని సీఎం చంద్రబాబు నాయుడు దిశానిర్దేశం చేసినట్లు మంత్రి భరత్ వెల్లడించారు. 20 లక్షల ఉద్యోగాలు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. గత ప్రభుత్వంలో 5 ఏళ్లలో 1800 కోట్ల ఇన్సెంటివ్స్ ఇచ్చారని, కానీ కూటమి ప్రభుత్వ 18 నెలల హయాంలో 2 వేల కోట్ల ఇన్సెంటివ్స్ ఇచ్చామని గుర్తుచేశారు. మరో మూడు నెలల్లో 2వేల కోట్ల రూపాయల ఇన్సెంటివ్స్ ఇవ్వబోతున్నామన్నారు. ఎస్క్రోమెకానిజం ద్వారా పెట్టుబడిదారులకు భరోసా అందిస్తున్నామని, ఎస్క్రోమెకానిజంపై దేశవ్యాప్తంగా పాజిటివ్గా స్పందన వస్తోందన్నారు. పెట్టుబడులకు ఏపీ అనుకూలమన్న చర్చ ప్రపంచ వ్యాప్తంగా జరుగుతోందని ఈ సందర్భంగా మంత్రి భరత్ పేర్కొన్నారు. విశాఖకు గూగుల్ డేటా సెంటర్ రాకతో ఏపీ పేరు మారుమ్రోగిందన్నారు. ఎనర్జీ డిపార్ట్ మెంట్ కు రూ. 4,54,180 కోట్ల పెట్టుబడులు వచ్చాయని, 49 ఎంవోయూలు జరిగాయన్నారు. పరిశ్రమల శాఖలో రూ.2,02,263 కోట్ల పెట్టుబడులు, 164 ఎంవోయూలు జరిగాయన్నారు. ఐటీ శాఖలో రూ.1,22,606 కోట్లకు పెట్టుబడులు, 85 కంపెనీలతో ఎంవోయూలు జరిగాయన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ కు రూ.8519 కోట్ల పెట్టుబడులు, 31 ఎంవోయూలు కుదుర్చుకున్నామన్నారు. ఏపీసీఆర్డీఏకు సంబంధించి రూ.45,589 కోట్ల పెట్టుబడులు, 36 కంపెనీలతో ఎంవోయూలు జరిగాయన్నారు. పురపాలక, పట్టణాభివృద్ధికి సంబంధించి రూ.4942 కోట్ల పెట్టుబడులు, 8 మందితో ఎంవోయూలు జరిగాయన్నారు. ఐ అండ్ ఐలో రూ.1,60,000 కోట్ల పెట్టుబడులు, 20 మందితో ఎంవోయూలు, ఏపీఏడీసీఎల్ లో రూ.12,202 కోట్ల పెట్టుబడులు, 10 మందితో ఎంవోయూలు,విద్యాశాఖలో రూ.4,369 కోట్లు పెట్టుబడులు, ఇద్దరితో ఎంవోయూలు జరిగాయన్నారు.హెల్త్ మెడికల్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డిపార్ట్ మెంట్ లో రూ.4,228 కోట్ల పెట్టుబడులు, ముగ్గురితో ఎంవోయూలు జరిగాయన్నారు. హ్యాండూలూమ్స్ అండ్ టెక్స్ టైల్స్ లో రూ.4490 కోట్లు, ఏడుగురితో ఎంవోయూలు జరిగాయన్నారు. ఇవన్నీ గ్రౌండ్ అయ్యేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. 20 లక్షల కన్నా ఎక్కువే ఉద్యోగాలు కల్పిస్తామని సీఎం చంద్రబాబునాయుడు అన్నట్లు మంత్రి భరత్ పేర్కొన్నారు. అనంతరం మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు మంత్రులు కందుల దుర్గేష్, భరత్ లు సమాధానమిచ్చారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం కోనసీమ జిల్లాల్లో చేసిన వ్యాఖ్యలను కొందరు వక్రీకరిస్తున్నారని, ఆయనకు తెలంగాణ పట్ల విపరీతమైన అభిమానం ఉందని తెలిపారు. తెలంగాణను కించపరిచేలా ఆయన ఏనాడూ వ్యాఖ్యలు చేయరని అనేక మంది తెలంగాణ కళాకారులకు తన సినిమాల్లో అవకాశమిచ్చి ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. ఈ విషయంపై జనసేన పార్టీ సైతం వివరణ ఇచ్చిందని, అయినప్పటికీ ఈ అంశాన్ని కొనసాగించడం వారి విచక్షణకు వదిలేస్తున్నామన్నారు. క్యాజువల్ గా చెప్పిన మాటలను సీరియస్ గా తీసుకోవద్దని హితవు పలికారు. ఈ అంశం తెలుగు రాష్ట్రాల్లో పరిసమాప్తం అవుతుందని భావిస్తున్నానన్నారు. గత ప్రభుత్వంలో మంత్రి గా పని చేసిన పేర్ని నాని మాంత్రికుడని, ఈ అంశంపై స్పందించే క్రమంలో వ్యక్తిగతంగా కించపరచడం భావ్యం కాదన్నారు.ఆకాశంపై ఉమ్మి వేస్తే తమపైనే పడుతుందని మరిచిపోవద్దన్నారు.

## రోశయ్యకు ఘన నివాళి





**చీరాల డిసెంబర్ 4 (లక్ష్యం న్యూస్) :**సమైక్యాంధ్ర మాజీ ముఖ్యమంత్రి, తమిళ నాడు గవర్నర్, దివంగత కొణిజేటి రోశయ్య నాల్గవ వర్ధంతి సందర్భంగా చీరాల మహాత్మా గాంధీ క్లాత్ మార్కెట్ వద్ద నెలకొల్పిన కొణిజేటి రోశయ్య కాంస్య విగ్రహానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు తులాబందు సురేష్, కార్యదర్శి చిన్ని లీలాధరరావు, ఎం జి సి మార్కెట్ అధ్యక్షులు వేముల చంద్రశేఖర్, టి టి యం ఎ అధ్యక్షులు శీరాం వేణుగోపాల్, కార్యదర్శి కోట శ్రీమన్నారాయణ, ఎన్.వి.ఎస్ అండ్ ఎస్ జె ఆర్ కళ్యాణ మండపం అధ్యక్షులు చేబ్రోలు బాబాజీ, కార్యదర్శి పోలిశెట్టి వేణు, ఎం జి హెచ్ కాలనీ సొసైటీ అధ్యక్షులు చారుగుళ్ళ ప్రసాద్, 17వ వార్డు కౌన్సిలర్ చీమకుర్తి బాలకృష్ణ, పట్టణ టిడిపి మాజీ అధ్యక్షులు గజవల్లి శ్రీనివాసరావు, పేరాల కన్యకా పరమేశ్వరి దేవస్థానం అధ్యక్షులు తేలప్రోలు రమేష్, బొంబాయి సురేష్, గెల్లి నారాయణమూర్తి పారేపల్లి దీనదయళ్, ఇంకా కొణిజేటి రోశయ్య అభిమానులు పదుల సంఖ్యలో పాల్గొని రోశయ్య విగ్రహానికి ఘన నివాళులర్పించారు.టిడిపి అధికార ప్రతినిధి మద్దూరి మహేంద్రనాథ్ ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో టిడిపి నాయకులు కార్యకర్తలు రోశయ్య కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చీరాల మున్సిపల్ ఛైర్మన్ మించాల సాంబశివరావు, వైస్ చైర్మన్ పొత్తూరి సుబ్బయ్య, చీరాల తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు దోగుపర్తి వెంకట సురేష్, వివిధ హోదాల్లో ఉన్న కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పేకాట రాయుళ్లపై పంజా విసిరిన ఎస్ ఐ జి అనిల్ కుమార్



**చిలకలూరిపేట డిసెంబర్ 4 లక్ష్యం న్యూస్**

రూరల్ మండలం మానుకొండవారిపాలెం గ్రామ పరిధిలో కోత ముక్క పేకాట ఆడుతున్నారని వచ్చిన పక్కా సమాచారం మేరకు రూరల్ ఎస్ఐ జి అనిల్ కుమార్, పి ఎస్ ఐ శ్రీకాంత్ వారి సిబ్బంది సహాయంతో దాడి చేసి 8 మందిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 9250/- నగదు, 5 మోటార్ సైకిళ్లు స్వాధీన పరుచుకొని కేసు నమోదు చేశారు. రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ దాడిలో స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ఘంటసాల గారి 103 జయంతి



ఘంటసాల చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న కళాకారులు

**లక్ష్యం న్యూస్ అన్నమయ్య జిల్లా బ్యూరో**

లక్కీరెడ్డిపల్లిలో గానగంధర్వుడు పద్మశ్రీ ఘంటసాల వెంకటేశ్వరరావు 103 వ జయంతిని స్థానిక కళాకారుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారుముఖ్య అతిధిగా రంగస్థలనటుడు, విశ్వామిత్ర పాత్రదారి అయిన యలంకూరి రాజేంద్రప్రసాద్ పాల్గొని ఘంటసాల గారి చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారుఈసందర్భముగా అయన మాట్లాడుతూ ఘంటసాల మంచి గాత్రంతో పాడిన మధురమైన పాటలు, సంగీతం,పద్యాలు, భగవత్ గీత, ఏంతో ప్రాచుర్యం పొంది నేటికీ కూడా మంచి ప్రజాధరన పొందుతున్నాయి అన్నారు,ప్రతి కళాకారుడు ఘంటసాల గారిని స్మరించు కోని అయన చూపిన మార్గాన నడవాలి అన్నారు ఈకార్యక్రమంలో, టీటీడీ,హార్మోనిస్ట్ మహాదేవ,రామాంజనేయులు,చెక్క భజన గురువు ఆదినారాయణ,శంకరయ్య, అశోక్ కుమార్ ,విశ్రాంత ఉపాధ్యాయులు సుబ్రహ్మణ్యం రమణ, విజయభాస్కర్ నాయుడు, రమణయ్యమొదలగువారుపాల్గొన్నారు

## శంకుస్థాపన బాటలో సగానికి పైగా ఎంఓయూలు

(మొదటిపేజీ తరువాయి )

గత పాలకులు సింగపూర్ లాంటి దేశాన్నే ఇబ్బందులు పెట్టారు. ఆ దేశ కంపెనీలను ఇబ్బంది పెట్టారు. అలాంటి పరిస్థితులుంటే రాష్ట్రానికి పెట్టుబడులు రావు. అంతర్జాతీయ స్థాయిలో చెడ్డ పేరు వస్తుంది. మనం ఆ బ్యాడ్ ఇమేజ్ ని చెరిపేసి... ఏపీకి బ్రాండ్ ఇమేజ్ తీసుకువచ్చాం. అందుకే ఇటీవల మనం నిర్వహించిన పెట్టుబడుల సదస్సుకు మంచి స్పందన వచ్చింది.' అని సీఎం అభిప్రాయపడ్డారు.

**20 రోజుల్లోనే ఆచరణ దిశగా...**

"20 రోజుల క్రితం విశాఖ భాగస్వామ్య సదస్సు నిర్వహిస్తే... ఇప్పటికే రూ.7.69 కోట్ల విలువైన ఒప్పందాలు ఆచరణ దిశగా అడుగులు వేస్తున్నాయి. ఈ ఎంఓయూలు అన్నింటికీ ఏయే జిల్లాల్లో ఏర్పాటు చేయాలి... ఎక్కడెక్కడ భూమలివ్వాలనే అంశంపైనా నిర్ణయాలు జరిగాయి. ఇక మిగిలిన ఎంఓయూలను వీలైనంత త్వరగా పట్టాలెక్కించాలి. 45 రోజుల్లోగా ఎంఓయూలు అన్నింటినీ గ్రౌండింగ్ అయ్యేలా చూడాలి. వీలైనన్ని ఎంఓయూలను గ్రౌండింగ్ చేసి... దావోస్ సదస్సుకు వెళ్తే మరిన్ని పెట్టుబడులను వస్తాయి. త్వరితగతిన ప్రాజెక్టులు కార్యరూపం దాల్చాలి. దావోస్ పర్యటనకు ముందే 75 ఎంఎస్ఎంఈ పార్కులకు శంకుస్థాపన జరిగేలా చూడాలి. ఎంఓయూల గ్రౌండింగ్పై ప్రతీ వారం సీఎస్ సమీక్షించాలి. ఇక నుంచి ఎస్ఐపీబీతో పాటు ఎంఓయూలపైనా స్వయంగా సమీక్షిస్తాను. జిల్లా కలెక్టర్లు కూడా వీటిపై దృష్టి పెట్టాలి. ఇక పరిశ్రమలు గ్రౌండింగ్ అయ్యే విధానానికి సంబంధించి ఓ విధానాన్ని రూపొందించండి. ఆ విధానాన్ని కెబినెట్లో ఆమోదిద్దాం. ముఖ్యమంత్రి, మంత్రి వర్గ ఉప సంఘం, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సహా ఆయా శాఖలకు చెందిన మంత్రులు, ఉన్నతాధికారులతో మోనిటరింగ్ రివ్యూ మెకానిజం ఏర్పాటు చేసుకుందాం. ఇక భూసేకరణలో ఎక్కడా వివాదాలు రాకుండా చూడాలి. భూములకు సంబంధించి ఒక్క ఫిర్యాదు రాకూడదు. భూములు తీసుకున్న వాళ్లు ఎంతో సంతోషంగా ఉంటారో... ఇచ్చిన వాళ్లు కూడా అంతే సంతోషంగా ఉండాలి."అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

**ప్రభుత్వ యంత్రాంగం కూడా నైపుణ్యాలు పెంచుకోవాలి**

"ఆమోదం పొందిన యూనిట్లు, పరిశ్రమలు నిర్దేశిత గడువులోగా ఏర్పాటు చేయాల్సిందే. దీనిపై అధికారులు ఎప్పటికప్పుడు మానిటర్ చేయాలి. వివిధ రంగాల్లో ఏపీని అభివృద్ధి చేయాలని చూస్తున్నాం. అలాగే రాష్ట్రాన్ని నాలెడ్జ్ ఎకానమీగా తీర్చిదిద్దేలా చర్యలు తీసుకుంటున్నాం. ఈక్రమంలో ప్రభుత్వ యంత్రాంగం కూడా పూర్తిగా టెక్నాలజీపై గ్రిప్ పెంచుకోవాలి. లేకుంటే మనం వెనుకబడిపోతాం. ఇదే కాకుండా... భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా రాష్ట్రంలోని యువతను సిద్ధం చేయాలి. ఈ మేరకు వివిధ రంగాల్లో వారిని నైపుణ్యాలు అందించేలా చూడాలి. లాజిస్టిక్స్ యూనివర్సిటీ, సివిల్ ఏవియేషన్ యూనివర్సిటీ, గ్రీన్ ఎనర్జీ యూనివర్సిటీ వంటివి ఏర్పాటు చేయాలి. క్వాంటం వ్యాలీకి అడ్వైజరీ బాడీని నియమించండి. మెంటరింగ్, మోనిటరింగ్, వెంచర్ క్యాపిటల్ కోసం ఇది పనిచేయాలి. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ అనేది స్టార్టప్‌లకు ఓ మెంటార్ గా వ్యవహరిస్తుంది. క్వాంటం వ్యాలీలో నిర్మించే 6 క్వాంటం టవర్లలో రెండు టవర్లను క్వాంటం అల్గారిథం డెవలప్మెంట్ కోసం... మరో రెండు టవర్లు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డెవలప్మెంట్ కోసం కేటాయించండి. ఏఐ బేసిక్స్‌ను 7 తరగతి నుంచే బోధించేలా చర్యలు చేపట్టండి. మైక్రోసాఫ్ట్, గుగూల్ లాంటి కంపెనీల సాయంతో బృందాన్ని ఏర్పాటు చేయండి. పర్యాటక కేంద్రాలకు ప్రచారం కల్పించండి. జాతీయ, అంతర్జాతీయ స్థాయి సంస్థలు ఆతిధ్య రంగంలోనూ, పర్యాటక రంగంలోనూ రావాలి. విశాఖ కాపులుప్పాడలో హోటళ్లు, కన్వెన్షన్ సెంటర్ల కోసం 50 ఎకరాలు కేటాయించండి. దీనికి అవసరమైన మాస్టర్ ప్లాన్ రూపొందించాలి. ప్రాజెక్టు స్థాయిని బట్టే ప్రోత్సాహకాలు అందాలి. లార్జ్, మెగా, అల్ట్రా మెగా ప్రాజెక్టులుగా వర్గీకరించాలి. మనం ఇచ్చే ప్రోత్సాహకాలు ఎస్క్రో ఖాతాకు జమ చేసే విధానాన్ని అమల్లోకి తీసుకురావాలి."అని సీఎం సూచించారు.

**సావరిన్ ఫండ్ ఏర్పాటు చేద్దాం...**

"ప్రభుత్వ రంగ సంస్థలే వివిధ రంగాల్లో పెట్టుబడులు పెట్టేలా చర్యలు తీసుకోవాలి. యూఏఈ, దుబాయ్, సహా మరికొన్ని దేశాల్లో ప్రభుత్వ రంగ సంస్థలు లక్షల కోట్ల రూపాయలతో సావరిన్ ఫండ్ ఏర్పాటు చేసుకున్నాయి. దీంతో ప్రభుత్వ కంపెనీలతోనే వివిధ రంగాల్లో పెట్టుబడులు పెడుతున్నారు. ఏపీ కూడా ఆ స్థాయికి రావాలి. రూ.500 కోట్లతో రాష్ట్ర ప్రభుత్వం సావరిన్ ఫండ్ ఏర్పాటు చేయాలి. ఇక ఎర్లీబర్డ్ ప్రోత్సాహకాల అవకాశాలను మిగతా వారికి కూడా అందించేలా అన్ని శాఖలూ చూడాలి. ఈ మేరకు ఎర్లీ బర్డ్ ప్రోత్సాహకాలపై వెసులుబాటు కల్పించేలా పాలసీని సడలించండి. లైవ్ స్టాక్ పరిశ్రమ రూ. 8 లక్షల కోట్లకు చేరాలన్నదే మన లక్ష్యం. ఆ దిశగా మార్గదర్శకాలు రూపొందించండి. పశువుల మేతను డ్వాక్రా సంఘాల ద్వారా తయారు చేయగలిగితే వారికి మంచి ఆదాయ మార్గం అవుతుంది. నరేగా ద్వారా వాటిని ప్రోత్సహించేందుకు అవకాశం ఉంటుంది. 9 జిల్లాలను హార్టీ కల్చర్ హబ్ గా తయారు చేస్తున్నాం. దీంట్లో భాగంగా పూర్వోదయ స్కీం కింద కేంద్రం రూ. 40 వేల కోట్లు ఇస్తోంది. దీన్ని దృష్టిలో పెట్టుకుని ఈ రంగంలో పెట్టుబడులను ఆకర్షించాలి. హార్టికల్చర్ ఉత్పత్తులను ఎగుమతులు చేసేలా రైల్, రోడ్, ఎయిర్, వాటర్ కనెక్టివిటీ కూడా పెరగాలి."అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

**పరిశీలన తర్వాతే అనుమతులు: మంత్రి నారా లోకేష్**

ఎస్ఐపీబీ సమావేశం సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... 'పెట్టుబడులు పెట్టే ప్రతి కంపెనీని పూర్తి స్థాయిలో పరిశీలించిన తర్వాతే అనుమతివ్వాలని మంత్రి చెప్పారు. ఇదే సమయంలో పరిశ్రమ ఏర్పాటులో ఎలాంటి ఇబ్బందులూ లేకుండా చూడాలని మంత్రి లోకేష్ సూచించారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాన్ని సమర్ధవంతంగా అమలు చేయాలని... ప్రభుత్వ సమయం, కంపెనీల సమయం వృధా కాకుండా పెట్టుబడులకు త్వరితగతిన అనుమతులు ఇవ్వాలని లోకేష్ సూచించారు. ఈ సమావేశానికి మంత్రులు టీజీ భరత్, పి.నారాయణ, కందుల దుర్గేష్, గొట్టిపాటి రవికుమార్, అనగాని సత్యప్రసాద్ హాజరయ్యారు. మంత్రులు బీసీ జనార్ధన్ రెడ్డి, పయ్యావుల కేశవ్, అచ్చెన్నాయుడు వర్చువల్ గా హాజరయ్యారు. సీఎస్ విజయానంద్ సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**ఎస్ఐపీబీ ఆమోదించిన కంపెనీల వివరాలు:**

మొత్తంగా ఇప్పటి వరకు 13 సార్లు జరిగిన ఎస్ఐపీబీ సమావేశాల ద్వారా రూ.8.29 లక్షల కోట్ల పెట్టుబడులు రాగా 7,62,148 ఉద్యోగాలు రానున్నాయి. గురువారం జరిగిన 13వ ఎస్ఐపీబీ సమావేశంలో ఎర్లీ బర్డ్ ప్రోత్సాహకాలను అందుకోనున్న ఆరు కంపెనీలతో సహా మొత్తంగా 31 కంపెనీలకు ఆమోదం లభించింది. ఆమోదం పొందిన కంపెనీలు... పెట్టుబడులు... ఉద్యోగాల వివరాలివే...:

- చింతా ఎనర్జీ-రూ. 8500 కోట్లు-5800 ఉ ద్యోగాలు
- గనేకో త్రీ ఎనర్జీ-రూ. 2140 కోట్లు-1000 ఉద్యోగాలు
- శ్రేష్ట రెన్యూవబుల్స్-రూ. 70 కోట్లు-339 ఉద్యోగాలు
- క్యూపై ఇండియా-రూ. 47 కోట్లు-9 ఉద్యోగాలు
- క్యూబైటెక్ స్మార్ట్ సొల్యూషన్స్-రూ. 15 కోట్లు-30 ఉద్యోగాలు
- క్యూక్లైర్ వాయన్స్ క్వాంటం ల్యాబ్స్-రూ. 14 కోట్లు-5-12 ఉద్యోగాలు
- సైబ్రా నెక్స్-రూ. 10 కోట్లు-10-15 ఉద్యోగాలు
- క్యూ బీట్స్-రూ. 37 కోట్లు-40 ఉద్యోగాలు
- సెనటల్లా ఏఐ థెరా ప్యూటిక్స్-రూ. 6 కోట్లు-40 ఉద్యోగాలు
- ఫార్టీటూ42 టెక్నాలజీ ఇన్నోవేషన్స్-రూ. 9 కోట్లు-5-8 ఉద్యోగాలు
- సిప్సా టెక్ ఇండియా-రూ. 1140 కోట్లు-1251 ఉద్యోగాలు
- శ్రీ తమ్మిన సాఫ్ట్వేర్ సొల్యూషన్స్-రూ. 62 కోట్లు -500 ఉద్యోగాలు
- ఏసీఎన్ హెల్త్ కేర్ ఆర్సీఎం-రూ. 30 కోట్లు-600 ఉద్యోగాలు
- నాగ్రెల్ టెక్నాలజీస్-రూ. 50.67 కోట్లు-567 ఉద్యోగాలు
- పీవీఆర్ హస్పటాలిటీస్-రూ. 225 కోట్లు-1230 ఉద్యోగాలు
- మెగ్లాన్ లీజర్స్-రూ. 348 కోట్లు-1700 ఉద్యోగాలు
- యాగంటి ఎస్టేట్స్-రూ. 61 కోట్లు-250 ఉద్యోగాలు
- నాందీ హోటల్స్-రూ. 150 కోట్లు-222 ఉద్యోగాలు
- రిలయెన్స్ కన్స్యూమర్ ప్రొడెక్ట్స్-రూ. 1622 కోట్లు-1200 ఉద్యోగాలు
- రామయాపట్నం కార్గో రెసిప్షన్ టెర్మినల్-రూ. 1615 కోట్లు-1300 ఉద్యోగాలు
- సాగర్ డిఫెన్స్ ఇంజనీరింగ్-రూ. 45 కోట్లు-300 ఉద్యోగాలు
- %ు+ఎ వా=బాూజ%-రూ. 1216 కోట్లు-400 ఉద్యోగాలు
- శ్రీ వెంకటేశ్వర బయోటెక్-రూ. 122 కోట్లు-184 ఉద్యోగాలు
- ఎమర్జ్ గ్లాస్ ఇండస్ట్రీస్-రూ. 182 కోట్లు-415 ఉద్యోగాలు
- జీయట్ ఎనర్జీస్-రూ. 305 కోట్లు-300 ఉద్యోగాలు
- రామన్ సింగ్స్ గ్లోబల్ ఫుడ్ పార్క్-రూ. 141 కోట్లు-600 ఉద్యోగాలు
- గాయత్రి రెన్యూవబుల్ ఫ్యూయల్స్-రూ. 320 కోట్లు-700 ఉద్యోగాలు
- మల్లాది డ్రగ్స్ అండ్ ఫార్మాస్యూటికల్స్-రూ. 343 కోట్లు-355 ఉద్యోగాలు
- విరూపాక్ష ఆర్గానిక్స్-రూ. 1225 కోట్లు-1500 ఉద్యోగాలు
- రాముకా గ్లోబల్ ఎకో వర్క్స్-రూ. 193 కోట్లు-426 ఉద్యోగాలు
- మాస్ ఫ్యాబ్రిక్ పార్క్-రూ. 200 కోట్లు-35000 ఉద్యోగాలు

## పోలేరమ్మ తల్లి సేవలో జూలకంటి
### -గురజాల ఎమ్మెల్యే శ్రీనివాసరావు





**రెంటచింతల : డిసెంబర్ 4 (లక్ష్యం న్యూస్)**

మండల పరిధిలోని మంచికల్లు గ్రామంలో కొలువుదీరిన గ్రామ దేవత శ్రీ పోలేరమ్మ తల్లి తిరుణాల మహోత్సవాన్ని పురస్కరించుకుని అమ్మవారికి ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి విశేష పూజలు జరిపించారు. గురువారం గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ కృత్తిక శుక్లా, ఎస్పీ కృష్ణారావులతో కలిసి అమ్మవారికి సారె సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు వారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజా చైతన్యమే...
లక్ష్యం
తెలుగు దినపత్రిక
శుక్రవారం ,5-12-2025

# కొణిజేటి రోశయ్య కు నివాళులు అర్పించిన

## పారు పల్లిసాయిబాబు





**నందిగామ డిసెంబర్ 4 లక్ష్యం న్యూస్**

స్వర్గీయ కొణిజేటి రోశయ్య నాలుగవ వర్ధంతి సందర్భంగాఆర్యవైశ్య సంఘం నందిగామ ఆధ్వర్యంలోసంఘం నాయకులు పారేపల్లి సాయిబాబు నేతృత్వంలో... నందిగామ వాసవీ మార్కెట్ జంక్షన్ వద్ద ఈరోజు ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి పలువురు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం జిల్లా నాయకుడు పారేపల్లి సాయిబాబు మాట్లాడుతూ...చిన్న వయసులోనే రాజకీయాల్లో ప్రవేశించి తనదైన ముద్ర వేసుకొని అంచెలంచెలుగా ఎదిగి గ్రామ స్థాయి నుంచి ఆర్థిక శాఖా మంత్రి స్థాయికి,ముఖ్యమంత్రి స్థాయికి, గవర్నర్ స్థాయికి ఎదిగి అత్యున్నత పదవులు పొందిన మహామనిషి కొణిజేటి రోశయ్య అని అన్నారు. ఆయన రాజకీయాల్లో బహుముఖ ప్రజ్ఞ చూపించి, విలువలతో అందరి మన్ననలు పొందారని, ఉమ్మడి తెలుగు రాష్ట్ర రాజకీయాలను తనదైన శైలిలో నడిపించినటువంటి ఘనాపాటి రోశయ్య అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు:పబ్బతి జనార్ధన రావు, చల్లా గాంధీ,కేతేపల్లి వాసు,మొరిశెట్టి చైతన్య, సముద్రాల సురేష్ బాబు, చలపాటి పార్ధ,రంగా శ్రీనివాసరావు,కేతేపల్లి ఆంజనేయులు,కొప్పు నాగేశ్వరావు,మారం సత్యనారాయణ,యేచూరి సత్యం,మహంకాళి పవన్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# కోట అనూష మృతి ఘటనపై ధర్నా నిర్వహించారంటూ టీడీపీ నాయకులపై నమోదైన కేసును కొట్టివేసిన న్యాయస్థానం



**నరసరావుపేట డిసెంబర్ 04 (లక్ష్యం న్యూస్)::**

గతంలో నరసరావుపేటలోని ప్రైవేట్ కళాశాలలో చదువుతున్న కోట అనూషను నరసరావుపేట మండలం పాలపాడు రోడ్ లో విష్ణువర్ధన్ రెడ్డి చంపిన ఘటనపై బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని అనూష మృతదేహంతో ధర్నా చేశారంటూ నరసరావుపేట రూరల్ పోలీస్ స్టేషన్లో నమోదైన కేసులో టిడిపి నేతలు చల్లా సుబ్బారావు,కొల్లి బ్రహ్మయ్య, గూడూరు శేఖర్,కందుల వెంకటేశ్వరరావులపై పలు సెక్షన్లతో కేసు నమోదయింది.ఈ కేసును సీనియర్ అడ్వకేట్ గర్నెపూడి అలెగ్జాండర్ సుధాకర్,అడ్వకేట్ గోదా రమేష్ కుమార్,అడ్వకేట్ చేపూరి వెంకటరావు లు ముద్దాయిల తరపున న్యాయ స్థానానికి వాదనలు వినిపించగా నరసరావుపేట 1 వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి సలోమి నేడు ఈ కేసును కొట్టివేసినట్లు తీర్పునిచ్చారు.

# గంజాయి మత్తు పదార్థాలను కట్టడి చేయండి




**గుంటూరు డిసెంబర్ 4 (లక్ష్యం న్యూస్)**

రాష్ట్రంలో గంజాయిని నియంత్రించడంలో కూటమి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందనీ ఏ ఐ ఎస్ ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వలి దుయ్యబడ్డారు.కొత్తపేట సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.గంజాయి సమస్యను ప్రశ్నించిన సిపిఎం నేత పెంచలయ్య ను అధికార పార్టీహత్యచేసిందన్నారు. అడవుల్లో ఉన్న అన్నలను పట్టుకు వస్తున్న ప్రభుత్వం, గంజాయి సాగు చేసేవారినిపట్టుకోలేకపోతుందన్నారు. అరకొరగా కేజీ, రెండు కేజీల గంజాయిని పట్టుకొని ప్రెస్ మీట్ పెట్టి, పబ్లిసిటీకి పరిమితం కావడం సరికాదన్నారు.అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లో గంజాయి నియంత్రణ చేస్తామని చెప్పిన పవన్ కళ్యాణ్ మాటలు ఏమయ్యాయనీ ఒలి ప్రశ్నించారు.రాష్ట్రంలో జరుగుతున్న హత్యలు, అత్యాచారాల వెనుక గంజాయిముఠాఉందన్నారు.హోంమంత్రిగా వంగలపూడి అనిత ఎందుకు ఉన్నారో అర్థం కావడం లేదన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం కళ్లు తెరిచి, గంజాయిమత్తుమాఫియాలను కుకటివేళ్లతోపెకలించాలని వలీ డిమాండ్ చేశారు.

# బీజేపీ ఓబీసీ నేత రామారావుకు సత్కారం



**మంగళగిరి డిసెంబర్ 04 ( లక్ష్యం న్యూస్)**

నూతనంగా గుంటూరు జిల్లా భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా అధ్యక్షులుగా నియమితులైన తురక రామారావును గురువారం మంగళగిరిలో పలువురు బీసీ సంఘం నాయకులు ఘనంగా సన్మానించి, అభినందనలు తెలిపారు. నాయకులు రామారావును శాలువాలు, పూలమాలలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు కుంచాల క్రిష్ణ కిషోర్, తురక లవ కుమార్, మీనుగ ఆంజనేయులు, పేరేచర్ల గోపి, కోమెర వెంకట్, ఎస్టీ నాయకులు మేడ చైతన్య, కాపు సంఘం నాయకులు తిరుమలశెట్టి సురేంద్ర, సగర సంఘం నాయకులు నక్క దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

# కొణిజేటి రోశయ్య విగ్రహానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి





**నరసరావుపేట డిసెంబర్ 04 (లక్ష్యం న్యూస్)::**

నరసరావుపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కొణిజేటి రోశయ్య విగ్రహానికి నివాళులు అర్పించారు, అనంతరం మాట్లాడుతూ రాజకీయ, దురంధరుడు, బహుముఖప్రజ్ఞశీలి, మాజీ ముఖ్యమంత్రి మాజీ గవర్నర్ కీర్తిశేషులు కొణిజేటి రోశయ్య నాలుగో వర్ధంతి సందర్భంగా నరసరావుపేట పట్టణం శివుని బొమ్మ సెంటర్లో ఉన్న రోశయ్య కాంస్య విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించిన పల్నాడు జిల్లా వైఎస్ఆర్సిపి వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కొనిజేటి రోశయ్య అందించిన సేవలు రాష్ట్రానికి ఎంతో దోహదం చేయడమేకాక, 17సార్లు రాష్ట్రబడ్జెట్ ను ప్రవేశపెట్టిన ఘనతను సొంతం చేసుకున్నారు. ఈ కార్యక్రమములో డా.గోపిరెడ్డి తోపాటు పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు వైఎస్ఆర్సిపి నరసరావుపేట వర్కింగ్ ప్రెసిడెంట్ నిడమానూరి సురేంద్ర , పల్నాడు జిల్లా వైఎస్ఆర్సిపి కోశాధికారి అన్నా చంద్రమోహన్, ఛాంబర్ మాజీ అధ్యక్షులు కొత్తూరి కిషోర్ బాబు , అమ్మవారి దేవస్థానం మాజీ చైర్మన్ కొత్త మాసు మల్లారావు, కోటప్పకొండ దేవస్థానం కమిటీ మాజీ సభ్యులు దివ్వెల రామకృష్ణ, వై ఎస్ ఆర్ సి పి నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు మిట్టపల్లి శేఖర్,29వ వార్డు ఇంన్చార్జి బత్తుల విష్ణువర్ధన్ రావు, 29వ వార్డు సెక్రటరీ పాదర్తి మల్లికార్జునరావు, మరియు పట్టణ ప్రముఖులు పార్టీ కార్యకర్తలు అందరూ పాల్గొని ఈ కార్యక్రమము లో రోశయ్య కి ఘన నివాళులు అర్పించారు.

# రొంపిచర్ల మండలం సంతగుడిపాడు గ్రామంలో రైతన్నా మీకోసం

## ముఖ్యఅతిథిగా పాల్గొన్న నరసరావుపేట ఎమ్మెల్యే అరవిందబాబు

**నరసరావుపేట రొంపిచర్ల మండలం డిసెంబర్ 04 (లక్ష్యం న్యూస్)::**



నరసరావుపేట నియోజకవర్గం రొంపిచర్ల మండలం సంతగుడిపాడు గ్రామంలో రైతుల సంక్షేమం కోసం 'రైతన్నా మీకోసం' కార్యక్రమాన్ని బుధవారం రాత్రి నిర్వహించారు. నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు కల్పిస్తున్న సంక్షేమ పథకాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో రైతులు, రైతు నాయకులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం వ్యవసాయ సంక్షేమ పథకాలు రైతులకు అందిస్తున్నాయని అన్నారు. “మన మంచి ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని పలు కార్యక్రమాలు చేపట్టిందని. 'రైతన్నా మీకోసం' కార్యక్రమం ద్వారా రైతుల సమస్యలను ఇంటింటికి వెళ్లి తెలుసుకుని వెంటనే పరిష్కారాలు కనుగొన్నాం అని, పీఎం–కిసాన్ సమ్మాన్ నిధి, ఎం ఎస్ పి పెంపు, వ్యవసాయ సాంకేతికతలు, మార్కెటింగ్ సదుపాయాలు వంటి పథకాలు రైతు కుటుంబాలకు అదనపు బలాన్నిస్తాయని. రైతు బలమే దేశ బలం” అని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులకు ప్రభుత్వ పథకాలపై బ్రోచర్లు పంపిణీ చేశారు. అలాగే, వ్యవసాయ రంగంలోని సవాళ్లు, నీటిపారుదల సమస్యలు, ఆర్థిక సహాయాలపై చర్చించారు. గ్రామంలోని రైతులు తమ సమస్యలు ఎమ్మెల్యే తో పంచుకుని, వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం ద్వారా సంతగుడిపాడు గ్రామ రైతులు ప్రభుత్వ సంక్షేమ పథకాల పట్ల ఆసక్తి చెందారు.

# డివిజనల్ డెవలప్మెంట్ కార్యాలయాలతో గ్రామీణ పరిపాలన మరింత బలోపేతం

## ఏ పి విప్ నందిగామ ఎం ఎల్ ఏ తంగిరాల సౌమ్య





**నందిగామ డిసెంబర్ 4 లక్ష్యం న్యూస్**

నందిగామ నియోజకవర్గం ఐతవరం గ్రామంలో నూతన DDO (డివిజనల్ డెవలప్మెంట్ కార్యాలయం) కార్యాలయాన్ని కలెక్టర్ లక్ష్మీశ తో కలిసి ప్రారంభించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ నందిగామ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య అనంతరం ఆమె మాట్లాడుతూ దేశ ప్రగతికి పల్లెలే పట్టుకొమ్మలని గాంధీ మాటలు ఆదర్శంగా తీసుకుని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పంచాయతీ రాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ గ్రామీణ పరిపాలన మరింత బలోపేతం చేయడానికి ప్రజలకు సత్వర సేవలు అందించడానికి ఈ కార్యాలయాలను ఏర్పాటు చేశారని దీనికి ప్రత్యేకంగా వారికి కృతజ్ఞతలు తెలిపారు.గతంలో ఉన్న క్లస్టర్ విధానాన్ని రద్దు చేయడం ద్వారా గ్రామ పంచాయతీలకి స్వయం ప్రతిపత్తి కల్పించడం ద్వారా మరింత మెరుగైన సేవలు ప్రజలకు అందించడమే కాకుండా వేగంగా పనిచేయడానికి ఈ కార్యాలయాలు దోహదపడతాయని అన్నారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాలు అందించడమే లక్ష్యంగా ఈ కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో కూటమి నేతలు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# రైతన్నా మీకోసం పంచ సూత్రాలతో లాభసాటి సాగు



- రైతు సేవా కేంద్రంలో ఎమ్మెల్సీ ఆలపాటి రాజా, అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్
- కృషి విజ్ఞాన కేంద్రంలో ప్రయోగాత్మక పంటలు పరిశీలన

**ఘంటసాల: డిసెంబర్ 3 లక్ష్యం న్యూస్**

రైతన్నా మీకోసం పంచ సూత్రాలు వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుతాయని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. బుధవారం ఘంటసాలలోని రైతు సేవా కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతన్నా మీకోసం కార్యక్రమం నిర్వహించారు. సీఎం చంద్రబాబు నిర్వహించిన రైతన్నా మీ కోసం సభ లైవ్ తిలకించారు. రైతులతో మాట్లాడి వారికి ఈ కార్యక్రమం ప్రయోజనాలు వివరించారు. వ్యవసాయం లాభసాటిగా మార్చటమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. రైతులు పండించిన ధాన్యం ప్రకృతి విపత్తుల బారిన పడకుండా నియోజకవర్గంలో ఎప్పటికప్పుడు ధాన్యం కొనుగోలు వేగవంతం చేశామన్నారు. నియోజకవర్గంలో ఇప్పటికి 18,673 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి 43.14 కోట్లు రైతులకు చెల్లించినట్లు తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వం రైతులను ఆఫ్ లైన్, ఆన్లైన్ పేరుతో నానా ఇబ్బందులు పెట్టడమే కాకుండా, ఏకంగా రూ.16వేల కోట్లు బకాయి పెట్టిందన్నారు. తమ ప్రభుత్వం వైసీపీ రైతులకు పెట్టిన అప్పు తీర్చటంతో పాటు గత రెండేళ్లుగా ధాన్యం సొమ్ము 24 గంటల్లో చెల్లించి రైతు పక్షపాత ప్రభుత్వంగా పని చేస్తోందన్నారు. ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వ్యవసాయంలో సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి తెచ్చి సాగు సులభతరం చేస్తోందన్నారు. గత ప్రభుత్వంలో రైతులకు ఎదురైన నష్టాలు పునరావృతం కాకుండా



కూటమి ప్రభుత్వం అనునిత్యం రైతులకు అండగా నిలుస్తోందన్నారు. రైతన్నా మీ కోసం కార్యక్రమం ద్వారా రైతులకు సాగునీరు మొదలుకుని మార్కెట్ వరకూ భరోసా ఇస్తోందన్నారు. కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వ్యవసాయంతో పాటు పాడి పరిశ్రమ అభివృద్ధికి తోడ్పాటునిస్తోందన్నారు. గత ప్రభుత్వం అమూల్ సంస్థను తెచ్చి గ్రామీణ పాల ఉత్పత్తిదారుల సంఘాలను ఇబ్బంది పెడితే కూటమి ప్రభుత్వం పంటతో పాటు పాడిని కూడా ప్రోత్సహిస్తూ వ్యవసాయం లాభసాటిగా మార్చుతోందన్నారు. అనంతరం ఎమ్మెల్సీ ఆలపాటి రాజా, ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ కృషి విజ్ఞాన కేంద్రం సందర్శించారు. కేవీకేలో ప్రయోగాత్మక, నూతన, సేంద్రీయ విధానాల్లో సాగు చేస్తున్న పంటలను పరిశీలించారు. కేవీకే కో–ఆర్డినేటర్ డాక్టర్ డీ.సుధారాణి తమ ప్రాంగణంలో చేస్తున్న కార్యక్రమాలు వివరించారు. వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థినులతో మాట్లాడి వారిని అభినందించారు. కార్యక్రమంలో నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, ఏఎంసీ చైర్మన్ తోట కనకదుర్గ, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ గొర్రెపాటి వెంకట రామకృష్ణ, మాజీ ఏఎంసీ చైర్మన్ తుమ్మల చౌదరి బాబు, డీసీ చైర్మన్ అయినపూడి భానుప్రకాష్, బీజేపీ మండల అధ్యక్షులు తాళ్లూరి ఫణి హరిప్రసాద్, తెలుగు యువత రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి తాడికొండ చిన్నా, ఏఎంసీ డైరెక్టర్ కోలపల్లి శ్రీవర్ష, తహసీల్దార్ విజయప్రసాద్, ఏఓ అనూష, వీఏఏలు, నాయకులు రైతులు పాల్గొన్నారు.

# తెలుగు చదువుకుంటేనే ఉద్యోగం- మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు












## కృష్ణాతరంగ్ - 2025 ప్రారంభం
## ఉత్సాహంగా పాల్గొన్న యువత

**మచిలీపట్నం డిసెంబర్ 4 లక్ష్యం న్యూస్**

కృష్ణా విశ్వవిద్యాలయం: తెలుగు భాషను రక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ప్రభుత్వాలు తెలుగు చదువుకుంటేనే ఉద్యోగం అనే నిబంధన తీసుకురావాలని మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడు పేర్కొన్నారు. గురువారం కృష్ణా విశ్వవిద్యాలయం లో కృష్ణా తరంగ్ 2025 ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భముగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ తెలుగు భాష, చరిత్ర పట్ల ఆసక్తి ఉన్న వారు అరుదుగా కనిపిస్తున్న పరిస్థితుల్లో ప్రభుత్వాలు ఉత్తర ప్రత్యుత్తరాలు తెలుగులోనే జరిపేలా చర్యలు తీసుకోవాలి అని సూచించారు. విద్యార్థులు చదువుతో పాటు కళలు, ఆటల్లో కూడా ప్రావీణ్యం సంపాదించుకోవాలన్నారు. మన దేశం ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ గా అవతరించబోతున్న దశలో దేశంలో ఇంకా బ్రిటిష్ వాళ్ళ ఆనవాళ్లు కనిపిస్తుండటం మంచిది కాదన్నారు. రాష్ట్ర గనులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ యువత లో దాగివున్న ప్రతిభను వెలికితీయడానికి బందరులో యువకేరటాలు కార్యక్రమం చేపట్టగా నలభై వేలు మంది పాల్గొనడం జరిగిందన్నారు. కృష్ణా విశ్వవిద్యాలయం క్రమం తప్పకుండా కృష్ణాతరంగ్ నిర్వహించడం అభినందనీయమన్నారు. అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ మచిలీపట్నం కళల కు పుట్టినిల్లు లాంటిదన్నారు. స్వాతంత్ర్య సమరయోధులకు, పాత్రికేయులకు, ఉత్తమ రాజకీయవేత్తలకు పేరుగాంచిన కృష్ణా జిల్లాలో కృష్ణా విశ్వవిద్యాలయం ఏర్పాటులో తన పాత్ర ఉండటం గర్వంగా ఉందన్నారు. విద్యార్థులు మందలో ఒకరిగా కాకుండా వంద లో ఒకరిగా ఉండాలన్నారు. ఆర్ టి సి చైర్మన్ కొనకళ్ళ నారాయణ మాట్లాడుతూ1970 సంవత్సరం నుండి వెంకయ్య నాయుడు తో పరిచయం ఉందని, కార్యకర్త స్థాయి నుండి ఉపరాష్ట్రపతి వరకు ఎదిగిన ఆయనను విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకుని ఎదగాలన్నారు. కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కె రాంజీ అధ్యక్షోపన్యాసం చేస్తూ జాతీయ యువజనోత్సవాల్లో కృష్ణా విశ్వవిద్యాలయం అనుబంధ కళాశాల ల విద్యార్థులు ప్రతిభ చేస్తున్నారన్నారు. భారతదేశాన్ని వేదికగా చేసుకుని ప్రపంచ దేశాలు ఉద్యోగ ఎంపికలు చేసుకుంటున్న దశలో యువత అన్ని రంగాల్లో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రెక్టర్ ఆచార్య ఎంవి బసవేశ్వరరావు, రిజిస్ట్రార్ ఆచార్య ఎన్ ఉష, కృష్ణా తరంగ్ 2025 కన్వీనర్ ఆచార్య దిలీప్ తదితరులు ప్రసంగించారు. తొలుత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ఎన్ సి సి విద్యార్థుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. తదుపరి బెలూన్లు ఎగురవేసి కృష్ణా తరంగ్ 2025 ను లాంఛనంగా ప్రారంభించారు. అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, పలు కళాశాల ల నుండి పెద్ద సంఖ్యలో వచ్చిన విద్యార్థులు పాల్గొన్నారు.

# సాయి మందిరంలో దత్త హోమం



**మంగళగిరి డిసెంబర్ 04 ( లక్ష్యం న్యూస్)**

పెదవడ్లపూడి శ్రీ భగవాన్ సత్య షిరిడి సాయిబాబా మందిరంలో శ్రీ దత్తాత్రేయ జయంతి పర్వదినాన్ని పురస్కరించుకొని మందిరం ఆధ్వర్యంలో శ్రీ దేవి సమేత దత్తాత్రేయస్వామి వారి హోమం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. మందిరం నిర్వాహకులు పాతూరి శ్రీనివాసరావు, శ్రీమతి రాధిక దంపతులు, శ్రీమతి పాతూరి సుధారాణి హోమ పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు. మందిరం నిర్వాహకురాలు శ్రీమతి సుధారాణి మాట్లాడారు. దక్షిణామూర్తి ప్రథమ గురువు అంటారని, ఆ తర్వాత దత్తాత్రేయ స్వామి వారే గురువు అన్నారు. దక్షిణామూర్తి మాదిరిగానే మౌనంలోనే భక్తులకు దత్తాత్రేయస్వామి జ్ఞానోపదేశం చేశారన్నారు. సామాన్య గృహస్తులు యోగంలో ఏ విధంగా మోక్షాన్ని చేరుకోవాలో దత్తాత్రేయస్వామి వారిని అనుసరించడం వల్ల తెలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు భక్తబృందం ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం జరిగింది.

## ఘనంగా జనసేన నాయకులు జొన్న రాజేష్ పుట్టిన రోజు వేడుకలు.
### కాపు సంఘ రాష్ట్ర నాయకులు తోట సాంబశివరావు ఆధ్వర్యంలో నిర్వహణ



**మంగళగిరి డిసెంబర్ 04 ( లక్ష్యం న్యూస్)**

జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ నాయకులు జొన్న రాజేష్ పుట్టిన రోజు వేడుకలను గురువారం కాపు సంఘ రాష్ట్ర నాయకులు తోట సాంబశివరావు ఆధ్వర్యంలో గౌతమ బుద్ధ రోడ్డు లో బంగ్లా వద్ద ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా కాపు కార్పొరేషన్ డైరెక్టర్ విన్నకోట శ్రీనివాసరావు, మాజీ కౌన్సిలర్ టిడిపి నాయకులు రంగిశెట్టి నరేంద్ర (బాబి) హాజరై రాజేష్ చేత కేక్ కట్ చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జొన్న రాజేష్ జనసేన పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ, మరో వైపు సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ చురుగ్గా పాల్గొంటున్నారని అన్నారు. రాజేష్ మరిన్ని పుట్టిన రోజులు జరుపు కోవాలని, ఆ భగవంతుడు ఆయురారోగ్యాలు అనుగ్రహించాలని ఆకాంక్షిస్తూ, జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాపు సంఘ నాయకులు మిరియాల సత్యనారాయణ, నిమ్మల నాగేశ్వరరావు, కోన మల్లేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## షేక్ జలీల్ ఖాన్ పెదవులపూడి గ్రామ నివాసి అరెస్ట్



**మంగళగిరి డిసెంబర్ 04 ( లక్ష్యం న్యూస్)**

పెదవడ్లపూడి గ్రామం , మంగళగిరి మండలానికి చెందిన షేక్ జలీల్ ఖాన్ అను అతను మంగళగిరి మండలం చిన్న కాకాని గ్రామ పరిధిలో గల 10.27 ఎకరాల భూమికి సంబంధించి రైతులు తనకు స్వాధీన భయానా అగ్రిమెంట్ కింద అమ్మినట్లు రైతులకు తెలియకుండా వారి సంతకాలు ఫోర్జరీ చేసి దొంగ డాక్యుమెంట్లు సృష్టించి భూమిని స్వాధీన పంచుకోవాలని ఉద్దేశంతో రైతులకు తెలియకుండా పొలం వద్దకు జేసీబీ ల సహాయంతో వెళ్లిన సందర్భంలో చినకాకాని గ్రామానికి చెందిన రైతుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ,విచారణ అనంతరం అన్ని పత్రాలను పరిశీలించి షేక్ జలీల్ ఖాన్ అను అతను సంబంధం లేకపోయినా తప్పుడు పత్రాలు సృష్టించి చీటింగ్, ఫోర్జరీ వంటి నేరాలకు పాల్పడిన దానిపై 3. 12. 25న అరెస్టు చేసి గౌరవ మంగళగిరి కోర్టు నందు హాజరపరచగా గౌరవ జడ్జి గారైన శ్రీ లక్ష్మీ మేడం గారు 14 రోజుల రిమాండ్ విధించడం అయినది. కావున దయచేసి ఎవరూ కూడా ఇలాంటి నేరాలు పాల్పడరాదని తెలియజేయడమైనది.

## ఎస్ఎస్&ఎన్ కళాశాలలో నాగసరపు రామారావు 13వ సంస్మరణ సభ
### ముఖ్య అతిథిగా పాల్గొన్న నర్సరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదరవాడ అరవింద బాబు





**నరసరావుపేట డిసెంబర్ 04 (లక్ష్యం న్యూస్)::**

నరసరావుపేట స్థానిక శ్రీ సుబ్బరాయ & నారాయణ కళాశాల మాజీ సెక్రటరీ & కరస్పాండెంట్, నాగసరపు రామారావు 13వ వర్ధంతి సంధర్భముగా వారి తనయులు కళాశాల సెక్రటరీ & కరస్పాండెంట్, నరసరావుపేట మాజీ మున్సిపల్ చైర్మన్ నాగసరపు సుబ్బరాయ గుప్తా ఏర్పాటు చేసిన సంస్మరణ సభలో కళాశాల యాజమాన్యం వారు మరియు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని రామారావు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళి సమర్పించారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.ఎస్ సుధీర్ తెలియచేశారు. కార్యక్రమంలో రామారావు మనుమలు చి.రూపేష్ గుప్తా, రాందేవ్ గుప్తా, పాల్గొని ఘన నివాళి సమర్పించారు. నాగసరపు సుబ్బరాయ గుప్తా మాట్లాడుతూ వారి తండ్రి కళాశాలను 55 సంవత్సరాల పాటు సెక్రటరీ & కరస్పాండెంట్ గా అభివృద్ధి చేశారని, నిరంతరం శ్రీ పట్టాభి రామ స్వామి ఆలయ నిర్వహణలో వంశపారం పర్య ధర్మకర్తగా కృషి చేశారని, చలివేంద్రం, ఒక మనిషి పుట్టినప్పటినుండి మృతి చెందే వరకూ తనకి ఏమేమి అవసరమో అవన్నీ ప్రసూతి కేంద్రం, విద్యాలయాలు, మంచి నీటి భావి, కర్మల సత్రం వంటి సేవా కేంద్రాలని విజయవంతంగా నిర్వహించారని, వారిని స్ఫూర్తిగా తీసుకొని వారి అడుగుజాడలలో అన్ని కార్యక్రమాలు తాను నిర్వహిస్తున్నానని తెలియచేశారు. ముఖ్య అతిధిగా పాల్గొన్న నరసారావుపేట శాసన సభ్యులు డా. చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ తాను కళాశాల పూర్వ విద్యార్థిని అనీ, నాగసరపు రామారావు జీవితం అందరికీ ఆదర్శప్రాయమని, వారు "ఇందిరా ప్రియదర్శినీ" అవార్డు గ్రహిత, వారి విశిష్ట సేవలను గుర్తించి ఆచార్య నాగార్జున యునివర్సిటీ వారు ప్రతిభ పురస్కారమును అందచేశారని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు బొలిశెట్టి రామమోహన రావు, కూనిశెట్టి లక్ష్మయ్య, వక్కలగడ్డ కోటేశ్వర రావు, బత్తుల వెంకట మురళీధర రావు, తాడేపల్లి వెంకట భావన్నారాయణ, ఊటుకూరి రంజిత్ కుమార్, పెనుగొండ ప్రభాకర్, కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా. పి. శ్రీనివాస సాయి పాల్గొని నాగసరపు రామారావు కి ఘన నివాళి సమర్పించి, వారు చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఈ సంసరణ సభలో నరసరావుపేట ప్రముఖులు, కళాశాల పూర్వ విద్యార్థులు, రిటైర్డ్ ప్రిన్సిపాల్స్ ఎం ఆర్ కె. మూర్తి, పి.రామాంజనేయులు, లెక్చరర్స్ ఆర్. రామ సుబ్బయ్య, సిద్దేశ్వర రావు, వై.రాజా రెడ్డి, కె.పాండు రంగా రావు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు.

## తెగ నమ్ముకునే దుస్థితి నుండి పత్తి రైతాంగాన్ని కాపాడండి




**గుంటూరు డిసెంబర్ 4 (లక్ష్యం న్యూస్)**

సీసీఐ కొనుగోలు కేంద్రాల్లో మాయాజాలం నుండి, గ్రామంలోని దళారీ వ్యవస్థ నుండి పత్తి రైతాంగాన్ని కాపాడాలని జిల్లా రైతు సంఘం కార్యదర్శి అజయ్ కుమార్ డిమాండ్ చేశారు. బ్రాడీపేట కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రైతు సంఘం నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. ఇటీవల సిసిఐ కేంద్రాలను పలుచోట్ల ప్రైవేట్ మిల్లుల్లో ఏర్పాటు చేశారన్నారు. కొనుగోలు కేంద్రాలకు తీసుకు వచ్చిన పత్తిని తేమ ఎక్కువగా ఉందని, సాకు చూపుతూ మద్దతు ధరకు మోకాలడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మద్దతు ధర ఎనిమిది వేల ఒక 100 ఉంటే ,తప్పుడు తేమశాతం చూపి 2000 వరకు, అంటే నాలుగైదు కేజీల వరకు తగ్గించి ,పత్తి రైతులను దగా చేస్తున్నారని అన్నారు. రవాణా ఖర్చు, గోతాలు ఖర్చు ,కూలి ఖర్చు మొత్తం కలుపుకొని సుమారు 3000 రూపాయల వరకు నష్టం వాటిల్లడంతో గ్రామాల్లోని దళారీల ఏజెంట్లకు 5 6000 చొప్పు తేగనముకుంటున్నారని అజయ్ కుమార్ వెల్లడించారు.ఇప్పటికైనా అధికారులు న్యాయం చేయాలని అజయ్ కుమార్ డిమాండ్ చేశారు,

# నరసరావుపేట రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద నిల్వ నీటిని తొలగించాలి
### మున్సిపాలిటీ సిబ్బందిని తక్షణ చర్యలకు ఆదేశించిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు

**నరసరావుపేట డిసెంబర్ 04 (లక్ష్యం న్యూస్)::**

నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు గురువారం ప్రకాష్ నగర్ రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద స్థానికంగా పరిశీలన నిర్వహించారు. ఈ అండర్ బ్రిడ్జి వద్ద దీర్ఘకాలంగా కుంటలుగా నిలిచిపోయిన నీరు, దోమల పెంపకం, దుర్వాసనతో పాటు వాహనదారులకు తీవ్ర ఇబ్బంది కలిగిస్తున్న నేపథ్యంలో ఆయన స్వయంగా అక్కడికి చేరుకున్నారు. నీటి నిల్వలను చూసిన వెంటనే ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు మున్సిపల్ అధికారులు, రైల్వే అధికారులకు ఫోన్ చేసి తక్షణమే శుభ్రం చేయాలని ఆదేశాలు జారీ చేశారు. "ప్రజలు రోజూ ఈ మార్గంలో ప్రయాణిస్తారు. ఇలాంటి సమస్యలు ఎక్కడా ఉండకూడదు. వెంటనే నీటిని తొలగించి, శుభ్రం చేయండి" అని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నరసరావుపేటలో ఎక్కడా నీటి నిల్వలు, దోమల సమస్య ఉండకూడదు. ప్రజల ఆరోగ్యం, సౌకర్యం ముఖ్యం. ఈ



అండర్ బ్రిడ్జి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు రైల్వేతో సమన్వయం చేస్తామని తెలిపారు.

# రోశయ్య సేవలు ఎనలేనివి



**మాచర్ల ఇంచార్జ్ : 04 డిసెంబర్ (లక్ష్యం న్యూస్)**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు రాష్ట్ర మాజీ గవర్నర్ స్వర్గీయ శ్రీ కొణిజేటి రోశయ్య నాలుగో వర్ధంతి సందర్భంగా పట్టణంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా మాచర్ల మున్సిపల్ మాజీ చైర్మన్ పోలూరి నరసింహారావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో రోశయ్యది గొప్ప చరిత్ర ఉందన్నారు. వాసవి క్లబ్ రీజియన్ చైర్మన్ ఓరుగంటి చెన్నకేశవరావు మాట్లాడుతూ అసెంబ్లీలో 17 సార్లు ఆర్థిక బడ్జెట్ పెట్టిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ముఖ్యంగా పల్నాడు రైతంగం కోసం దుర్గి లో మిర్చి యార్డ్ నిర్మాణానికి నాది పలికిన మహానేత రోశయ్య అన్నారు. మున్సిపల్ కౌన్సిలర్ పోలా శ్రీనివాసరావు, వాసవి క్లబ్ మాచర్ల చెన్నకేశవ వ్యవస్థాపక అధ్యక్షులు తిరువీధివెంకటనాగేశ్వరరావు, సింగాల సుధాకర్ రెడ్డి, కంభంపాటి అమర్, చుందూరు సత్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా చైతన్యమే...
లక్ష్యం
తెలుగు దినపత్రిక
శుక్రవారం ,5-12-2025

# ప్రజా నిర్ణయంతోనే పట్టణ మాస్టర్ ప్లాన్ చేపట్టాలి:

## అన్నం సతీష్ ప్రభాకర్



**బాపట్ల నవంబర్ 04(లక్ష్యం న్యూస్)**
ప్రజా వ్యతిరేకతతో కాకుండా, ప్రజా నిర్ణయంతోనే పక్కన నూతన మాస్టర్ ప్లాన్ చేపట్టాలని భారతీయ జనతా పార్టీ జాతీయ కౌన్సిల్ సభ్యులు,మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ అన్నారు. నూతన మాస్టర్ ప్లాన్ విధానంపై మరో నెలరోజుల పాటు గడువు పెంచడంతోపాటు ప్రజలకు అవగాహన సదస్సులు కల్పించాలని పురపాలక సంఘ కమిషనర్ రఘునాథ్ రెడ్డికి వినతి పత్రంను తన వ్యక్తుల ద్వారా గురువారం అందజేయించారు. పట్టణభివృద్ధి ప్రణాళిక విభాగం ద్వారా డ్రాఫ్ట్ మాస్టర్ ప్లాన్, నూతన రోడ్ల ఏర్పాటు, రహదారుల విస్తరణ జోన్ల విధానంపై ఆశాస్త్రీయంగా, లోపా భూయిష్టంగా ప్రణాళిక సిద్ధం చేయడం సరైన విధానం కాదని, భవిష్యత్తులో బాపట్ల ప్రాంత ప్రజలకు నిర్మాణ అనుమతులు పై అసౌకర్యం కలగకుండా ప్రణాళిక బద్ధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నం సతీష్ అధికారులకు వివరించారు. బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ వారి నూతన డ్రాఫ్ట్ మాస్టర్ ప్లాన్ పరిశీలించిన తర్వాత బాపట్ల ప్రాంతంలో చిన్న,మధ్య తరగతికి చెందిన 2,3,లేదా నాలుగు సెంట్లు ఎన్నో తరాలుగా నివాసం ఉంటూ జీవనం సాగించు వారికి, నూతనంగా నిర్మాణాలు చేపట్టుటకు అనుమతులు లభించే విధంగా లేదన్నారు. ప్రస్తుతం ఉన్న రహదారులకు వినియోగం కాకుండా పక్కనే నూతన రహదారులు ప్రతిపదన చేయడం అనాలోచిత చర్య అని, అవసరానికి మించి ప్రస్తుత రహదారుల విస్తరణ ప్రతిపాదనలు చేయడం సహేతుకంగా లేదన్నారు. పట్టణ అభివృద్ధి ప్రణాళిక జోన్ల ఏర్పాటు తాకరారుగా ఉన్నదని సరైన ప్రతిపదిక కనిపించలేదని వివరించారు. ప్రస్తుతం ప్రకటించిన డ్రాఫ్ట్ ఆమోదం పొందితే ఈ ప్రాంత ప్రజలు తీవ్రంగా నష్టపోతారని, ప్రజలకు మరింత అవగాహన కల్పించి ప్రజల నిర్ణయం మేరకే నూతన డ్రాఫ్ట్ తయారు చేయాలన్నారు. ప్రధానంగా మాస్టర్ ప్లాన్ అభ్యంతర సేకరణ గడువు మరో 30 రోజులు పొడిగించి అన్ని వార్డులలో గ్రామ,వార్డు సచివాలయాలలో అవగాహన కల్పించే విధంగా మున్సిపల్ కమిషనర్,పట్టణ ప్రణాళిక అధికారి వారి నేతృత్వంలో గ్రామసభలు నిర్వహించాలని కోరారు. ఈ విషయంపై స్పందించిన కమిషనర్ రఘునాథరెడ్డి ఉన్నతాధికారులతో చర్చించి గడువు పెంచేందుకు కృషి చేస్తానని తెలిపారు.

# కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా ఇబ్బంది పడుతున్న వాహనదారులు మరియు రైతులు

## మాజీ ఎమ్మెల్యే సింహాద్రి..





**అవనిగడ్డ డిసెంబర్ 4 లక్ష్యం న్యూస్**
అవనిగడ్డ నియోజకవర్గం పరిధిలో పర్యటించిన అవనిగడ్డ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త, రాష్ట్ర రైతు విభాగం రీజనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ సింహాద్రి రమేష్ బాబు గారు మాట్లాడుతూ అనుకోకుండా వచ్చే ప్రకృతి విపత్తుల వల్ల పంట నష్టం జరగడం సాధారణమని కానీ అలాంటి విపత్కర పరిస్థితుల్లో రైతులు నష్టపోకుండా ఆదుకోవలసిన ప్రభుత్వం తేమ శాతం ఉంది అంటూ నిర్లక్ష్యంగా వ్యవహరించడం వలన ఇటీవల వచ్చిన దిత్వ తుఫాన్ కారణంగా వచ్చిన వర్షాలకు మిషన్ ద్వారా వరి కోతలు కోసి ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయకపోవడం వలన ధాన్యం తడిసి మొలకలు వచ్చిన పరిస్థితిలో రైతులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారని, అవనిగడ్డ నుంచి విజయవాడ మచిలీపట్నం భీమవరం ప్రధాని రహదారులపై మరియు గ్రామాలలో అనేక రహదారులపై ధాన్యం ఆరబెట్టడం వలన ట్రాఫిక్కు అంతరాయం కలిగి యాక్సిడెంట్లు అవుతున్నాయని, ప్రమాదాలు నివారించడానికి పోలీసులు వారి బాధ్యతగా రహదారులను ట్రాఫిక్ అంతరాయం లేకుండా చేయాలని రైతులను రహదారులపై ధాన్యాన్ని ఖాళీ చేయాలని చెప్తున్నారని, రైతులు కన్నీరు చూసి పోలీసులు కూడా ఏమీ చేయలేని పరిస్థితుల్లో ఉన్నారని, ఇలా రైతులు ప్రయాణికులు ప్రతి ఒక్కరు ఇబ్బంది పడడానికి కారణం, కూటమి ప్రభుత్వం రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడమేనని, ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం నిద్రలేచి తేమ శాతం ఉన్నా తడిసిన ధాన్యాన్ని అయినా కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని అన్నారు..ఈ కార్యక్రమంలో అవనిగడ్డ మాజీ సర్పంచ్ నలుకుర్తి పృథ్వీరాజ్ మరియు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ముఖ్య మంత్రి కొనిజెటి రోశయ్య గారి కి ఘన నివాళి.




**గుంటూరు సిటీ డిసెంబర్ 4(లక్ష్యం న్యూస్)**
గుంటూరు పట్టాభిపురం 35వ డివిజన్ కార్పొరేటర్ (సిటీ బస్సు బాబు) ఈరంటీ వరప్రసాద్ గారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన, తమిళనాడు రాష్ట్ర మాజీ గవర్నర్ & ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రివర్యులు కీ/శే/ శ్రీ కొణిజేటి రోశయ్య గారి 4వ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని రోశయ్య గారి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళు లర్పించిన గుంటూరు జిల్లా DCMS చైర్మన్ శ్రీ వడ్రాణం హరిబాబు గారు .

**హరిబాబు మాట్లాడుతూ:**
కొణిజేటి రోశయ్య గారి ప్రజాసేవా తపన, పరిపాలనా పటిమ, నిజాయితీ నాయకత్వం తెలుగు రాజకీయలకు ఒక ప్రత్యేక గుర్తింపు. ఎన్నో కీలక పదవుల్లో ఉన్నా, ఆయన వినయం, నిష్పక్షపాత ధోరణి, ప్రజల పట్ల ఉన్న నిబద్ధత ఎప్పటికీ మరపురాని ఆదర్శాలు.ఆయన పాలనలో ఏర్పడిన శాంతి, శ్రేయస్సు ప్రజల హృదయాలలో నిలిచిపోయాయి. సమాజానికి తనదైన శైలిలో చేసిన సేవలు నేటి తరానికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నాయి.ఆ మహానేతకు వినమ్ర నివాళి..ఆయన స్ఫూర్తికి శతశత నమస్కారాలు.

# ప్రతి మహిళకు 16 రకాల ఉచిత టెస్టులు

## చిలకలూరిపేటలో 'సఖి సురక్ష' ప్రారంభం



**చిలకలూరిపేట డిసెంబర్ 4 లక్ష్యం న్యూస్**
పట్టణంలోని డ్వాక్రా గ్రూపుల్లోని 35 ఏళ్లు నిండిన మహిళల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం అండగా నిలిచింది.ఇందులో భాగంగా, ప్రతి మహిళకు 16 రకాల వైద్య పరీక్షలు ఉచితంగా అందిస్తున్నట్లు మున్సిపల్ ఛైర్మన్ రఫానీ తెలిపారు.ఈ కార్యక్రమాన్ని 'సఖి సురక్ష' పేరుతో గురువారం చిలకలూరిపేటలో ప్రారంభించారు. పరీక్షలు చేయించుకున్న మహిళలకు ఆయుష్మాన్ భారత్ కార్డులు మరియు వైద్య రిపోర్టులు వాట్సప్ ద్వారా అందజేస్తామని సిబ్బంది పేర్కొన్నారు.

# విద్య పథకాలను వివరించాలి - డి ఇ ఓ




**టంగుటూరు డిసెంబర్ 4 (లక్ష్యం న్యూస్)**
విద్యోన్నతికై ప్రభుత్వం అందిస్తున్న పథకాలను పాఠశాల ప్రగతిని విద్యలో ఉన్న పురోగతిని విద్యార్థుల తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు వివరించాల్సిన ఆవశ్యకత ఉందని జిల్లా విద్యాశాఖ అధికారి అత్తోట కిరణ్ కుమార్ అన్నారు. శుక్రవారం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోయే మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగును పురస్కరించుకొని గురువారం టంగుటూరు మండలం కొనిజేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను పరిశీలించారు. వంటగది పరిశుభ్రత ప్రమాణాలను, మధ్యాహ్న భోజన పథకం వంటకాలు స్వయంగా రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులతో మాట్లాడుతూ తరగతి గదిని శుభ్రంగా ఉంచుకోవాలని, ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను శ్రద్ధగా వినాలనీ, మంచి క్రమశిక్షణతో నడుచుకోవాలని సూచించారు. డి ఇ ఓ వెంట మండల విద్యాశాఖ అధికారులు ఆనందరావు తన్నీరు బాలాజీ ప్రధానోపాధ్యాయులు చల్ల బ్రహ్మయ్య ఉపాధ్యాయులు, ఇంకా మద్రిబోయిన శ్రీనివాస్ సి ఆర్ పిలు, శ్రీనివాస్ హరిబాబు తదితరులు ఉన్నారు

# కొణిజేటి రోశయ్య కు ఘన నివాళులర్పించిన

## ఉడత మహేష్ కుమార్!




**గుంటూరు (లక్ష్యం న్యూస్):**
గుంటూరు జిల్లా వాసవి సేవా సమితుల సమాఖ్య కన్వీనర్ ఉడత మహేష్ కుమార్ కొణిజేటి రోశయ్య నాలుగో వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం హిందూ కాలేజీ సమీపంలో ఉన్న రోశయ్య విగ్రహానికి పూలమాల వేసి ఆయన మాట్లాడుతూ రాజకీయ, దురంధరుడు, బహుముఖప్రజ్ఞశీలి, మాజీ ముఖ్యమంత్రి మాజీ గవర్నర్ కీర్తిశేషులు కొణిజేటి రోశయ్య అందించిన సేవలు రాష్ట్రానికి ఎంతో దోహదం చేయడమే కాకుండా, 17సార్లు రాష్ట్రబడ్జెట్ ను ప్రవేశపెట్టిన ఘనతను ఆయన సొంతం చేసుకున్నారని కొనియాడారు . ఈ కార్యక్రమములో భారతీయ జనతా పార్టీ గుంటూరు జిల్లా అధ్యక్షులు చెరుకూరు తిరుపతిరావు., వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం చైర్మన్ నిడమానూరి సురేష్ , డి ఎల్ కన్స్ట్రక్షన్ అధినేత డి సురేష్ బాబు., అమరావతి వాసవి అన్న పూర్ణ సత్రం చైర్మన్ తడవర్తి రాంబాబు, బిజెపి రాష్ట్ర నాయకులు కొత్తూరు వెంకట సుబ్బారావు., మరియు రాష్ట్ర నాయకులు నేరెళ్ల మాధవరావు., వాసవి సేవా సమితుల సమాఖ్య పూర్వాధ్యక్షులు డి నరసింహారావు కే రాధాకృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువయ్యేందుకు డివిజన్ అభివృద్ధి కార్యాలయాలు ఏర్పాటు

## :కలెక్టర్ వినోద్




**బాపట్ల నవంబర్ 04(లక్ష్యం న్యూస్)**
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువయ్యేందుకు డివిజన్ అభివృద్ధి అధికారి కార్యాలయాలను ఏర్పాటు చేయడమైనదని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. గురువారం, బాపట్లలోని శీలం వారి పాలెంలో డివిజనల్ అభివృద్ధి అధికారి కార్యాలయ ప్రారంభోత్సవానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై, శాస్త్రోక్తరీతిలో వేద పండితుల మంత్రోత్సవాలతో డివిజన్ అభివృద్ధి అధికారి కార్యాలయమును మరియు సమావేశ మందిరమును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,చిత్తూరు జిల్లా నుండి రాష్ట్ర వ్యాప్తంగా 77 డివిజనల్ అభివృద్ధి అధికారి కార్యాలయాలను వర్చువల్ విధానం ద్వారా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి సంస్థ మరియు అటవీ శాఖ మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ప్రారంభించారని ఆయన తెలిపారు. అనంతరం డివిజన్ అభివృద్ధి అధికారి కార్యాలయ సమావేశ మందిరంలో సంబంధిత కార్యక్రమాన్ని ఆయన అధికారులతో ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు. బాపట్ల,డివిజన్ అభివృద్ధి అధికారి కార్యాలయమును జిల్లా పరిషత్ సాధారణ నిధులు 10% సెక్టోరియల్ నుండి 15.15 లక్షలతో కార్యాలయం, సమావేశ మందిరం, మరుగుదొడ్లను నవీకరించినందుకు ఖర్చు చేయడమైనది ఆయన తెలిపారు. కార్యాలయ ఏర్పాటు ద్వారా గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో సంక్షేమ పథకాల అమలుపై నిత్యం పర్యవేక్షణ చేయడానికి ఈ కార్యాలయాలు కీలక కేంద్రాలుగా నిలుస్తాయని ఆయన అన్నారు.అభివృద్ధి పనుల పర్యవేక్షణ మరింత సమర్థవంతంగా జరుగుతుందని, ప్రజలు ఎదుర్కొనే సమస్యలను తక్షణమే పరిష్కరించడానికి ఇది దోహదపడుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గుంటూరు పంచాయతీరాజ్ సహాయ సంచాలకులు పి జనార్దన్ రావు, బాపట్ల డివిజన్ అభివృద్ధి అధికారి సిహెచ్ విజయలక్ష్మి, వీడి డ్వామా విజయలక్ష్మి, జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, బాపట్ల రెవెన్యూ డివిజన్ అధికారి గ్లోరియా, ఎమ్మార్వో సలీమా, బాపట్ల ఎంపీడీవో బాబురావు మరియు తదితరులు పాల్గొన్నారు.

# పేట పట్టణంలో మెగా పేరెంట్స్ డే

## ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పర్యటనను విజయవంతం చేద్దాం మండలనేని చరణ్ తేజ



**చిలకలూరిపేట డిసెంబర్ 4 లక్ష్యం న్యూస్**
జనసేన పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఈరోజు చిలకలూరిపేట పట్టణంలో పర్యటించనున్నారు. 'మెగా పేరెంట్స్ మీటింగ్ మెగా 3.0' కార్యక్రమంలో భాగంగా, స్థానిక శారద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించనున్న 'మెగా పేరెంట్స్ డే' కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరవుతారు.ఈ సందర్భంగా, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు ఘన స్వాగతం పలికేందుకు జనసేన, కూటమి శ్రేణులు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. కూటమి నాయకులతో కలిసి కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం మండేనని చరణ్ తేజ జనసేన పార్టీ నియోజకవర్గ యువ నాయకులు, మండలనేని చరణ్ తేజ మాట్లాడుతూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత పవన్ కళ్యాణ్ రావడం మాకు చాలా సంతోషకరం. విద్యారంగంలో తల్లిదండ్రుల భాగస్వామ్యం ఎంత ముఖ్యమో చెప్పే ఈ 'మెగా పేరెంట్స్ డే' కార్యక్రమాన్ని జనసేన, తెలుగుదేశం, బీజేపీ కూటమి నాయకులందరం కలిసికట్టుగా, విజయవంతం చేద్దాం. యువత, విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత మనపై ఉంది," అని ఆయన పేర్కొన్నారు.మండలనేని చరణ్ తేజ నేతృత్వంలో ఈ కార్యక్రమం ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న జనసేన, కూటమి నాయకులు, కార్యకర్తలు పవన్ కళ్యాణ్ పర్యటన విజయవంతంపై పూర్తి విశ్వాసం వ్యక్తం చేశారు.

# బాల్ వివాహ్ ముక్త భారత్





**నరసరావుపేట డిసెంబర్ 04 (లక్ష్యం న్యూస్)::**
పల్నాడు జిల్లా, జిల్లా మహిళా శిశు సంక్షేమ సాధికారత అధికారిణి వారి అధ్వర్యములో బాల్ వివాహ్ ముక్త భారత్ కార్యక్రమము నరసరావుపేట జిల్లా బాలల పరిరక్షణ విభాగము కార్యాలయములో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగము అధికారి మాట్లాడుతూ బాల్య వివాహం వల్ల కలిగే దుష్పరిణామాలు బాల్య వివాహాల నిషేధ చట్టం (PCMA) 2006.చట్టం ప్రకారం వివాహ వయస్సు అమ్మాయికి 18, అబ్బాయికి 21 ఏళ్ళుగా నిర్ణయించారని బాల్య వివాహాలను ప్రోత్సహించినా, వివాహానికి హాజరైనా రెండేళ్ళు జైలు శిక్షతో పాటు జరిమానా విధిస్తారు. బాల్య వివాహము జరుగుతున్నది అన్న సమాచారము తెలిసినయడల గ్రామ స్థాయిలో గ్రామ కార్యదర్శి గ్రామ రెవిన్యూ అధికారి మండల స్థాయిలో సి.డి.పి.ఓ, తహసీల్దారు మరియు ఐ.సి.డి.ఎస్. సూపర్వైజర్ డివిజినల్ స్థాయి లో ఆర్.డి.ఓ. లేదా సబ్ కలెక్టర్ జిల్లా మొత్తానికి జిల్లా కలెక్టర్ వారికి సమాచారము తెలియచేయాలని, బాల్య వివాహాలను అరికట్టాలని తెలిపారు. పల్నాడు జిల్లాని బాల్య వివాహ రహిత జిల్లా గా చేయాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట మెడికల్ డిపార్ట్మెంట్. డాక్టర్ నజీర్, పోలీస్ డిపార్ట్మెంట్ మహిళా పోలీస్ దిశ సి.ఐ. సుభాషిని, డి సి పి యూనిట్ శౌరి రాజు, సంతోషి కుమారి, కృష్ణ రెడ్డి, ప్రశాంతి, శైలజ, ప్రశాంత్, శ్రీనివాసరావు, జయరాజు, నాయనమ్మ, రామకృష్ణ, విజయ్, డి.ఆర్.డి.ఎ. మిషన్ శక్తి కోఆర్డినేటర్, బాలల పరిరక్షణ విభాగము, ఐ.సి.డి.యస్ నరసరావుపేట సి.డి.పి.వొ కాంత కుమారి, సూపర్వైజర్ గౌసియా, న్యూ ఎడ్యుకేషనల్ అండ్ ఎకనామిక్ డెవలప్మెంట్ సొసైటీ (నీడ్స్) యన్.జి.వొ డైరెక్టర్ కే.ప్రేమానందం, కోఆర్డినేటర్ రవికుమార్, కమ్యూనిటీ సోషల్ వర్కర్ ప్రేమ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# నూతన ప్రాజెక్టుల నిర్మాణంతో జిల్లా అభివృద్ధి చెందుతుంది: కలెక్టర్ వినోద్ కుమార్

**బాపట్ల నవంబర్ 04(లక్ష్యం న్యూస్)**

బాపట్ల జిల్లాలో రూ.3,191 కోట్లతో జరుగుతున్న ప్రాజెక్టుల నిర్మాణం జిల్లాను వేగంగా అభివృద్ధిలోకి తీసుకువెళ్తుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తెలిపారు. వివిధ ప్రాజెక్టుల నిర్మాణ పనులపై సంబంధిత అధికారులతో బుధవారం స్థానిక కలెక్టరేట్ న్యూ విసి హాల్లో హైబ్రిడ్ మోడ్ లో ఆయన సమావేశం నిర్వహించారు. పనుల పురోగతిపై సుదీర్ఘంగా సమక్షించారు. బాపట్ల జిల్లాలో చేపట్టిన పనులను అధికారులు వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. బాపట్ల జిల్లా రాష్ట్ర రాజధానికి సమీపంలో ఉన్నందున ఈ ప్రాజెక్టుల నిర్మాణం ద్వారా పర్యాటకంగానూ నూతన ఒరవడి సంతరించుకోనుందన్నారు. బాపట్లలో 9 ప్రాజెక్టులు నిర్మాణం జరుగుతున్నట్లు వివరించారు. వీటిని త్వరగా పూర్తిచేస్తే అభివృద్ధితోపాటు పర్యాటక రంగంగా బాపట్ల జిల్లా విరాజిల్లుతుందన్నారు. వాటి పురోగతిపై ఎప్పటికప్పుడు నివేదిక పంపాలని అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనులలో జాప్యం లేకుండా చూడాలని, సమస్యలు వస్తే తక్షణమే నా దృష్టికి తీసుకురావాలన్నారు. 167-ఎ వాడరేవు నుంచి పిడుగురాళ్ల వరకు రూ.796.93కోట్లతో నిర్మిస్తున్న జాతీయ రహదారి పనులు నాణ్యతతో చేపట్టాలన్నారు. వాగులుంటే వాటికి చప్టాలు నిర్మించాలని, రైల్వే ఓవర్ బ్రిడ్జి త్వరగా పూర్తి చేయాలన్నారు. బెంగళూరు-కడప-విజయవాడ జాతీయ రహదారి 544-జి నిర్మాణ పనులు రూ.458.65 కోట్లతో జరుగుతున్నాయన్నారు. బాపట్ల



జిల్లాను తాకుతూ రహదారి వెళ్తుందన్నారు. నాణ్యతతో పనులు చేయాలని సూచించారు. రూ.1,700.2 కోట్లతో నిర్మిస్తున్న గుంటూరు- నిజాంపట్నం జాతీయ రహదారి పనులు వడివడిగా సాగాలన్నారు. రూ.9.75 కోట్లతో చేపట్టిన రేపల్లె-నిజాంపట్నం రాష్ట్రీయ రహదారి నిర్మాణంలో జాప్యం ఉండరాదన్నారు. అలాగే రూ.8.91 కోట్లతో 4.6 కిలోమీటర్ల మేర నిడుబ్రోలు-చందోలు రాష్ట్రీయ రహదారి విస్తరణ పనులు మార్చిలోగా పూర్తి చేయాలన్నారు. నిజాంపట్నం ఫిషింగ్ హార్బర్ రూ.88.08 కోట్లతో చేపట్టిన పనులు గడువులోగా పూర్తి చేయాలని కలెక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. జట్టి నిర్మాణం త్వరగా జరిగితే మత్స్యకారులకు ఎంతో ప్రయోజనం ఉంటుందన్నారు. ఇంటిగ్రేటెడ్ ఆక్వా పార్కు 108.36 ఎకరాలు కేటాయించగా, ప్రస్తుతం 84.4 ఎకరాలలో నిర్మాణానికి భూమి చదునుతో సిద్ధం చేస్తున్నామన్నారు.స్వదేశీ దర్శన్ పేరుతో రూ.97.52 కోట్లతో పర్యాటక రంగం అభివృద్ధికి పనులు మొదలయ్యాయని కలెక్టర్ చెప్పారు. ఇందులో భాగంగా ఆదర్శనగర్ కాల్వలో హౌస్ బోట్ ప్రాజెక్ట్ ను సూర్యలంక వద్ద ఏర్పాటు చేయాలన్నారు. మరో రెండు ఎకరాల భూమిని పరిశీలించాలని ఆర్డీవో ను ఆదేశించారు. హరిత రిసార్ట్స్ వద్ద రూ.7.50 కోట్ల నిధులతో అధునాతన హంగులతో అభివృద్ధి పనులు చేపట్టాలన్నారు. స్విమ్మింగ్ పూల్, 10 కాటేజీల పనులు త్వర త్వరగా ముగించాలన్నారు. చీరాలలోని 50 పడకల ఆసుపత్రికి రూ.23.75 కోట్లతో క్రిటికల్ కేర్ బ్లాక్ నిర్మాణ పనులు నాణ్యతతో చేపట్టాలన్నారు. చీరాల ఏరియా ఆసుపత్రికి మంజూరైన రూ.4 లక్షల నిధులతో ఇంటిగ్రేటెడ్ ల్యాబ్ నిర్మాణం త్వరగా పూర్తి చేయాలన్నారు. ఇలా ప్రారంభమైన పలు ప్రాజెక్టులతో జిల్లా అభివృద్ధి పథంలో నడుస్తుందని కలెక్టర్ వివరించారు. ఎంతో ప్రయోజనకరమైన ఈ ప్రాజెక్టులు త్వరగా పూర్తి చేయాలని, అభివృద్ధికి సహకరించాలని అధికారులకు ఆయన పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో మత్స్యశాఖ డిడి గాలి దేవుడు, వైద్య ఆరోగ్యశాఖ అధికారి విజయమ్మ, ఆర్ అండ్ బి డి అరుణ కుమారి, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సంఘసంస్కర్త ఉన్నవ లక్ష్మీనారాయణ జయంతి వేడుకలు



**చిలకలూరిపేట డిసెంబర్ 4 లక్ష్యం న్యూస్**

పట్టణంలోని శాఖా గ్రంథాలయంలో గురువారం గ్రంథాలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో సంఘ సంస్కర్త ఉన్నవ లక్ష్మీనారాయణ జయంతి కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా గ్రంథాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు తేళ్ల సుబ్బారావు హాజరయ్యారు. కార్యదర్శి డా.దార్ల బుజ్జిబాబు అధ్యక్షతన జరిగిన ఈ సభలో పలువురు మాట్లాడుతూ సంఘ సంస్కర్తగా లక్ష్మీనారాయణ చేసిన సేవలు వివరించారు. వీరు రాసిన మాలపల్లి నవల పై సాహితీ విమర్శకులు డా. పి వి సుబ్బారావు మాట్లాడారు. తొలుత ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది మాదాసు భాను ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ యం.రాధాకృష్ణ, ధూళిపాళ వెంకట్రావు, డా.చుక్క విన్సెంట్ పాల్, సిద్ధాంతి కరిముల్లా, వేముల శ్రీనివాసరావు, పాఠకులు తదితరులున్నారు.

# ప్రజలకు మరింత చేరువయ్యేలా పంచాయతీరాజ్ వ్యవస్థ



**గుంటూరు, డిసెంబరు 4(లక్ష్యం న్యూస్)**

ప్రజలకు మరింత చేరువయ్యేలా పంచాయతీరాజ్ వ్యవస్థను తీసుకురావడం జరుగుతుందని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. "రాష్ట్రంలో 70 శాతం గ్రామాలే ఉన్నాయి. గ్రామీణ ప్రజానీకానికి పాలనా పరంగా సులభంగా, సత్వరంగా సేవలందించాలనేది ప్రధానం. ప్రభుత్వం అందించే సంక్షేమంతో పాటు, అభివృద్ధిని గ్రామీణ ప్రజలకు పారదర్శకంగా అందించడానికి డివిజనల్ డవలప్మెంట్ (డీడీఓ) కార్యాలయాలు వారధిలా పని చేస్తాయ'ని ఉప ముఖ్యమంత్రి అన్నారు.ఒకేసారి రాష్ట్రంలో 77 డీడీఓ కార్యాలయాలను ప్రారంభించడం శుభ సంకేతమని తెలిపారు. పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేసేలా, నూతన మార్పులతో జీవో నంబరు 57, 58ను అనుసరించి రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 77 డీడీఓ కార్యాలయాలను వర్చువల్ పద్ధతిలో ఉప ముఖ్యమంత్రి చిత్తూరు నుంచి గురువారం ప్రారంభించారు. గుంటూరు నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ టి. క్రిస్టినా, జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, రాష్ట్ర పంచాయతీరాజ్ ఆదనపు కమిషనర్ నాగార్జున హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ టి. క్రిస్టినా మాట్లాడుతూ డి.డి.ఓ కార్యాలయం ఏర్పాటు ముదావహం అన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డి.డి.ఓ కార్యాలయాల్లో ఏర్పాటు వలన పరిపాలన సౌలభ్యం లభిస్తుందన్నారు. పరిపాలన వికేంద్రీకరణ జరుగుతుందని దస్త్రాలు త్వరితగతిన పరిష్కారం కావడానికి అవకాశంకలుగుతుందనిపేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వి.జ్యోతి బసు, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ టి. విజయ లక్ష్మి, జిల్లా పంచాయతీ అధికారి బి.వి. నాగ సాయి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# లంచం తీసుకుంటూ ఏసిబికి పట్టుపడ్డ కారంపూడి విద్యుత్ శాఖ ఏఈ కె. పెద్దమస్తాన్

## రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న ఏసిబి అడిషనల్ ఎస్పీ మహీందర్ మరియు బృందం



**డిసెంబర్ 4 : కారంపూడి (లక్ష్యం న్యూస్)**

కారంపూడికి చెందిన వలి ఇంజనీరింగ్ వర్క్స్ షాపుకు సంబంధించి కేటగిరీ 3 మీటర్ కోసం మూడు నెలల నుండి తిప్పుతూ కరెంటు మీటర్ ఇవ్వకుండా విద్యుత్ శాఖ అధికారులు ఇబ్బంది పెడుతున్నారు అంతేకాకుండా మీటర్ ఇవ్వడానికి డబ్బులు కూడా డిమాండ్ చేయడంతో బాధితుడు మస్తాన్ వలి ఏసిబి అధికారులను ఆశ్రాయించాడు. గురువారం ఏసిబి అడిషనల్ ఎస్పీ మహీందర్ నెత్రుత్వంలో బృందం మధ్యాహ్నం రెండు గంటల సమయంలో కారంపూడి విద్యుత్ శాఖ కార్యాలయం పై దాడి చేసి 25 వేలు లంచం తీసుకుంటున్న కారంపూడి మండల విద్యుత్ శాఖ ఏఈ కె. పెద్ద మస్తాన్ ను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకోవడం జరిగిందని అడిషనల్ ఎస్పీ మహీందర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టుపడ్డ ఏఈ గతంలో రాజుపాలెం, మాచవరం మండలలలో పనిచేసారాని ఎవరైనా లంచం అడిగితే బాధితులు 1064 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం అందించవచ్చని ఏఎస్పీ తెలిపారు. ఈ దాడిలో ఏసిబి సిఐ లు నాగరాజు, మన్మధరావు, ఎస్ఐ లు సతీష్ బాబు, సుబ్బారావు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# చంద్రబాబు పంచసూత్రాలు సాగుకు పంచ ప్రాణాలు : ప్రత్తిపాటి

- రైతాంగాన్ని, వ్యవసాయాన్ని ఆదుకున్నానని జగన్ చెప్పడం.. దుక్కి దున్నకుండా విత్తు నాటకుండానే పంటలు పండుతాయన్నట్టుంది
- అసెంబ్లీకి వచ్చి మాట్లాడితే.. తన మాటల్లోని నిజం.. రైతాంగానికి తాను చేసిన ద్రోహం జగన్ కు బోధపడుతుంది

**చిలకలూరిపేట డిసెంబర్ 4 లక్ష్యం న్యూస్**

వ్యవసాయ రంగంపై జగన్ విమర్శలు అర్ధసత్యాలు.. అసత్యాలమయం. నోరు విప్పిన ప్రతిసారి అబద్ధాలు, తాను అపూర్వ సహోదరులమని జగన్ నిరూపిస్తున్నారు. మీడియా సమావేశాల్లో కాకుండా అసెంబ్లీకి వచ్చి మాట్లాడితే.. ఐదేళ్ళలో తాను రైతులకు చేసిన మోసం, ద్రోహం జగన్ కు బోధపడుతుంది. 2019-24 మధ్యకాలంలో రాష్ట్రంలో సాగు సతికిలపడేలా చేసి. రైతుమెడకు ఉరి వేయడమే వైసీపీ ప్రభుత్వం సాధించిన రైతు సంక్షేమం. రైతాంగాన్ని.. వ్యవసాయాన్ని తానే ఆదుకున్నానన్న జగన్ వ్యాఖ్యలు.... దుక్కిదున్నకుండా... విత్తనం వేయకుండానే పంటలు పండు తాయి అన్నంత విడ్డూరంగా ఉన్నాయి. రైతులు గురించి మాట్లాడిన ప్రతిసారి తన హాయాంలో రాష్ట్రం జాతీయస్థాయిలో రైతు ఆత్మహత్యల్లో ఎందుకు అగ్రస్థానంలో నిలిచిందన్న దానిపై ఎందుకు మాట్లాడటం లేదో జగనే చెప్పాలి. జగన్ వంచనతో నీరుగారిపోయి.. కష్ట కాలంలో ఉన్న రైతులకు కూటమిప్రభుత్వం అండగా నిలిచింది. అన్నదాతాసుఖీభవ సాయంతో సాగుకు చేయూతనిచ్చింది. 2019-24 మధ్య 10.22 శాతంగా ఉన్న వ్యవసాయ వృద్ధిరేటును .. చంద్రబాబు తన రైతు సంక్షేమ విధానాలతో 15.40 శాతానికి చేర్చారు.

**చంద్రబాబు పంచసూత్రాలు.... సాగుకు పంచ ప్రాణాలు.**

తక్కువ శ్రమ, పెట్టుబడితో ఎక్కువ ప్రయోజనాలు పొందటమే సరికొత్త సేద్యమనే నిజాన్ని రైతులు గ్రహించాలి, ఆ దిశగా వారి ఆలోచనలు కూడా మారాలి. రైతుల్ని రాజులను చేయాలన్న చంద్రబాబు ఆలోచన నిజం కావాలంటే ప్రతిరైతు పంచసూత్రాలపై అవగాహన పెంచుకొని ఆచరణలో పెట్టాలి. అన్ని రంగాలకు ధీటుగా వ్యవసాయం నిలవాలి అన్న గొప్ప ఆకాంక్షతోనే ముఖ్యమంత్రి చంద్రబాబు ఐదు నూతన విధానాలను రైతులకు పరిచయం చేశారు. వ్యవసాయాధారిత రాష్ట్రం



ఆస్తిత్వాన్ని కోల్పోకూడదన్న లక్ష్యంతోనే ప్రభుత్వం సాగుపద్ధతుల మార్పుదిశగా రైతాంగాన్ని సమాయత్తం చేస్తోంది. పండించిన పంటను వినూత్న విధానాలతో మార్కెటింగ్ చేసుకోవడంపై రైతులు ప్రత్యేక దృష్టి పెట్టాలి. దళారులు, వ్యాపారుల ప్రమేయం లేని వినియోగదారుల అనుసంధానంతోనే రైతుకు నిజమైన మనుగడ. ప్రభుత్వ ఆలోచనలు, ఆర్థిక ఆసరా, సాంకేతికతతో అద్భుతాలు చేయగలమని ఆంధ్రప్రదేశ్ రైతులు నిరూపించాలి. 2047 నాటికి రాష్ట్ర జీడీపీలో వ్యవసాయరంగమే ప్రధాన వాటాదారు కావాలి. " అని మాజీమంత్రి ప్రత్తిపాటి ఒక ప్రకటనలో తెలిపారు.

# కోటి రూపాయల పైగా విలువచేసే వెండి మండపాన్ని సుబ్రహ్మణ్యేశ్వరునికి అందజేసిన RVR చౌదరి.





**మోపిదేవి డిసెంబర్ 4 లక్ష్యం న్యూస్**

మోపిదేవిలో భక్తుల చేత విశేష పూజలు అందుకుంటున్న శ్రీవల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవస్థానానికి RVR గ్రూప్ అధినేత, RVR డిజిటల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ చైర్మన్ రావి వీర రాఘవ చౌదరి దేవస్థానానికి కోటి రూపాయల పైగా విలువచేసే వెండి మండపాన్ని దేవస్థానానికి అందజేశారు. గర్భాలయంలోని శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారికి ఒక కోటి ఒక లక్ష యాభై మూడు వేల ఏడు వందల నలభై రెండు రూపాయల విలువ చేసే 48 కేజీల 895 గ్రాములు బరువుగల వెండి మండపాన్ని గురువారం ఉదయం డిప్యూటీ కమిషనర్ దాసరి శ్రీ రామవరప్రసాదరావుకు రావి వీర రాఘవ చౌదరి, సౌభాగ్య లక్ష్మి దంపతులు అందజేశారు. రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర, అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, స్వచ్ఛ ఆంధ్ర మిషన్ కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిల చేతుల మీదుగా ఆలయ ఆవరణలో మండపాన్ని లాంఛనంగా దాసరి శ్రీరామవరప్రసాదరావుకు అందజేశారు. ఆలయ ప్రధాన అర్చకులు బుద్దు పవన్ కుమార్ శర్మ, ముఖ్య అర్చక బుద్దు సతీష్ శర్మ లు వెండి మండపాన్ని శ్రీ స్వామివారికి అలంకరించి, దాత కుటుంబ సభ్యులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి రవీంద్ర, ఎమ్మెల్యే బుద్ధప్రసాద్, కొనకళ్ళ నారాయణ, పట్టాభి లు స్వామివారిని దర్శించుకుని, మండప దాత RVR చౌదరికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, మీడియాతో మాట్లాడారు.

# నూతన రైతు సేవా కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే







**అవనిగడ్డ డిసెంబర్ 4 లక్ష్యం న్యూస్**

అవనిగడ్డలో నూతన రైతు సేవా కేంద్రాన్ని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ప్రారంభించారు. స్థానిక రెవెన్యూ హాల్ ఎదురుగా రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు రూ.23.94 లక్షలు, గ్రామ పంచాయతీ నిధులు రూ.4లక్షలు కలిపి ఈ భవనాన్ని నిర్మించారు. ఈ సందర్భంగా నూతన కార్యాలయంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ, తేమ శాతం పరీక్షను, వ్యవసాయ విజ్ఞాన పుస్తక ప్రదర్శనను, రైతుల కోసం సిద్ధం చేసిన గోనె సంచులను ఎమ్మెల్యే పరిశీలించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, ఎంపీపీ తుంగల సుమతి, పీఏసీఎస్ చైర్మన్ యలవర్తి నాగ మునేశ్వరరావు (చిన్నా), తహసీల్దార్ కే.నాగమల్లేశ్వర రావు, వైస్ ఎంపీపీ పులిగడ్డ పిచ్చేశ్వరరావు, మండల కో-ఆప్షన్ సభ్యులు షేక్ నజీర్ బాషా, పంచాయతీరాజ్ శాఖ డీఈఈ పగడాల సురేష్ బాబు, ఏఈ బ్రహ్మానందబాబు, ఏడీఏ జయప్రద, ఏఓ శుభ హారిక, మురళీకృష్ణ, ఆయా శాఖల సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



# ధ్యానం తో ఆరోగ్యం ఆత్మజ్ఞానం.

**కర్లపాలెం డిసెంబర్ 4 లక్ష్యం న్యూస్.**

ధ్యానంతో ఆరోగ్యం ఆత్మజ్ఞానం కలుగుతుందని వెంగళాయపాలెం ధ్యాన మాస్టర్ బండ్లమూడి వెంకటేశ్వరరావు అన్నారు.కర్లపాలెం పంచాయతీ లోని గణపవరం రోడ్డులోని గురువాణి ధ్యాన కేంద్రంలో పౌర్ణమి ధ్యానం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ క్రమం తప్పకుండా పిరమిడ్ కింద ధ్యానం చేయడం వల్ల మూడింతలు అధిక శక్తి కలుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు కూనం చంద్రశేఖర్, లీలాకుమారి తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత





**మాచర్ల ఇంచార్జ్: 04 డిసెంబర్ (లక్ష్యం న్యూస్)**

నెహ్రూనగర్ స్థానిక టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి లబ్ధిదారులకు గురువారం ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేశారు. 46 మంది లబ్ధిదారులకు రూ. 38 లక్షల, 70 వేలు విలువ చేసే నగదు చెక్కులను ఆయన అందజేశారు ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# డిసెంబర్ 13న జాతీయ లోక్ అదాలత్-జిల్లా న్యాయమూర్తి పి. శ్రీనివాసరావు



**నందిగామ డిసెంబర్ 4 లక్ష్యం న్యూస్**

రాజీ మార్గమే రాజ మార్గం, సమయం, ధనం ఆదా చేసుకోండి జిల్లా న్యాయమూర్తి పి. శ్రీనివాసరావు నందిగామ కోర్టులో విలేకరులతో సమావేశం నిర్వహించారు. ది:13/ 12/ 2025 తేదీ శనివారం జరగబోయే జాతీయ మెగా లోక్ అదాలత్ లను ఇరు వర్గాల కక్షిదారులు సద్వినియోగం



చేసుకోవాలని నందిగామ మండల్ లీగల్ సర్వీస్ కమిటీ చైర్మన్ మరియు 16వ అదనపు జిల్లా జడ్జి పి. శ్రీనివాసరావు పేర్కొన్నారు. విలేకరుల సమావేశంలో న్యాయమూర్తి మాట్లాడుతూ సమయం, ధనం ఆదా చేసుకుని రాజీ మార్గమే రాజ మార్గమని అనే నినాదంతో న్యాయ వ్యవస్థలో పేరుకుపోయిన కేసులు యొక్క సత్వర పరిష్కారం కొరకు సుప్రీంకోర్టు, హైకోర్టు వారి ఉత్తర్వులు మేరకు ఈ కార్యక్రమాన్ని మా 4 కోర్టుల పరిధిలో ఏర్పాటు చేయటం జరుగుతోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇరు వర్గాల కక్షిదారులు సమన్వయంతో ఆలోచించుకొని రాజీ చేసుకుంటే ఇది వర్గాల మధ్య స్నేహపూరిత సహకారం తో కలసి మెలసి సంతోషంగా ఉంటారని, ఇది వర్గాలకు సమయం, డబ్బు, ఆదా అవుతుందని, ఈ లోక్ అదాలత్ రాజీ చేసుకుంటే ఇరువర్గాల కక్షిదారులకు చాలా ఉపయోగమని, భవిష్యత్తులో ఎటువంటి ఇబ్బందులు ఉండవని, ఈ లోక్ అదాలత్ లో రాజీ పడదగిన కేసులు, ఫ్యామిలీ కేసులు, ప్రమాద బీమా కేసులు, చెక్ బౌన్స్ కేసులు, సివిల్ కేసులు మొదలైన కేసులు రాజీ పరిష్కారం చేసుకొని ఇరు వర్గాల కక్షిదారులు సంతోషంగా ఉండవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అద్దంకి మణి బాబు, సీనియర్ న్యాయవాదులు దర్శి అర్జున్, మట్ట ప్రసాద్, కొమ్మినేని మౌళేశ్వరరావు, పి.కృష్ణ ప్రసాద్ ఎం ఎల్ ఎస్ సి స్టాప్ గంగా జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# కనిపించే దైవం చంద్రబాబు



**గుంటూరు డిసెంబర్ 4 (లక్ష్యం న్యూస్)**

దివ్యాంగులకు ఏడు వరాలు ప్రసాదించిన సీఎం చంద్రబాబు, కనిపించే దేవుడని రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు ,రాష్ట్ర విభిన్న ప్రతిభావంతుల కార్పొరేషన్ చైర్మన్ నారాయణస్వామి అన్నారు. గురువారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో దివ్యాంగులతో కలిసి సీఎం చంద్రబాబు ఫ్లెక్సీ బ్యానర్ కు పాలాభిషేకం నిర్వహించారు. బ్లైండ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు రవీంద్ర, జిల్లా దివ్యాంగుల ఆదరణ సమితి అధ్యక్షులు శివప్రసాద్ తో కలిసి నగరంలో ట్రై మోటార్స్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. అంతకుముందు జిల్లా టిడిపి కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు .బుధవారం విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం సందర్భంగా విజయవాడలో, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న దివ్యంగులకు ఏడు వరాలను సీఎం చంద్రబాబు ప్రసాదించారన్నారు.దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణం



,19 కోట్ల రూపాయల నిధులతో దివ్యాంగుల ఆర్థిక సహకార సంస్థ, బాపట్లలో బదిరులకు కళాశాల ,రాజధాని అమరావతిలో దివ్యాంగ భవన్, అలాగే 26 జిల్లాలలో 50 లక్షల రూపాయల వ్యయంతో దివ్యాంగుల భవన్ల, స్థానిక సంస్థల పాలకవర్గాలలో నామినేటెడ్ పోస్టులు తదితర వరాలను చంద్రబాబు ప్రసాదించారన్నారు. దివ్యాంగుల పాలిట ఆయన దైవంగా నిలిచారని కొనియాడారు .దివ్యాంగుల జీవితాల్లో ఇంద్రధనస్సు నింపారని గోనుగుంట్ల కోటేశ్వరరావు ,నారాయణస్వామి కొనియాడారు. రాష్ట్రవ్యాప్తంగా దివ్యాంగులంతా సీఎం చంద్రబాబుకు రుణపడి ఉంటారని అన్నారు. 7 వరాల ప్రకటించిన సందర్భంగా, రాష్ట్రవ్యాప్తంగా గ్రామ మండల జిల్లా స్థాయిలో ఏడు వరాల గురించి, దివ్యాంగులకు ప్రచార కార్యక్రమం, అవగాహన కార్యక్రమం తో కూడిన వారోత్సవాలను విజయవంతంగా చేపడుతున్నట్లు వారు వెల్లడించారు. భవిష్యత్తులో సీఎం చంద్రబాబుకు రాష్ట్రంలోని దివ్యాంగులంతా అండగా ఉంటారని కోటేశ్వరరావు, నారాయణస్వామి ప్రకటించారు. అనంతరం జిల్లా టిడిపి కార్యాలయం నుండి ట్రై మోటార్ సైకిల్ తో భారీ ర్యాలీగా మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయానికి తరలి వెళ్లారు. సీఎం చంద్రబాబుకు మంత్రులు లోకేష్ కు దివ్యాంగుల తరఫున కృతజ్ఞతలు తెలిపారు.

# భీమిలి 4వ వార్డు మంగమారిపేటలో కోటి సంతకాలు కార్యక్రమం లో సిరమ్మ





**భీమిలి లక్ష్యం న్యూస్ డిసెంబర్ 4**

ఈ రోజు భీమిలి నియోజకవర్గం, భీమిలి 4వార్డు , మంగమారి పేటలో డి. కొండబాబు వైసీపీ యువజన విభాగం అధ్యక్షుడు భీమిలి నియోజకవర్గం పాల్ రమణ ఆధ్వర్యంలో జరుగు కోటి సంతకాలు కార్యక్రమంలో ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ చైర్ పర్సన్, వైయస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు భీమిలి నియోజకవర్గం సమన్వయ కర్త మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) కుమార్తె చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరమ్మ తన తండ్రి గారి ఆదేశాలు మేరకు మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వ్యతిరేకంగా జరుగుతున్న కోటి సంతకాల ప్రజా ఉద్యమం లో పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్య , వైద్యం ప్రజలకనీస హక్కు అని , ఇప్పుడు కూటమి ప్రభుత్వం వీటిని ప్రజలకు దూరం చేస్తోందని అన్నారు. మెడికల్ కాలేజీలకు వ్యతి రేకంగా ఈ కోటి సంతకాలు కార్యక్రమం చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో వైసీపీ ప్రజాప్రతినిధులు, స్థానిక ముఖ్య నాయకులు, కార్య కర్తలు,చిన్న శ్రీను సోల్జర్స్ ఉపాధ్యక్షుడు తోట వాసు, చిన్న శ్రీను సోల్జర్స్ సభ్యులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మున్సిపాలిటీలో రిటైర్ అయిన,మరణించిన కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగం ఇప్పించాలి (సీఐటీయూ)

**నందిగామ డిసెంబర్ 4 లక్ష్యం న్యూస్**

మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం ఇస్తున్న మున్సిపల్ కార్మికులు యూనియన్ నాయకులు ఈ సందర్భంగా సిఐటియు ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షుడు కె.గోపాల్ మాట్లాడుతూ నందిగామ మున్సిపాలిటీలో పలు విభాగాలలో అనేక సంవత్సరాల నుండి పారిశుద్ధ్యం ఇంజనీరింగ్ విభాగంలో కార్మికులు పనిచేస్తున్నారు. అతి తక్కువ వేతనాల కాలం నుండి ఇదే ఉద్యోగాన్ని నమ్ముకుని తమ విధులను బాధ్యతాయుతంగా నిర్వహిస్తున్నారు. మన మున్సిపాలిటీలో గత నెలలో వయసు రీత్యా 5 గురు కార్మికులు రిటైర్ అయినారు. మరో 5గురు కార్మికులు మున్సిపల్ కార్మికులుగా పనిచేస్తూనే మరణించారు. దశాబ్దాల తరబడి పారిశుధ్యం, మంచినీటి సరఫరా,ఎలక్ట్రికల్, డ్రైవర్స్ వంటి పలు విభాగాల ద్వారా వీరు ప్రజలకు సేవలందించారు,కానీ వీరి సేవలకు గుర్తింపు లేకుండా పోయింది. ఉద్యోగం నుండి రిటైర్ అవుతున్న వీరి కుటుంబాలకు భరోసా ఇవ్వవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది.ఇందుకు భిన్నంగా రిటైర్మెంట్ సందర్భంగా ప్రభుత్వం నుంచి ఎటువంటి బెనిఫిట్స్ ఇవ్వకుండా ఉత్త చేతులతో ఇంటికి పంపిస్తున్నారు.దీనితో



వారి కుటుంబాలు ఆర్థిక ఆసరా కోల్పోయి ఇబ్బందులు పడుతున్నాయి.ఈ నేపథ్యంలో రిటైర్ అయిన,మరణించిన కార్మికుల కుటుంబ సభ్యులలో కనీసం ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని కోరుతున్నాము.అదేవిధంగా వివిధ ప్రభుత్వ శాఖలలోని ఉద్యోగుల మాదిరిగా మున్సిపల్ కార్మికులకు కూడా రిటైర్మెంట్ వయసు 62 సంవత్సరాలకు పెంచాలని విజ్ఞప్తి చేయుచున్నాము.నందిగామ మున్సిపాలిటీలో రిటైర్ అయిన, మరణించిన మొత్తం 10 మంది స్థానంలో వారి కుటుంబ సభ్యులకు 15 రోజుల్లో ఉద్యోగాలు కల్పించాలని,లేని పక్షంలో సమ్మెతో సహా ఆందోళనలకు పూనుకోవలసి వస్తుందని తమ దృష్టికి తీసుకువస్తున్నాము.ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ అధ్యక్షుడు దాసవరపు సైదా,మాణిక్యం, రాజారావు, ప్రసాదు, నాగరాజు, బూసి, రుతమ్మ.

# గుంటూరు ఉద్యోగ నగర్‌లో విస్తృతంగా పర్యటించిన ఎమ్మెల్యే గళ్లా మాధవి



**గుంటూరుడిసెంబర్ 4 (లక్ష్యం న్యూస్):**

ఉద్యోగ నగర్ వాసుల సమస్యలన్నిటిని పరిష్కరిస్తానని ఎమ్మెల్యే మాధవి తెలిపారు.పశ్చిమ నియోజకవర్గం 39వ డివిజన్ ఉద్యోగ నగర్‌లో గురువారం రెగ్యులర్ ఫీల్డ్ విజిట్ (క్షేత్ర స్థాయి పర్యటన)లోభాగంగా ఎమ్మెల్యే విస్తృతంగా పర్యటించి స్థానికుల సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఇటీవల సంజయ్ ఆర్కేడ్ అపార్ట్‌మెంట్ పక్కన ప్రజల నోటీస్‌లో లేకుండా ట్యాంకీ శంకుస్థాపన జరగడం వల్ల, అది ఇళ్ల మధ్యలో ఉండటంతో హెవీ వాటర్ లారీల రాకపోకలతో రోడ్లు దెబ్బతినడం, ట్రాఫిక్ సమస్యలు ఏర్పడడం, స్థానికులకు అసౌకర్యం కలుగుతుందని నివాసితులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఎంట్రెన్స్ ఆర్చి పక్కనున్న ప్రదేశంలోనే ట్యాంకీ ఏర్పాటు చేయాలని ప్రజలు ఏకగ్రీవంగా సూచించారు, అక్కడి వరకు ఇప్పటికే వాటర్ మెయిన్ లైన్ ఉండటం, రాకపోకలు సులభంగా జరగటం వల్ల ఎలాంటి ఇబ్బంది ఉండదని స్పష్టం చేశారు. ప్రజల సూచనలను గౌరవిస్తూ, వాటిని అధికారుల దృష్టికి తీసుకెళ్లి ప్రజలే కోరుకునే స్థలంలో ట్యాంకీ ఏర్పాటు చేసే దిశగా త్వరిత నిర్ణయం తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అదేవిధంగా స్థానికులు కోరుతున్న గుడి స్థలాన్ని కూడా ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళతానని ఎమ్మెల్యే గళ్ళా మాధవి హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో సింగంశెట్టి వీరయ్య, గుంటుపల్లి సుధారాణి, షేక్ రఫీ,కొండబోయిన శీను, కందిమల్ల ఈశ్వర్, ఏ పూర్ణచంద్రావు, కే రామకృష్ణయ్య సెక్రటరీ సిహెచ్ జగన్మోహన్రావు వైస్ ప్రెసిడెంట్ ఏ నరసింహారావు జాయింట్ సెక్రెటరీ D శ్రీనివాసరావు ట్రెజరర్, షేక్ రుస్తుంబాబు ముస్లిం మైనార్టీ ప్రధాన కార్యదర్శి పులి పృథ్వి రాజు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్ సద్వినియోగం చేసుకోండి ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ జడ్జి మధు స్వామి





**నరసరావుపేట డిసెంబర్ 04 (లక్ష్యం న్యూస్)::**

నరసరావుపేట జిల్లా కోర్ట్ ఆధ్వర్యంలో హైకోర్ట్ ఆదేశాల మేరకు గురువారం క్రైమ్ మీటింగ్ నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి మధుస్వామి మాట్లాడుతూ ఈ నెల 13వ తేదీన జరగనున్న జాతీయ లోక్ అదాలత్ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ లోక్ అదాలత్‌లో సివిల్ కేసులు, క్రిమినల్ కేసులు మరియు అనేక ఇతర వివాదాలు పరిష్కరించబడనున్నట్లు పేర్కొన్నారు. వివాదాలు వేగవంతంగా, పరిష్కారం కావడానికి లోక్ అదాలత్ గొప్ప అవకాశం అని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సక్రమంగా వినియోగించుకొని తమ పెండింగ్ కేసులను పరిష్కరించుకునేలా అందరూ తప్పనిసరిగా హాజరు కావాలని ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి మధుస్వామి తెలిపారు ఈ కార్యక్రమం లో జడ్జిలు ఆర్ ఆశీర్వాదం పాల్, ఏ.సలోమి, ఎం.గాయత్రి ,పోలీసులు బార్ అసోసియేషన్ ప్రతినిధులు,పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.



## డాక్టర్ కోడెల శివప్రసాద రావు క్రీడా ప్రాంగణంలో పనులను పరిశీలించిన ఎమ్మెల్యే అరవింద బాబు

**నరసరావుపేట డిసెంబర్ 4 (లక్ష్యం న్యూస్)::**

నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు గురువారం సత్తెనపల్లి రోడ్డులో గల డాక్టర్ కోడెల శివప్రసాద్ రావు క్రీడా ప్రాంగణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన అక్కడ ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో పాటు ప్రాంగణం వద్దకు వచ్చిన స్థానిక ప్రజలతో సరదాగా మాట్లాడుతూ పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. యువతకు మెరుగైన క్రీడా సౌకర్యాలు కల్పించే లక్ష్యంతో ఈ స్టేడియం అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. స్థానిక ప్రజలు ఎమ్మెల్యేను ఆప్యాయంగా అభినందిస్తూ, ఆయన నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ధన్యవాదాలు తెలిపారు.



Printed,Published and owned by CHALLA MADHUSUDHANA RAO,and Printed at VEERENDRA GRAPHICSD.NO.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001. Guntur Dist, A.P. and Published at D.No.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001, Guntur Dist, A.P. R.N.I. No. APTEL/2013/48712 Editor : CHALLA MADHUSUDHANA RAO

లక్ష్యం
తెలుగు దినపత్రిక
శుక్రవారం ,5-12-2025

# పుల్లంపేట చెరువు పనులను ఆకస్మిక తనిఖీ చేసిన

## జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్

లక్ష్యం న్యూస్ అన్నమయ్య జిల్లా బ్యూరోపుల్లంపేట గురువారం ఉదయం జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్... పుల్లంపేట చెరువు మరియు దానికి సంబంధించిన ఆనకట్టలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పుల్లంపేట చెరువులోకి నీరు రావడానికి జరుగుతున్న పనుల గురించి ఇరిగేషన్ ఏఈఈ నాగేంద్ర నాయక్ ను అడిగి తెలుసుకున్నారు. పుల్లంపేట చెరువుకి నీరు రావాలంటే గారాలమడుగు ఊరి దగ్గర ఉన్న అప్పారాజుపేట ఆనకట్ట దగ్గర నుండి పుల్లంపేట చెరువు వరకు కాలువ సుమారు నాలుగు కిలోమీటర్ల వరకు ఉన్నదని ఈ కాలువ అక్కడక్కడ పూడిపోయి ఉన్న కారణంగా ఆ పూడికను తీసే పనులు జరుగుతున్నాయని కలెక్టర్కు వివరించారు. వాగులు వంకలు క్రాస్ అయ్యే దగ్గర, రోడ్డు క్రాస్ అయ్యే దగ్గర స్ట్రక్చర్స్ పనుల గురించి నివేదికను సమర్పించాలని నీటిపారుదల శాఖ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పుల్లంపేట మండలంలోని ఏ చెరువు కైనా నీరు వచ్చే మార్గాలు ఉంటే వాటిని పరిశీలించి అతి తక్కువ ధరలో వాటిని పునర్నిర్మాణం చేసి చెరువులను నింపవలసిందిగా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పుల్లంగేరు మరియు పుల్లంగేరు పైన ఉన్న అన్ని ఆనకట్ల గురించి అలాగే చెరువుల గురించి, గొలుసుకట్టు చెరువులకు సంబంధించిన వివరాలు ఏఈఈ నాగేంద్ర నాయక్ జిల్లా కలెక్టర్ కు వివరించారు. గొలుసుకట్టు చెరువులలో భాగంగా నూకనపల్లి ఆనికట్ట వద్ద ఉన్న కాలువ ద్వారా రాతి చెరువు, అనంత సముద్రం పెద్ద చెరువు, అనంత సముద్రం చిన్న చెరువు, వత్తలూరు చెరువు, ఆంజనేయ స్వామి బుగ్గ తర్వాత ఊట్కూరు చెరువుకు పుల్లంగేరు నీరు సరఫరా కావడం జరుగుతుందని కలెక్టర్కు వివరించారు. ఈ కార్యక్రమంలో రాజంపేట సబ్ కలెక్టర్ భావన, పుల్లంపేట మండలం తాసిల్దార్ పుల్లారెడ్డి, ఎంపీడీవో కార్యాలయ శ్రీధర్ రెడ్డి, ఆర్ఐ రాజశేఖర్, తదితరుల పాల్గొన్నారు.



పుల్లంపేట చెరువు పనులు పరిశీలిస్తున్న కలెక్టర్ నిశాంత్ కుమార్

# ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ప్రజా దర్బార్



**కోడూరు: డిసెంబర్ 4 లక్ష్యం న్యూస్**

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ గురువారం కోడూరులో ప్రజా దర్బార్ నిర్వహించారు. కోడూరు మండల పరిషత్ కార్యాలయంలో వివిధ గ్రామాల నుంచి ప్రజలు తమ వ్యక్తిగత, గ్రామ సమస్యలపై 57 అర్జీలు సమర్పించారు. ఎమ్మెల్యే బుద్ధప్రసాద్, నియోజకవర్గ ప్రత్యేక అధికారి పెనుమూడి సాయిబాబు ఆయా అర్జీలు పరిశీలించి సంబంధిత శాఖల అధికారులతో చర్చించి పరిష్కారాలు సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సుధాప్రవీణ్, ఇంచార్జి తహసీల్దార్ సౌజన్య కిరణ్మయి, డీఈఈలు ఎం.రమేష్, పగడాల సురేష్, ఏఈఈలు, వివిధ శాఖల అధికారులు, నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# వైభవోపేతంగా ముగిసిన తిరుమంగై ఆళ్వార్ తిరునక్షత్ర ఉత్సవాలు

**– సింహాచలంలో సాహితీ, భక్తి మాధుర్యాన్ని ఆస్వాదించిన భక్తులు,**

**విశాఖపట్నం,డిసెంబర్ 04, (లక్ష్యం న్యూస్).**

శ్రీశ్రీశ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి వారి దివ్య క్షేత్రం, సింహాచలంలో పంచమ దివ్యప్రబంధకారులు అయిన తిరుమంగై ఆళ్వార్ వారి తిరునక్షత్ర ఉత్సవాలు గురువారం తో అత్యంత భక్తి శ్రద్ధలతో, కన్నుల పండుగగా సమాప్తమయ్యాయి. కార్యనిర్వహణాధికారిణి ఎన్. సుజాత, ఆలయ సహాయ కార్య నిర్వహణాధికారి కె. తిరుమలెశ్వరరావు ల పర్యవేక్షణలో ఈ ఉత్సవాలు వైభవోపేతంగా జరిగాయి.ఉత్సవాల చివరి రోజున, శ్రీ గోవింద రాజ పెరుమాళ్ల వారిని అద్భుతమైన దివ్య అలంకరణలతో అలంకరించి, ఆస్థాన మండపంలో వేంచేయింపజేశారు. ఈ పవిత్ర ఘట్టంలో ఇతర ఆళ్వార్లను కూడా స్వామివారి సన్నిధిలో ప్రతిష్ఠించడం జరిగింది.ఈ ఉత్సవాలకు ప్రధాన ఆకర్షణగా నిలిచిన, శ్రీవారికి అత్యంత ఇష్టమైన నాలాయిర దివ్య ప్రబంధ పారాయణ కార్యక్రమాన్ని ఆలయ స్థానాచార్యులు మరియు నాలాయిర దివ్య ప్రబంధ అధ్యాపకులు డాక్టర్ టి.పి. రాజగోపాల్ , ప్రధాన అర్చకులు శ్రీనివాసాచార్యులు, సీతారామాచార్యులు, ఇతర అర్చక స్వాములు, వేద పండితుల సమక్షంలో, శ్రీ గోవింద రాజ పెరుమాళ్ల వారి సన్నిధిలో, ఆళ్వార్ల ఎదురుగా భక్తిభావంతో పారాయణం చేశారు.ఈ సందర్భంగా ఆలయ స్థానాచార్యులు డాక్టర్ టి.పి. రాజగోపాల్ మాట్లాడుతూ, "ఈ ఉత్సవాల ద్వారా భక్తులు దివ్యప్రబంధాల మాధుర్యాన్ని, తిరుమంగై ఆళ్వార్ల భక్తి మార్గాన్ని ఆస్వాదించే అద్భుత అవకాశం లభించింది. స్వామివారి పట్ల అనన్యమైన భక్తిని, దివ్యప్రబంధాల వైశిష్ట్యాన్ని చాటి చెప్పే ఈ తిరునక్షత్ర ఉత్సవాలు ఆధ్యాత్మిక శోభతో కొనసాగి, భక్తులందరినీ ఆకట్టుకున్నాయి," అని తెలియజేశారు.ఈ ఉత్సవాల నిర్వహణలో పరిపాలన విభాగం సహాయ కార్యనిర్వహణాధికారి వాడ్రేవు రమణమూర్తి, పర్యవేక్షణాధికారులు బి. సత్య శ్రీనివాస్, కె.వి.వి.ఎస్.ఎన్. మూర్తి, పి.ఆర్.ఓ. నాయుడు పాల్గొన్నారు.





# శ్రీకాకుళం గ్రామపంచాయతీ వద్ద ఉచిత మెగా వైద్యశిబిరం

## గుండె వ్యాధి నిర్ధారణ పరీక్షలు





**ఘంటసాల, డిసెంబరు 4 లక్ష్యం న్యూస్**

స్వర సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ విజయవాడ వారి సౌజన్యంతో మండల పరిధిలోని శ్రీకాకుళం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గుండె వ్యాధుల నిర్ధారణ ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహించారు.సర్పంచ్ ముప్పనేని రవి ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వైద్యశిబిరంలో ప్రముఖ గుండె వైద్యనిపుణులు డాక్టర్ అరికేరి శివరామకృష్ణ పర్యవేక్షణలో వైద్య పరీక్షలు నిర్వహించారు. గుండె నొప్పి, గుండె బరువు, గుండె దడ, గుండె పెరగటం, గుండె కవాటాల సమస్యలు, గుండెలో రంధ్రాలు, గుండె బలహీనత, హార్ట్ ఫెయ్యిలూర్, ఆయాసంకు ఉచితంగా పరీక్షలు నిర్వహించారు. గ్రామస్థులు అధిక సం ఖ్యలో ఈ వైద్యశిబిరానికి విచ్చేసి వైద్య పరీక్షలు నిర్వహించుకున్నారు. పంచాయతీ కార్యదర్శి షేక్ అన్వర్ షరీఫ్, గ్రామస్థులు పాల్గొన్నారు.

# దత్తుడికి ఎమ్మెల్యే జూలకంటి ప్రత్యేక పూజలు



**కారంపూడి : 04 డిసెంబర్ ( లక్ష్యం న్యూస్ )**

శ్రీ దత్తాత్రేయ స్వామి వారి జయంతిని పురస్కరించుకుని మండల పరిధిలోని ఒప్పిచర్ల గ్రామంలో కొలువుదీరిన శ్రీ ధన మల్లికార్జునస్వామి వారి ఆలయంలోని శ్రీ దత్తాత్రేయ స్వామి వారికి గురువారం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. విశేష అభిషేకాలతో స్వామివారిని సేవించారు. ఆలయ వేదపండితులు ఎమ్మెల్యే ను పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతించి.., సన్మానించారు. ఈ పూజా కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి పంగులూరు పుల్లయ్య దంపతులు, మండల కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదం ఒకరి మృతి

**చీరాల డిసెంబర్ 4 (లక్ష్యం న్యూస్)**

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా ఇరువురు గాయపడిన సంఘటన చీరాల నూతన హైవే పై చోటు చేసుకుంది. అందిన వివరాల మేరకు హైదరాబాదు నుండి ఏపీ 31 సిహెచ్ 13 81 నెంబర్ గల కారు చీరాల వాడరేవు వైపు వెళుతుండగా చీరాల సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న హైవేపై ప్రమాదానికి లోనయ్యింది. కారు వేగంగా ప్రయాణిస్తున్న సమయంలో కారు ముందు భాగం ఎడమవైపు టైరు పేలిపోవటంతో దుర్ఘటన చోటుచేసుకుంది. ఈ దుర్ఘటనలో ఒక వ్యక్తి అక్కడికక్కడే మరణించగా, ఇరువురు గాయపడినట్లుగా సమాచారం. మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.





# విజయవంతమైన కృతజ్ఞతాభినందన సభ

**అటవీ అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ ఎర్రగోల రెడ్డయ్య మరియు డిసిసిబి మాజీ డైరెక్టర్ పోలిరెడ్డి సుబ్బారెడ్డి**

**లక్ష్యం న్యూస్ అన్నమయ్య జిల్లా బ్యూరో**



కృతజ్ఞతాభినందన సభలో పాల్గొన్న తెదేపా నాయకులు

రాయచోటి జిల్లా కేంద్రంగా కొనసాగింపు కృతజ్ఞతాభినందున సభలు అశేష తెలుగుదేశం పార్టీ మరియు మండిపల్లి కుటుంబ అభిమానులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేశారని రాయచోటి జిల్లా కేంద్రంగా కొనసాగింపులో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి విశేష కృషికి వేలాదిమంది కార్యకర్తలు రాయచోటి తరలివచ్చి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు మంత్రి మండపల్లి రాంప్రసాద్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేసారని అన్నారు ఈ కార్యక్రమంలో మంత్రితో పాటు ర్యాలీ పాల్గొన్న అటవీ శాఖ కార్పొరేషన్ డైరెక్టర్ యర్ర గొల్ల రెడ్డెయ్య యాదవ్ మాజీ డిసిసి బ్యాంక్ డైరెక్టర్ పోలిరెడ్డి సుబ్బారెడ్డి మాజీ ఎంపిపి ఉమాపతి రెడ్డి రాయచోటి చెక్ పోస్ట్ శివాలయం నుండి బంగ్లా సర్కిల్ వరకు ఉత్సాహంగా ర్యాలీలో పాల్గొన్నారుఈ కార్యక్రమంలో నియోజకవర్గ మైనారిటీ సెల్ జనరల్ సెక్రెటరీ ఆరిఫ్, దండే శ్రీనివాసులు, హాస్పిటల్ కమిటీ సభ్యులు భాస్కర్ రెడ్డి,మాజీ డీలర్ రామయ్య,జై చంద్రారెడ్డి జెకె టైలర్, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ కుట్రపూరిత నిర్ణయం

**– దక్షణ వైసీపీ శ్రేణుల సమన్వయ కమిటీ సమావేశంలో వాసుపల్లి**

విశాఖపట్నం, డిసెంబరు 04 (లక్ష్యం న్యూస్) సామాన్యుల వైద్యం ను దూరం చేసే మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ అనేది చంద్రబాబు కుట్రపూరిత నిర్ణయమని మాజీ ఎమ్మెల్యే దక్షిణ నియోజకవర్గం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆశీలమెట్ట కార్యాలయంలో గురువారం దక్షిణ వైసీపీ శ్రేణులతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. దక్షిణ నియోజకవర్గం అన్ని వార్డులలో ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజల నుండి సేకరించిన సంతకాల ప్రతులను ఈ నెల 9వ తేదీన బైక్స్ ర్యాలీగా ఆసీలమెట్ట కార్యాలయానికి తీసుకురావాలని పిలుపునిచ్చారు. అనంతరం దక్షిణ నియోజకవర్గ పరిధి నుండి సేకరించిన మొత్తం ప్రతులను అధిష్టానం ఆదేశాల మేరకు సీల్ చేసి దక్షిణ కార్యాలయం నుండి మద్దిలపాలెం జిల్లా పార్టీ కార్యాలయానికి బైక్ ర్యాలీ గా అందజేయడానికి ప్రతి ఒక్కరు సిద్ధంగా ఉండాలని కోరారు. కూటమి ప్రభుత్వం అవలంబిస్తున్న వ్యతిరేక విధానాలు ప్రజలందరికీ తెలియజేసేలా కార్పొరేటర్స్ వార్డ్ అధ్యక్షులు సీనియర్ నాయకులు సహకారంతో 9, 10వ తేదీన జరగనున్న కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వాసుపల్లి గణేష్ కుమార్ కోరారు. ఈ రాష్



# ఎత్తిపోతలలో వైభవంగా దత్త జయంతి వేడుకలు





**విజయపురిసౌత్ : 04 డిసెంబర్ (లక్ష్యం న్యూస్)**

పుణ్యక్షేత్రమైన ఎత్తిపోతల లోని దత్తాత్రేయ స్వామి ఆలయంలో దత్త జయంతి వేడుకలను గురువారం వైభ6 నిర్వహించారు. అర్చకులు వీర దత్త ప్రసాద్,రాజ శేఖర్ శర్మ,శ్రీ పాద సుబ్రహ్మణ్ శర్మ,దత్త కుమార శర్మ ల ఆధ్వర్యంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.టీడీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు యం.దారు నాయక్ దత్తాత్రేయ స్వామి ఆలయాన్ని సందర్శించి పూజలు నిర్వహించారు.గురజాల డీఎస్పీ జగదీష్ పర్యవేక్షణ లో విజయపురిసౌత్ ఎస్ ఐ అశోక్ ఆధ్వర్యంలో 80 మంది పోలీస్ సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త బిట్టు నర్సింహారావు,బిట్టు శ్రీనివాసరావు,నడ్డి పెద్దిరాజు,పసుపులేటి రోహిత్,పగడాల నాగేశ్వరరావు,బట్టు సత్యనారాయణ,కొండ సవరయ్య,తీర్థాల నసారయ్య, తదితరులు పాల్గొన్నారు

# బిజెపి మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులుగా షేక్ సాంబశివరావు నియామకం

## - బిజెపి జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు









**గుంటూరు సిటీ:4డిసెంబర్ (లక్ష్యం న్యూస్)**

భారతీయ జనతా స్థానిక జిల్లా కార్యాలయం వాజ్పేయి భవన్లో బిజెపి మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులుగా షేక్ సాంబశివరావుని నియమిస్తున్నట్టు జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు తెలిపారు. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు మైనార్టీల కోసం అందిస్తున్న సంక్షేమ పథకాలను అందరికీ చేరవేసే విధంగా తెలియజేసి మైనార్టీలను భారతీయ జనతా పార్టీలో భాగస్వాములు చేస్తూ ఎక్కువమంది మైనార్టీలలో విశ్వాసం కలిగిస్తూ వారినందరిని పార్టీలో బలోపేతం చేయాలని దశా దిశా తెలియజేయడం జరిగింది. నూతనంగా నియమితులైన మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు షేక్ సాంబశివరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకు వస్తున్న సంక్షేమ పథకాలను అలాగే రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి ఫలాలను కూడా మైనార్టీలకు చేరవేసే విధంగా పనిచేస్తూ మైనార్టీల కోసం భారతీయ జనతా పార్టీ తీసుకువచ్చిన కార్యక్రమాలను పథకాలను వారికి తెలిపి భారతీయ జనతాపార్టీకి మైనార్టీ మోర్చా అండగా ఉంటుందని పార్టీలో పెద్దలందరినీ కలుపుకుంటూ పనిచేస్తానని తెలియజేయడం జరిగింది. నా నియామకానికి సహకరించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ గారు, రాష్ట్ర సంఘటన మంత్రి మధుకర్ జి, మైనార్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు షేక్ భాషా గారు, జిల్లా అధ్యక్షులు చెరుకూరు తిరుపతిరావు, పార్లమెంటు సంయోజక్ భీమినేని చంద్రశేఖర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు యడ్లపాటి స్వరూపారాణి తదితరులకు ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో మైనార్టీ మోర్చా నాయకులు అబ్దుల్ కుద్దూస్, షేక్ రఫీ, గౌస్ పీరా, షేక్ బాషా, చరక కుమార్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శులు బజరంగ్ రామకృష్ణ, తోట శ్రీనివాస్, దేసు సత్యనారాయణ, కార్యదర్శులు నారాయణరెడ్డి, దానబోయిన శివయ్య పాల్గొని అభినందనలు తెలియజేశారు.

# సాయి మందిరంలో వైభవంగా

## దత్త జయంతి వేడుకలు





**విజయపురిసౌత్ : 04 డిసెంబర్ (లక్ష్యం న్యూస్)**

స్థానిక శ్రీ సత్యసాయి ప్రేమ మందిరంలో దత్త జయంతి వేడుకలు గురువారం వైభవంగా నిర్వహించారు.అర్చకులు హనుమా చార్యులు ఆధ్వర్యంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు జరిపారు.ఉదయం 5:15 నిమిషాలకు స్వామి వారికి కాగడ హారతి,6గం.లకు శ్రీ షిరిడి సాయిబాబా మంగలస్నానము నిర్వహించారు.11 గంటలకు స్వామి వారిని పల్లకి లో గ్రామ పురవీధుల్లో ఊరేగింపు జరిపారు.సత్యసాయి భజన మండలి సభ్యులచే సాయి ఏకాహం నిర్వహించారు.మధ్యాహ్నం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,భక్తులు పాల్గొన్నారు.

# సత్యనారాయణ స్వామి ఆలయంలో ఘనంగా మార్గశిర పౌర్ణమి





విశాఖపట్నం, డిసెంబరు 04 (లక్ష్యం న్యూస్):పూర్ణ మార్కెట్ దగ్గర పౌర్ణమి గుడిగా పేరు గాంచిన ఇసుక కొండపై వేంచేసియున్న శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి వారి దేవస్థానంలో గురువారం నాడు మార్గశిర పౌర్ణమి వైభవంగా జరిగింది. శ్రీ పాంచరాత్ర ఆగమ సంప్రదాయంలో ఆలయ ప్రధాన అర్చకులు పి నరసింహచార్యులు స్వామివారికి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు ఘనంగా నిర్వహించారు. ఉదయం 4:00 గంటల నుండి భక్తులందరూ ముందుగా ధ్వజస్తంభాన్ని మ్రొక్కి ఐదు ప్రదక్షణలు చేసినంతరం స్వామివారిని దర్శించుకున్నారు. మూడు బ్యాచ్ లలో మొత్తం 167 సత్యనారాయణ స్వామి వ్రతములు జరిగాయి. వ్రతంలో పాల్గొన్న దంపతులకు శేష వస్త్రం, స్వామి వారి ఫోటో, ప్రత్యేక(గోధుమ నూకతో చేసిన) ప్రసాదం అందజేసి వేద ఆశీర్వచనం చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, భక్తులకు ఏ విధమైన అసౌకర్యం కలగకుండా చూసుకున్నామని, మధ్యాహ్నం 1000 మంది వరకు భక్తులకు అన్న ప్రసాదాలు అందించామని, కన్నుల పండుగగా కార్యక్రమం నిర్వహించామని ఆలయ ఈఓ టి రాజగోపాల్ రెడ్డి తెలిపారు.

ప్రజా చైతన్యమే... లక్ష్యం తెలుగు దినపత్రిక

శుక్రవారం ,5-12-2025

# పీటీఎం కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా పవన్ రావడం ప్రజల అదృష్టం : ప్రత్తిపాటి

- విద్యార్థుల విద్యాప్రగతి.. ప్రవర్తన.. ప్రతిభా పాటవాలపై తల్లిదండ్రుల అవగాహన కోసమే పీటీఎం కార్యక్రమం.
- మంత్రి నారాలోకేశ్ విప్లవాత్మక సంస్కరణల్లో పేరెంట్స్.. టీచర్స్ మెగా మీట్ ఒకటి.
- స్థానిక శారదా హైస్కూల్లో నేడు జరగనున్న పీటీఎం కార్యక్రమ ఏర్పాట్లు పరిశీలించి, మీడియాతో మాట్లాడిన మాజీమంత్రి ప్రత్తిపాటి.



**చిలకలూరిపేట డిసెంబర్ 4 లక్ష్యంన్యూస్**

విద్యార్థుల భవిష్యత్ ను మెరుగుపరిచి, వారి జీవితాల్ని ఉన్నతంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతోనే విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ విద్యారంగంలో పలు విప్లవాత్మక సంస్కరణలు ప్రవేశపెట్టారని, వాటిలో పేరెంట్స్.. టీచర్స్ మెగా మీట్ (పీటీఎం) కార్యక్రమం ఒకటని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. గురువారం సాయంత్రం ఆయన పట్టణంలోని శారదా హైస్కూల్ ప్రాంగణంలో శుక్రవారం జరగనున్న పీటీఎం కార్యక్రమ ఏర్పాట్లను పరిశీలించి, మీడియాతో మాట్లాడారు. విద్యార్థుల విద్యాప్రగతి.. ప్రవర్తన.. ప్రతిభా పాటవాల గురించి తల్లిదండ్రులు తెలుసుకోవడం.. తమ పిల్లలపై వారు ప్రత్యేక శ్రద్ధ పెట్టేలా చేయాలన్న సదుద్దేశంతోనే మంత్రి లోకేశ్ పీటీఎం కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ప్రత్తిపాటి చెప్పారు.

**పవన్ రాక ప్రజల అదృష్టం..**

చిలకలూరిపేట పట్టణంలోని శారదా జిల్లా పరిషత్ హైస్కూల్లో జరిగే పీటీఎం కార్యక్రమానికి ఉపముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ ప్రత్యేక అతిథిగా రానుండటం నియోజకవర్గ ప్రజల అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఎన్నికల సమయంలో పవన్ కల్యాణ్ ను ప్రచారానికి రప్పించేందుకు ఎన్నో ప్రయత్నాలు చేశామని, అప్పటి ఆయన బిజీ షెడ్యూల్ వల్ల అది సాధ్యపడలేదన్నారు. ఉప ముఖ్యమంత్రి హోదాలో రేపు ఆయన విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి పీటీఎం కార్యక్రమంలో పాల్గొని, వారితోనే కలిసి భోజనం చేస్తారని ప్రత్తిపాటి చెప్పారు. పీటీఎం కార్యక్రమానికి విద్యార్థులు... తల్లిదండ్రులను మాత్రమే అనుమతిస్తామని, పవన్ కల్యాణ్ అభిమానులు. జనసేన శ్రేణులు, టీడీపీ, బీజేపీ శ్రేణులకు పవన్ కల్యాణ్ తర్వాత సమయం కేటాయిస్తారని, దాదాపు రెండుగంటల వరకు ఆయన పట్టణంలోనే ఉంటారని ప్రత్తిపాటి తెలిపారు. పవన్ కల్యాణ్ అభిమానులు.. కూటమి శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, సంయమనంతో వ్యవహరించి, విద్యార్థులు..తల్లిదండ్రులతో పవన్ సమావేశానికి ఇబ్బందులు కలిగించకుండా ఉండాలని ఈ సందర్భంగా ప్రత్తిపాటి సూచించారు. పీటీఎం కార్యక్రమ ఏర్పాట్లు పరిశీలించిన ప్రత్తిపాటి వెంట ఈ కార్యక్రమంలో డిఆర్వో మురళి, ఆర్డీవో మధులత, డీఎస్పీ హనుమంతరావు, డీఈవో చంద్రకళ, జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, బిజెపి నేతలు మల్లెల శివనాగేశ్వరరావు, సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి బాబు, ఎమ్మార్వో షేక్ మహమ్మద్ హుస్సేన్, తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి గుర్రం నాగపూర్ణ చంద్రరావు,వివిధ హోదాలలో ఉన్న అధికారులు, పోలీసులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల కష్టాలు గుర్తించినద ఏకైక నాయకుడు చంద్రబాబే : ప్రత్తిపాటి

- ఇంద్రధనుస్సు పేరుతో ముఖ్యమంత్రి వరాలు ప్రకటించడంపై విభిన్న ప్రతిభావంతుల హర్షాతిరేకాలు
- ప్రత్తిపాటి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం





**చిలకలూరిపేట డిసెంబర్ 4 లక్ష్యం న్యూస్**

అన్నివర్గాల ప్రజల కష్టాలు, సమస్యలు ఆలకించి.. అందరికీ న్యాయం చేయడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఎప్పుడూ ముందే ఉంటారని చెప్పడానికి విభిన్న ప్రతిభావంతులకు ప్రకటించిన వరాలే నిదర్శనమని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. ఇంద్రధనుస్సు పేరుతో తమకు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలపై హర్షం వ్యక్తం చేసిన విభిన్న ప్రతిభావంతులు గురువారం ఎమ్మెల్యే ప్రత్తిపాటి సమక్షంలో స్థానిక క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలో ప్రత్తిపాటి మాట్లాడుతూ... గత పాలకులు.. ప్రభుత్వాలు దివ్యాంగుల్ని కేవలం ఓట్లకోసమే ఆదరించాయని, టీడీపీ ప్రభుత్వం.. చంద్రబాబు నాయకత్వంలోనే వారికి మంచి గుర్తింపు లభించిందన్నారు. విభిన్న ప్రతిభావంతులుగా వారి సేవల్ని, తెలివితేటల్ని పార్టీ కార్యక్రమాలకు వినియోగించడం కూడా చంద్రబాబు ఆలోచననే ప్రత్తిపాటి చెప్పారు.తమలోని లోపాలను ఏమాత్రం లెక్కచేయకుండా, దిగులు.. ఆందోళన చెందకుండా సామాన్య ప్రజలకు ధీటుగా విభిన్న ప్రతిభావంతులు రాణిస్తున్న తీరు నిజంగా ఆదర్శనీయమన్నారు. కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, కామినేని సాయిబాబు, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి గుర్రం నాగపూర్ణ చంద్రరావు,విభిన్న ప్రతిభావంతులు నాయకులు బాణావత్ శివ నాయక్, సత్తెనపల్లి చిన్న అప్పయ్య, వివిధ హోదాలలో ఉన్న నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్లు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 20 ,21 తేదీల్లో విజయవాడలో జరిగే భారతీయ అంబేద్కర్ సేన రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయండి

## - బాస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలకుంట శ్రీనివాసులు

**లక్ష్యం న్యూస్ అన్నమయ్య జిల్లా బ్యూరో**

భారతీయ అంబేద్కర్ సేన బాస్ 14వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సందర్భంగా ఈనెల 20,21 వ తేదీన విజయవాడ కేంద్రంగా జరిగే బాస్ రాష్ట్ర మహాసభలకు బాస్ శ్రేణులు పెద్ద ఎత్తున తరలిరావాలని భారతీయ అంబేద్కర్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలకుంట శ్రీనివాసులు పిలుపునిచ్చారు. నేడు పీలేరులో స్థానిక బాస్ కార్యాలయం నందు బాస్ నాయకులు గుండ్లూరు రవీంద్ర అధ్యక్షతన జరిగిన బాస్ ముఖ్య నాయకుల సమావేశానికి బాస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలకుంట శ్రీనివాసులు ముఖ్యఅతిథిగా విచ్చేసి ఈనెల 20, 21 తేదీల్లో విజయవాడలో జరుగు రాష్ట్ర మహాసభల విషయంపై బాస్ నాయకులతో చర్చించారు. అనంతరం పాలకుంట శ్రీనివాసులు పాత్రికేయులతో మాట్లాడుతూ అంబేద్కర్ మహానీయుడు స్వప్నించిన కుల నిర్మూలన- స్టేట్ సోషలిజం సాధించడానికి , బౌద్ధ సాంస్కృతిక జీవనం-రాజ్యాధికారం లక్ష్యంగా 2012 డిసెంబర్ 20 తేదీన భారతీయ అంబేద్కర్ సేన ఆవిర్భవించిందని, దేశానికి జాతీయ గీతాన్ని అందించిన మదనపల్లిలో పురుడు పోసుకున్న భారతీయ అంబేద్కర్ సేన ఆనాటి నుంచి నేటి వరకు అంచెలంచలుగా ఎదిగి పలు రాష్ట్రాల్లో విస్తరించి తన పదమూడేళ్ల ప్రస్థానాన్ని విజయవంతంగా పూర్తి చేసి 14 వసంతంలోకి అడిగిడుతున్న సందర్భంగా బాస్ ఉద్యమ శ్రేణులకు,శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలియజేశారు బాస్ భవిష్యత్ పోరాటాలకు ఇంతకు మునుపు అందించిన సహకారం అందించాలని వీరు కోరారు. బాస్ వ్యవస్థాపకులు పిటిఎం శివప్రసాద్ ఆదేశాల మేరకు ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు, జాతీయ అంబేద్కర్ బ్యాంకు, భూమిలేని నిరుపేదలకు సాగుభూమి పంపిణీ చేయాలని, మూడు సెంట్లు ఇంటి స్థలం- పది లక్షల నిర్మాణ సాయం, సబ్ ప్లాన్ నిధులను సక్రమంగా వినియోగించాలని, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల విచారణ వేగవంతం చెయ్యాలని, బ్యాక్ లాక్ పోస్టులను భర్తీ చేయాలని, వివిధ కార్పొరేషన్లకు నిధులు కేటాయించాలని, బౌద్ధ విహారాలు అను అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లి డిసెంబర్ 20వ తేదీ వరకు బాస్ ఆవిర్భావ వేడుకలు నిర్వహించి అవగాహన కల్పించాలని బాస్ శ్రేణులకు వీరు పిలుపునిచ్చారు. డిసెంబర్ 20, 21వ తేదీల్లో విజయవాడలో భారతీయ అంబేద్కర్ సేన రాష్ట్ర మహాసభలు నిర్వహించడం జరుగుతుందని కావున బాస్ ప్రతినిధులు అధిక సంఖ్యలో హాజరై రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని పాలకుంట శ్రీనివాసులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బాస్ నాయకులు ఎర్రబల్లి మల్లికార్జున, గుండ్లూరు రవీంద్ర, దప్పేపల్లి ఆనంద్ కుమార్,పల్లె పోగు హరినాథ్, జనార్ధన్, రాజేంద్ర నాయక్, సురేష్ నాయక్, బాబు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బాస్ ఉపాధ్యక్షులు పాలకుంట్ల శ్రీనివాసులు

# వివరాలు తెలుసుకొని మాట్లాడండి మాజీ ఎంఎల్ఏ మొండితోక : అమ్మినేని జ్వాలా

**నందిగామ డిసెంబర్ 4 లక్ష్యం న్యూస్**

మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ జ్వాలా ప్రసాద్ రైతులు తెచ్చిన పత్తిని పూర్తిగా కొనుగోలు చేయటం లేదని మీరు ఈరోజున %ూవీజ% సెక్రటరీ గారికి తప్పుడు ఆరోపణ చేస్తూ అర్జీ ఇచ్చినారు, కానీ నందిగామ మార్కెట్ యార్డ్ కు తెచ్చిన ప్రతి క్వింట ప్రత్తిని సిసిఐ వారిచే పూర్తిగా కొనిపించి రైతు ను ఆదుకొన్న ఘనత కూటమి ప్రభుత్వానిది మరియు ప్రియతమ శాసన సభ్యురాలు శ్రీమతి తంగిరాల సౌమ్య గారిది. ఈ విషయము నవంబరు 18 వ తేదీన అన్నీ దిన పత్రికలలో కూడా వచ్చినది. బహుశా మీకు న్యూస్ పేపరు చదివే అలవాటు లేదనుకొంటా ఒక్కసారి పేపరు తెప్పించికొని అవగాహన పెంచుకో.ఇప్పటివరకు నందిగామ మార్కెట్ యార్డ్ నుండి శ్రీమతి తంగిరాల సౌమ్య గారి చొరవతో 20059.04 క్వింటాలు ప్రత్తిని %జజ×% ద్వారా కొనుగోలు చేసి 15,47,11,799 (అక్షరాల పదిహేను కోట్ల నాలుబది ఏడు లక్షల పదకొండు వేల ఏడు వందల తొంబై తొమ్మిది రూపాయలు) రైతులకు ఇప్పించటం జరిగినది. ఇప్పటివరకు ఎన్టిఆర్ జిల్లా మొత్తం లో షుమారు 50,000 ల క్వింటాలు ప్రత్తి కొనుగోలు జరిగితే ఒక్క నందిగామ %ూవీజ% నుండి 20,000 ల క్వింటాలు ప్రత్తి కొనుగోలు చేసి జిల్లా లోనే నందిగామ %ూవీజ% ప్రథమ స్థానం లో వున్నది. ఇది తెలుసుకొని మాట్లాడండి మొండితోక జగన్ మోహన్ రావు గారు. మీ హాయము లో 2022-23 సంవత్సరానికి గాను ఏఎంసి రికార్డు ప్రకారము కేవలము 6,209.85 క్వింటాలు మాత్రమే కొనుగోలు చేయించ గలిగారు. అలాంటి పరిస్తితి వున్న మీరు ఈ రోజున ఇప్పటికే 20 వేల క్వింటాలు కొన్న కూటమి ప్రభుత్వం గురించి మాట్లాడటం సిగ్గుచేటు. రాబోయే శని, ఆది వారములలో ప్రత్తి బయ్యర్లు నందిగామ లో ఉండి ఏఎంసి లో నమోదు చేయించుకొన్న రైతుల ఇంటి వద్దకే వెళ్ళి రైతుల ప్రత్తి కొనే విధముగా ప్రియతమ నేత శ్రీమతి తంగిరాల సౌమ్య గారు ఏర్పాటు చేశారు. రైతుల దగ్గర ఉన్న ప్రతి క్వింట ప్రత్తిని కూడా కొనుగోలు చేయించటమే కూటమి ప్రభుత్వ ధ్యేయం.అయినా మొండితోక జగన్ మోహన్ రావు గారు మీకు తెలుగుదేశం పార్టీ నాయకులు అంటే ఎందుకు అంతా భయం పూర్తి అవగాహనతో ఉండి తగిన ఆధారాలతో రికార్డు పరంగా మాట్లాడతారని, మీ దగ్గర అవగాహన, సమాచారం గాని ఉండదని భయమా. ఈ రోజు యార్డ్ లో నాతో మాట్లాడవద్దు అని వెర్రి కేకలు వేస్తూ, మా మాటలకు సమాధానం చెప్పకుండా పిచ్చెక్కిన కోతిలా మాట్లాడుకుంటూ వెళ్ళినారు. అంతేలే అంతకంటే మీకేమి చేతనవుతుంది. కార్య దక్షత అంటే నందిగామ ఎంఎల్ఏ శ్రీమతి తంగిరాల సౌమ్య గారిలాగా పలుమార్లు సిసిఐ బయ్యర్లతో మాట్లాడి కలెక్టరు గారిని రిక్వెస్ట్ చేసి రప్పించి నందిగామ లో రైతులకు అండగా నిలబడినారు ఈరోజు ఉదయం ఏమి తెలుసని యూరియా గురించి మాట్లాడారు. నందిగామ లో బ్లాక్ మార్కెట్ కు తావు లేకుండా ఎంఆర్పి ధరలకే ప్రతి రైతుకు యూరియా అందించిన ఘనత కూటమి ప్రభుత్వానిదే.రైతుల మీద



ప్రేమతో కాకుండా కేవలం మీ మనుగడ కోసమే ఈ డ్రామాలు ఆడుతున్నారు. రైతుల మీద ప్రేమ నిజముగా ఉన్నట్లైతే మీరు ఈ రోజు వచ్చిన కలెక్టరు గారితో మాట్లాడేవారు గదా. మిమ్ములను ప్రజలు 28 వేల ఓట్ల తేడాతో ఓడించిన బుద్ధి రాక మతి భ్రామ్మించి పిచ్చి వాగుడు వాగుతున్నారు. ఇదే విధముగా మీరు ప్రవర్తిస్తూ ఉంటే రాబోయే ఎన్నికలలో మీకు డిపాజిట్ లు కూడా రాకుండా ప్రజలు చేయటం ఖాయం.

# అంతర్జాతీయ వాలంటీర్స్ దినోత్సవం

అంతర్జాతీయ స్వచ్ఛంద దినోత్సవాన్ని(వాలంటీర్స్ దినోత్సవం) ప్రతి సంవత్సరం డిసెంబరు 5వ తేదీన నిర్వహించబడుతుంది. ప్రపంచవ్యాప్తంగా శాంతి, అభివృద్ధిలకు మద్దతుగా వాలంటీరిజాన్ని మెరుగుపరచడంతోపాటు... కష్టాల్లో ఉన్నవారిని ఎలాంటి లాభాపేక్ష లేకుండా రక్షించేందుకు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్న వారందరి సేవను గుర్తించుకునేందుకు ఈ దినోత్సవం జరుపబడుతుంది.ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ 1985, డిసెంబర్ 17 తేదీన చేసిన 40/212 తీర్మానంలో ప్రతి సంవత్సరం డిసెంబరు 5వ తేదీన స్వచ్ఛంద దినోత్సవం జరుపుకోవాలని నిర్ణయించింది. ఐక్యరాజ్య సమితి ఇందులో కీలకపాత్ర పోషిస్తుండగా, రెడ్‌క్రాస్, స్కౌట్స్ అండ్ గైడ్స్, వంటి అనేక ఎన్‌జిఒ సంస్థలు ఈ స్వచ్ఛంద సేవకు తమవంతు సహకారాన్ని అందిస్తున్నాయి.దాదాపు 130 దేశాల్లో 86 ఫీల్డ్‌యూనిట్లతో ఐక్యరాజ్య సమితి వాలంటీర్ల సంఘం ఏర్పాటయింది. ఐక్యరాజ్య సమితి గుర్తించిన 7700 మంది వాలంటీర్లు ప్రపంచవ్యాప్తంగా ఎక్కడ ఏం జరిగినా అక్కడికి వెళ్ళి సేవలను అందిస్తారు. అంతేకాకుండా 2000వ సంవత్సరం నుండి ఐక్యరాజ్య సమితి ఆన్‌లైన్ వాలంటీర్ల విభాగం కూడా అందుబాటులోకి వచ్చింది. ఈ విభాగంలో ఫ్రెంచ్, స్పానిష్, ఇంగ్లీషు భాషల్లో




ఆన్‌లైన్‌లో సేవలందించే వాలంటీర్లు పనిచేస్తారు.ఐక్యరాజ్య సమితి 1997, నవంబరు 20వ తేదీన జరిపిన జనరల్ అసెంబ్లీలో ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ కు జపాన్ ప్రభుత్వం చేసిన ప్రతిపాదన మేరకు 52/17 తీర్మానంతో 2001వ సంవత్సరం అంతర్జాతీయ స్వచ్ఛంద దినోత్సవంగా ప్రకటించబడింది.

# జాతి వివక్షకు వ్యతిరేకంగా పోరాటం చేసిన యోధుడు, నల్లజాతి సూరీడు, భారతరత్న నెల్సన్ మండేలా -నేడు ఆయన వర్ధంతి

జాతి వివక్షకు వ్యతిరేకంగా జరిపిన పోరాటంలో జరిగిన ఒక మారణకాండకు సంబంధించి 27 సంవత్సరాలపాటు "రోబెన్" అనే ద్వీపంలో జైలు శిక్షను అనుభవించిన మండేలా, 20వ శతాబ్దపు అత్యంత సుప్రసిద్ధులైన ప్రపంచ నాయకులలో ఒకరిగా గుర్తింపు పొందారు. దీంతో ఆయన, జాతి వివక్షకు వ్యతిరేకంగా జరిపే పోరాటాలకు, వర్ణ సమానతకు ఒక సంకేతంలాగా నిలిచారు. జీవిత వివరాలను చూస్తే... నెల్సన్ రోలిహ్లాహ్లా మండేలా, దక్షిణాఫ్రికా దేశ మాజీ అధ్యక్షుడు. కేప్ ప్రాంతంలోని ఉమటా జిల్లా, మవెజో అనే ఊర్లో 1918, జూలై 18వ తేదీన ఈయన జన్మించారు. దక్షిణాఫ్రికాకు పూర్తి స్థాయి ప్రజాస్వామ్యంలో ఎన్నికైన మొట్టమొదటి నాయకుడిగా ఈయన కీర్తి గడించారు. అధ్యక్షుడు కాకమునుపు ఇతను జాతి వివక్ష వ్యతిరేఖ ఉద్యమకారుడిగా, ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెస్‌కు, దానికి సాయుధ విభాగం అయిన "ఉంకోంటో విసిజ్వే"కు అధ్యక్షుడిగా పనిజేశారు.ఫిబ్రవరి 11, 1990లో జైలునుండి విడుదల అయిన తరువాత నెల్సన్ మండేలా రాజకీయంగా తన లక్ష్యాన్ని సాధించడానికి, దేశంలో నెలకొన్న జాతి వైర్యాన్ని నివారించడానికి, అందరి మధ్య సయోధ్య పెంచడానికి కృషి చేశారు. తన పూర్వపు శత్రువులనుండి కూడా ప్రశంసలు అందుకొన్నారు. వందకు పైగా అవార్డులు, సత్కారాలతో వివిధ దేశాలు, సంస్థలు ఈయనను గౌరవించాయి. వాటిలో 1993లో లభించిన నోబెల్ శాంతి బహుమతి ముఖ్యమైనది. స్వదేశంలో



మండేలాను "మదిబా" అని వారి తెగకు సంబంధించిన గౌరవసూచకంతో పిలుస్తుంటారు.జాతిపిత మహాత్మా గాంధీ బోధించిన శాంతియుత విధానాలు, అహింస, శత్రువును సంస్కారయుతంగా ఎదుర్కొనే పద్ధతి తనకు ఎంతో స్ఫూర్తినిచ్చాయని మండేలా చాలాసార్లు వెల్లడించారు. భారత దేశం కూడా మండేలాను "జవహర్‌లాల్ నెహ్రూ అంతర్జాతీయ సయోధ్య బహుమతి"తో సత్కరించింది.అలాగే... 1990లో భారత ప్రభుత్వం మండేలాకు మనదేశపు అత్యున్నత పురస్కారం అయిన భారతరత్నను ప్రకటించింది. మన దేశం నుంచి ఆయనకు ఎంతో గౌరవం లభించిందన్న దానికి నిదర్శనంగా అనేక విగ్రహాలు కూడా చాలాచోట్ల నెలకొల్పబడ్డాయి. కొన్ని కూడళ్ళకు, రోడ్లకు మండేలా పేరు పెట్టారు. ఢిల్లీలో కూడా ఆయన పేరుతో ఒక "నెల్సన్ మండేలా రోడ్" ఉంది.అదలా ఉంచితే... 1994లో మండేలా తన 77 సంవత్సరాల వయసులో అధ్యక్ష పదవిని చేబట్టి ఆ పదవిని అలంకరించిన వారిలో అతి పెద్ద వయస్కుడయ్యారు. రెండవసారి మరలా ఎన్నికల్లో పోటీ చేయరాదని నిశ్చయించుకున్న ఆయన, 1999లో పదవీ విరమణ చేశారు. జూలై 2001లో ఆయనకు ప్రోస్టేట్ క్యాన్సర్ వ్యాధి ఉన్నట్లు నిర్ధారణ కావడంతో, రేడియేషన్ వైద్యం చేశారు.తన పదవీ విరమణ తరువాత ఎయిడ్స్ వ్యాధి నివారణకు మండేలా విశేషంగా కృషి చేశారు. ఆ తరువాత జూన్ 2004లో తాను రాజకీయ జీవితం నుండి విరమించుకుని, అధికంగా కుటుంబంతో గడపాలని అనుకుంటున్నట్లు మండేలా ప్రకటించారు. అయితే ఆయన పూర్తిగా సమాజం నుంచి దూరం కాలేదుగానీ, 2003 తరువాత తన సాంఘిక కార్యక్రమాలను బాగా తగ్గించుకున్నారంతే..!కొంత కాలంగా తీవ్ర శ్వాసకోశ సంబంధ అస్వస్థతతో బాధపడుతూ 2013 డిసెంబర్ 5 న 20:50 (దక్షిణాఫ్రికా ప్రాంతీయ సమయం) కగంటలకు జోహెన్స్ బర్గ్ లో మరణించారు. వివిధ దేశాలనుండి సుమారుగా 90 మంది ప్రతినిధులు ఆయన అంత్యక్రియలకు హాజరు అయ్యారు.